


www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

నేడు, రేపు హోం ఓటింగ్



శుక్రవారం 3 మే 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 43 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## తెలంగాణలో బిజెపి ఆటలు

# సాగనివ్వబోం

### కేసులకు భయపడేదే లేదు - రేవంత్ రెడ్డి

బీజేపీకి 400 సీట్లు వస్తే రిజర్వేషన్లు రద్దు చేయాలని చూస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. లోక్?సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆసిఫాబాద్?లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీపై మండిపడ్డారు. ఢిల్లీ సుల్తాన్‌లు తెలంగాణపై దాడి చేయాలనుకుంటున్నారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీ ఆటలు సాగవని ఆయన స్పష్టం చేశారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనే అజెండాతోనే 2021లో జనాభాను లెక్కించలేదని సీఎం దుయ్యబట్టారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి నోచుకోలేదని ఆయన దుయ్యబట్టారు. రైతుల పోడు భూముల సమస్యలపై కేసీఆర్ దృష్టి పెట్టలేదని సీఎం రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు.



## రాజస్థాన్‌కు షాక్..

### ఉత్కంఠ పోరులో సన్‌రైజర్స్ విజయం..




సొంతగడ్డపై జరిగిన ఉత్కంఠ పోరులో సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయం సాధించింది. రాజస్థాన్‌పై ఒక్క పరుగు తేడాతో గెలుపొందింది. 202 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లు ముగిసేసరికి 200 పరుగుల వద్దే పరిమితమైంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పరాగ్, జైస్వాల్ హాఫ్ సెంచరీలు వృథా అయ్యాయి. చివరలో పావెల్ రాజస్థాన్‌ను విజయతీరాలకు చేర్చే ప్రయత్నం చేసినప్పటికీ.. చివరి బంతికి ఎల్బీడబ్ల్యూ కావడంతో ఓటమి తప్పలేదు.

ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక స్కోర్‌తో రికార్డు సృష్టించిన హైదరాబాద్ ఆటగాళ్లను రాజస్థాన్ రాయల్స్ బౌలర్లు ఆది నుంచి కట్టడి చేశారు. దీంతో పవర్ ప్లే ముగిసేసరికి రెండు వికెట్ల నష్టానికి 37 పరుగుల వద్దే పరిమితమైంది. ఐదో ఓవర్‌లో అవేశ్ ఖాన్ వేసిన తొలి బంతికి షాట్ ఆడేందుకు ప్రయత్నించి అభిషేక్ (12) ఔటయ్యాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన అన్‌మోల్‌ప్రీత్(5) తొలి బంతికే ఫోర్ బాదాడు. కానీ ఆరో ఓవర్‌లో సందీప్ శర్మ వేసిన బంతికి జైస్వాల్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు.

రాజస్థాన్ బౌలర్లు కట్టుదిట్టమైన బౌలింగ్ చేయడంతో రెండు కీలక వికెట్లను కోల్పోయిన సన్‌రైజర్స్ కాసేపు నిలకడగా ఆడింది. కానీ 9వ ఓవర్ నుంచి ట్రావిస్ హెడ్ (58) దూకుడు పెంచాడు. అతనికి నితీశ్‌రెడ్డి జత కలిశాడు. దీంతో ఇద్దరూ కలిసి చెరో హాఫ్ సెంచరీతో జట్టుకు కీలకమైన స్కోర్ అందించారు. అయితే అవేశ్ ఖాన్ వేసిన 15వ ఓవర్‌లో మూడో బంతికి స్టంపౌట్ నుంచి తప్పించుకున్నప్పటికీ.. నాలుగో బంతికి హెడ్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. హెడ్ ఔటవ్వడంతో క్రీజులోకి వచ్చిన క్లాసెన్ (40) కూడా రాణించాడు. ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లు ముగిసేసరికి జట్టు స్కోర్‌ను ఎట్టకేలకు 200 దాటించారు. రాజస్థాన్ ముందు 202 పరుగుల లక్ష్యాన్ని ఉంచారు.

టార్గెట్ చేధనలో భాగంగా బరిలోకి దిగిన రాజస్థాన్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. తొలి ఓవర్‌లోనే రెండు కీలక వికెట్లను కోల్పోయింది. భువనేశ్వర్

## మాస్ రేపిస్టుకు మోదీ మద్దతు

**400 మంది మహిళలపై ప్రజ్వల్ అత్యాచారం**
**అతడికి మద్దతుగా మోదీ ప్రచారం చేశారు**
**అన్నీ తెలిసీ జేడీఎస్‌తో పొత్తు : రాహుల్ గాంధీ**
**ప్రజ్వల్‌కు లుక్ అవుట్ నోటీసు జారీ చేసిన సిట్**

బెంగళూరు, మే 2: జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ 400మంది మహిళలపై అత్యాచారానికి పాల్పడి, వీడియోలు చిత్రీకరించాడని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. గురువారం కర్ణాటకలోని శివమొగ్గలో ఎన్నికల ప్రచార సభలో ఆయన మా ట్లాడారు.



## విద్యుత్ కొనుగోలులో..

# అన్ని అక్రమాలే

**బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒక్కటే**
**ఈ రెండు పార్టీలను ఏడు అడుగుల గోతిలో పాతాల్సిందే..**
**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

ఖమ్మం : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వన్ని దొంగ మాటలు అని మండిపడ్డారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని ఆ రెండు పార్టీలను ఏడు అడుగుల లోతుల గొయ్యి తీసి పాతి పెట్టాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఖమ్మం జిల్లా తిరుమల పాలెం మండలం దమ్మాయిగూడెం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయాన్ని



## అమిత్ షా ఫేక్ వీడియో..

# ఆరుగురు అరెస్ట్

కేంద్ర హోంమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసులో ఆరుగురిని హైదరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాంగ్రెస్ సోషల్ మీడియా హ్యాండిలర్స్ మన్నే సతీష్, నవీన్, తస్లీమాతో పాటు గీత, శివ, అస్మా ను గచ్చిబౌలి పోలీసులు అరెస్టు చేసి.. అనంతరం హైదరాబాద్ సీసీఎస్ పోలీసులకు అప్పగించారు. బీజేపీ నేత ప్రేమేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీ పోలీసుల నోటీసుల కంటే ముందే హైదరాబాద్ లో కేసు నమోదైంది.



## ఎమ్మెల్సీ కవిత బెయిల్

# 6వ తేదీకి వాయిదా

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ పిటీషన్ పై నేడు తీర్పు వచ్చింది. మే 6వ తేదీకి వాయిదా వేసింది. ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో సీబీఐ అరెస్ట్ పై కవిత వేసిన పిటీషన్ ను విచారించిన న్యాయస్థానం ఇరువర్గాల వాదనను విన్న తర్వాత తీర్పును రిజర్వ్ చేసిన సంగతి తెలిసిందే. ఇవాళ తీర్పు వెలువడనుందని భావిస్తున్న సమయంలో తీర్పును వాయిదా వేసింది.ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కల్వకుంట్ల మార్చి 15వ తేదీన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్ట్ చేయగా, తర్వాత తీహార్ జైలులో ఉన్న కవితను అదే కేసులో సీబీఐ కూడా అరెస్ట్ చేసింది. సీబీఐ, ఈడీ కేసుల్లో కూడా తీర్పును మే 6వ తేదీన విడుదల చేయాలని నిర్ణయించింది. దీంతో మే 6వ తేదీన కవిత బెయిల్ పై తీర్పు వెలువడనుంది.



## బీజేపీ కనుసన్నల్లో ఈసీ



మోదీ, రేవంత్ ప్రసంగాలపై చర్యలేవి?
ప్రధానిపై చర్యకు ఈసీకి ధైర్యం లేదు
ముఖ్యమంత్రి మాటలు నీతి సూక్తులా?
మేం 27 ఫిర్యాదులు చేసినా స్పందించలే
కేసీఆర్‌పై మాత్రం ఆగమేఘాలపై చర్యలు
కేసీఆర్ బస్సుయాత్రతో ఆ పార్టీలకు దడ
ఓటుతోనే వాళ్లకు బుద్ధి చెప్పాలి
బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

### తెలంగాణలో బిజెపి ఆటలు

# సాగనివ్వబోం

ఇక్కడి ప్రాంతంలో విద్యాభివృద్ధికి బీజేపీ ఎటువంటి కృషి చేయలేదన్నారు. కేంద్ర మంత్రివర్గంలో గోండులకు బీజేపీ స్థానం ఇవ్వలేదని స్పష్టం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు గోండులు, లంబాడ హక్కులను కాపాడలేదని మండిపడ్డారు. ఇంతవరకు ఆదిలాబాద్ లోక్‌సభ టికెట్‌ను మహిళలకు ఏ పార్టీ ఇవ్వలేదని, తొలిసారిగా ఆదిలాబాద్ ఎంపీ టికెట్‌ను మహిళలకు కేటాయించినట్లు సీఎం రేవంత్ పేర్కొన్నారు.

%సామాన్య ప్రభుత్వ ఉద్యోగికి ఆదిలాబాద్ ఎంపీ టికెట్ ఇచ్చామని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆత్రం సుగుణ పోరాడుతోందని స్పష్టం చేశారు. ఆదిలాబాద్ అంటేనే తనకు ప్రత్యేకమైన అభిమానమని, తాను సీఎం కాగానే తొలి సంతకం ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం అభివృద్ధి కోసం నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఆదిలాబాద్‌లో సీసీఐ మూతపడినా, కేసీఆర్, మోదీ పట్టించుకోలేదని దుయ్యబట్టారు. పదేళ్లు మోదీ, కేసీఆర్ అధికారంలో ఉన్నా ఆదిలాబాద్‌కు ఏం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 5 గ్యారంటీలు అమలు చేశామని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నామన్నారు.

రిజర్వేషన్లు రద్దు చేయాలని ఆరెస్సెస్ ప్రయత్నిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. 1881 నుంచి ప్రతి పదేళ్లకు ఒకసారి దేశంలో జనాభా లెక్కలు లెక్కిస్తున్నామని, 2021లో జనాభా లెక్కించాల్సి ఉన్నా బీజేపీ లెక్కించలేదని పేర్కొన్నారు. 2021లో జనాభాను లెక్కించకుండా అమిత్‌షా కుట్ర చేశారని, రిజర్వేషన్లను రద్దు చేయాలనే అజెండాతో 2021లో జనాభాను లెక్కించలేదని సీఎం దుయ్యబట్టారు.

రిజర్వేషన్లు రద్దు చేయాలంటే మూడింట రెండొంతుల మెజార్టీ కావాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రిజర్వేషన్లు రద్దు చేయాలంటే 50 శాతం రాష్ట్రాలు ఒప్పుకోవాలని, రిజర్వేషన్ల రద్దు కోసమే 8 రాష్ట్రాల్లో కాంగ్రెస్ కూటమి ప్రభుత్వాలను పడగొట్టారని మండిపడ్డారు. బీజేపీకి వేసే ప్రతి ఓటు, రిజర్వేషన్ల రద్దుకు ఉపయోగపడుతుందని, రాజ్యాంగాన్ని సమూలంగా మార్పు చేయాలని బీజేపీ చూస్తోందన్నారు.

రిజర్వేషన్ల రద్దు, రాజ్యాంగ మార్పుపై మాట్లాడుతున్నా అని తనపై అమిత్‌షా కేసు పెట్టించారని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కేసీఆర్ తనపై 200 కేసులు పెట్టినా భయపడలేదని, కేసులుపెట్టి మోదీ నన్ను బెదిరించగలరా? ఆయన ప్రశ్నించారు. దిల్లీ సుల్తాన్‌లు తెలంగాణపై దాడి చేయాలనుకుంటున్నారని, బీజేపీ ఆటలు సాగవని స్పష్టం చేశారు. బీజేపీ చేసే కుట్రలను అడ్డుకుంటానన్నారు. రాష్ట్రానికి బయ్యారం ఉక్కు కర్మాగారం అడిగితే, మోదీ గాడిద గుడ్డు ఇచ్చారని, తెలంగాణకు కేంద్రం గాడిద గుడ్డు ఇచ్చిందని ఎద్దేవా చేశారు

# మాస్ రేపిస్టుకు మోదీ మద్దతు

ప్రజ్వల్ తరఫున ప్రచారం చేసినందుకు దేశంలోని మహిళలకు ప్రధాని నరేంద్ర మోదీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది సెక్స్ కుంభకోణం కాదు.. మాస్ రేప్ అన్నారు.

ఒక మాస్ రేపిస్టుకు మద్దతుగా ప్రధాని ప్రచారం చేశారని విమర్శించారు. ప్రజ్వల్‌కు ఓటు వేస్తే తనకు మద్దతు ఇచ్చినట్టేనని రాష్ట్ర ప్రజల ముందు చెప్పిన మోదీ.. దేశంలోని ప్రతి మహిళను అవమానించారని మండిపడ్డారు. 'ప్రజ్వల్ మాస్ రేపిస్ట్ అని బీజేపీలో ప్రతి నాయకుడికీ తెలుసు. అయినా అతడికి మద్దతు పలకడమే కాకుండా జేడీఎసతో పొత్తు పెట్టుకున్నారు' అని ఆయన ఆరోపించారు. ఒక మాస్ రేపిస్ట్ కోసం ప్రధాని ప్రచారం చేయడం ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశమైందన్నారు. సభలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కర్ణాటక సీఎం సిద్దరామయ్య తదితరులు పాల్గొన్నారు.

నడ్డా రాజీనామా చేయాలి: రాహుల్

సమానత్వాన్ని కోరుకునే వారందరూ నక్సలైట్లేనని వ్యాఖ్యానించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. 'బీజేపీ నేతలు మరోసారి రాజ్యాంగంపై దాడి చేశారు. దళితులు, ఓబీసీలు, గిరిజనులు సమానత్వం కోరుకుంటే వారంతా నక్సలైట్లు అని నడ్డా చెబుతున్నారు. రాజ్యాంగంపై ఇంతకంటే పెద్దదాడి మరొకటి ఉండదు' అని రాహుల్ ఆరోపించారు. రాజ్యాంగంపై దాడి చేసినందుకు ప్రధాని మోదీ క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

మోదీ సర్కారు రిజర్వేషన్లు లాక్కుంటోంది

న్యూఢిల్లీ: మోదీ ప్రభుత్వం ప్రైవేటీకరణ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలను తొలగిస్తూ దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల రిజర్వేషన్లను రహస్యం లాగేసుకుంటోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగాలు, రిజర్వేషన్లు లేకుండా చేయడమే మోదీ మంత్ర అని అన్నారు. 2013లో ప్రభుత్వ రంగంలో 14 లక్షల శాశ్వత ఉద్యోగాలు ఉండగా 2023 నాటికి అవి 8.4 లక్షలకు తగ్గాయని గురువారం 'ఎక్స్'లో రాహుల్ వెల్లడించారు.

బీజేపీలో అవినీతిపరులు: ప్రియాంక

చిర్మిరి(ఛత్తీసగఢ్), మే 2: అవినీతిపరులు, ప్రజా సంక్షేమం గురించి నోరెత్తని నాయకులను బీజేపీ ప్రోత్సహిస్తోందని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా ఆరోపించారు. గురువారం ఛత్తీసగఢ్‌లోని చిర్మరీ పట్టణంలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఆమె ప్రసంగించారు. మోదీ ప్రభుత్వం దేశ ఆస్తులను బిలియనీర్లకు దోచిపెడుతోందని మండిపడ్డారు. "బీజేపీలో రెండు రకాలైన నేతలను ప్రమోట్ చేస్తున్నారు.

వీరిలో అత్యంత అవినీతిపరులు మొదటి రకం. ఇతర పార్టీలకు చెందిన అవినీతి నేతలపై ఆరోపణలు చేసి, వారిపై ఒత్తిడి తెచ్చి, బీజేపీలో చేర్చుకుంటారు. అప్పుడు వారు సచ్ఛీలురు అయిపోతారు. వారిపై ఎలాంటి కేసులూ ఉండవు' అని ప్రియాంక అన్నారు. 'ఇక ప్రజా సమస్యల గురించి మాట్లాడనివారు రెండో రకం నాయకులు. ధరల పెరుగుదల, ప్రజల సమస్యలపై వారు తమ ప్రసంగాల్లో ఒక్కసారి కూడా మాట్లాడరు" అని ఆమె పేర్కొన్నారు.

## కాంగ్రెస్ గెలుపు ఖాయం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు పొదెం**

**కాంగ్రెస్ గెలుపుకు సహకరించండి**

**కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాం**

**భద్రాచలం మే 02**

కాంగ్రెస్ గెలుపుకు అందరూ సహకరించాలని మహబూబాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ కోరారు. భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం క్యాంపు కార్యాలయంలో గురువారం టిడిపి, కాంగ్రెస్ భద్రాచలం పట్టణ నాయకులతో జరిగిన సమావేశంలో బలరాం నాయక్ మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో సహకరించిన విధంగానే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి టిడిపి సహకరిస్తే ఎంతో ప్రయోజనం కలుగుతుంది అని తెలిపారు. అభివృద్ధి కోసం కలిసి రావాలని సూచించారు. తన గెలుపుకు శక్తివంచన మేరకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ... పార్టీ అధిష్టానం ఆదేశాలు ప్రకారం ముందుకు సాగుతామని వెల్లడించారు.

**కాంగ్రెస్ గెలుపు ఖాయం**

**భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య**

మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు ఖాయమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షులు టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, ఎఐసిసి సభ్యులు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు, భద్రాచలం నియోజకవర్గంలో అఖండ మెజార్టీని అందించాలని కోరారు. గతంలో లాగా అందరం కలిసి పని చేద్దామని సూచించారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా ఈ ప్రాంత అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. బలరాం నాయక్ గెలుపు కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ నేత సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు.




ఈ సందర్భంగా వారితో భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిమి శ్రీనివాస్ రావు ఎల్ డిఎం స్టేట్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరాల రవి కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడబాల వెంకటేశ్వర్లు, తమ్మల్ల వెంకటేశ్వరరావు, బంధం శ్రీనివాస్ గౌడ్, వాసిరెడ్డి సాంభశివరావు, వరుణ్, సరిత, హసీనా వసీమ, గొంది బాలయ్య, శేషు, టిడిపి పార్టీ నుండి కొడాలి శ్రీనివాస్, కోనేరు రాము, ఎస్.కె అజీమ్, అభినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కంకణబద్ధులై పని చేయాలి

**ఈ ఎన్నికల్లో చరిత్ర తిరగరాయబోతున్నాం**

**కాంగ్రెస్ మోసంతో ప్రజలు ఆలోచనలో పడ్డారు**

**గడప గడప కు వెళ్లి ప్రజలతో మమేకం కావాలి**

**కార్యకర్తలే కథానాయకులు**

**బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**

**ఖమ్మం , మే 02**

కాంగ్రెస్ మోసం వల్ల ప్రజల్లో మార్పు వచ్చింది.. ప్రతి కార్యకర్త కంకణబద్ధులై గడప గడపకు వెళ్లి తలుపు తట్టి ప్రజలతో ఏకమై మంచి మెజార్టీతో గెలిపించాలని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన ఖమ్మం టూ టౌన్ ఏరియా పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సమయం తక్కువగా ఉన్నందున అందరం కష్టపడి పని చేద్దామని చెప్పారు. జిల్లాలో కేసీఆర్ సభలు సక్సెస్ అయ్యాయని, ప్రజలు ఆలోచనలో పడ్డారని తెలిపారు. కాంగ్రెస్ చేసిన మోసంపై ప్రజల్లో విస్తృత చర్చ నడుస్తోందని పేర్కొన్నారు. మంచి వాతావరణం ఉందని, బూత్ స్థాయిలో రాత్రి%శీ% బవళ్ళు కష్టపడి పని చేయాలన్నారు. కార్యకర్తలే కదానాయకులని కష్టించి పని చేస్తే టూ టౌన్ లో మంచి మెజార్టీ ఖాయమన్నారు.

పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ నామ నాగేశ్వరరావు మంచి మెజార్టీతో గెలవబోతున్నారని చెప్పారు. 13 న జరిగే ఎన్నికల్లో చరిత్ర తిరగరాయబోతున్నామని చెప్పారు.కాంగ్రెస్ చేసిన మోసాన్ని ప్రజలు గ్రహించి, ఆలోచనలో పడ్డారని, వారిని వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో కలిసి ఓట్లు రాబట్టాలని అన్నారు ప్రజలు,కార్యకర్తల వల్లే నాయకులకు పదవులని అన్నారు పార్టీ ఇచ్చిన గౌరవాన్ని నిలబెట్టుకుని, ప్రజల్లో ఎదగాలన్నారు . రాష్ట్రంలో 12 ఎంపీ సీట్లను గెలవబోతున్నట్లు పలు సర్వేలు స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. కేసీఆర్ సభలకు వచ్చిన జనాన్ని చూసి కాంగ్రెస్ కు వణుకు పుట్టిందన్నారు. అన్ని వర్గాల్లో కాంగ్రెస్ పట్ల తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, ప్రతి ఇంటికి వెళ్లి వారిని కదిలించాలని అన్నారు. ప్రజలే అంతిమంగా న్యాయ నిర్ణేతలని, వారితో కలిసి పని చేస్తే నామ మంచి మెజార్టీతో గెలవబోతున్నారని తెలిపారు.రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా ప్రయోజనాలు నెరవేరాలన్నా నామ నాగేశ్వరరావు గెలుపు తప్పనిసరన్నారు. నామ గెలిస్తే ఇక్కడే ప్రజల మధ్య ఉంటారని, కానీ ఆ పార్టీ అభ్యర్థి ఎక్కడుంటారో తెలియని దుస్థితి నెలకొందన్నారు.ఈసీ ద్వారా కేసీఆర్ కు నోటీస్ ఇప్పించి, కావాలనే ఆయన్ని 48 గంటల పాటు మాట్లాడకుండా నిర్బంధం చేసారని పేర్కొన్నారు. బీసీ కి రెండోసారి రాజ్యసభ ఇచ్చి గౌరవించిన కేసీఆర్ రుణాన్ని బీసీలంతా తీర్చుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, శీలంశెట్టి వీరభద్రం , బుర్రి వెంకట్, పొన్నం వెంకటేశ్వర్లు,వెంకటరమణ , మోతారపు సుధాకర్, దోరేపల్లి శ్వేత, పగడాల శ్రీదేవి ,వినయ్ , పార్థసారధి, తాజుద్దీన్ , తదితరులు పాల్గొన్నారు.



## నేడు, రేపు హెూం ఓటింగ్

ఎన్నికల సిబ్బంది నేడు, రేపు హెూం ఓటింగ్ నిర్వహించనున్నారు. హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో 121 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఇందులో 86 మంది సీనియర్స్ సిటిజన్స్, 35 మంది దివ్యాంగులు ఉన్నారు.

శుక్ర, శనివారం ఉదయం 7:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు హెూం ఓటింగ్ ఉంటుంది. ఓటర్లకు ఫోన్ చేసి.. వారు అందుబాటులో ఉన్న సమయంలో ఎన్నికల సిబ్బంది బృందాలుగా సంబంధిత ఓటర్ల వద్దకు వెళ్లి..హెూం ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేస్తారు. కాగా, ఓటర్లు అందరూ అందుబాటులో ఉండాలని హైదరాబాద్ రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి చెప్పారు.

## విద్యుత్ కొనుగోలులో.. అన్ని అక్రమాలే

కాంక్షిస్తూ నేడు నిర్వ... కార్నర్ మీటింగ్ మంత్రి మాట్లాడుతూ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో మోసం చేసిన బీజేపీని కెసిఆర్ ఎందుకు నిలదీయలేదన్నారు. బీజేపీని ప్రశ్నిస్తే జైల్లో పెడతారని కెసిఆర్ కు భయమన్నారు. పగలు తిట్టుకోవడం రాత్రిపూట బతిమాలు కోవటం కెసిఆర్ కు అలవాటంటూ వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్రంలోనే కాదు దేశంలో ఒక్క సీటు రాని కేసీఆర్ ఖమ్మంలో నామా గెలిస్తే కేంద్ర మంత్రి ఎలా చేస్తారు? అని ప్రశ్నించారు. దీంతో బీజేపీతో పొత్తు ఉందని చెప్పకనే చెబుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఆడబిడ్డ మంచినీళ్ల కోసం ఇబ్బంది పడొద్దన్నారు. తన నియోజకవర్గంలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడైనా ఇబ్బంది పడనీయకుండా చూసుకునే బాధ్యత నాది అన్నారు. కాంగ్రెస్ వచ్చింది కరెంటు పోయింది అంటున్న కేసీఆర్.. మొట్టమొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు మూడు రూపాయల యూనిట్ని 20 రూపాయిలకు కెసిఆర్ కొనుగోలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం యూనిటీ మూడు రూపాయల 50 పైసలకే కరెంటు కొంటున్నామన్నారు. కరెంటుని అడ్డం పెట్టుకొని అడ్డంగా దోచుకుంది కేసీఆర్ అంటూ పొంగులేటి మండిపడ్డారు.

## రాజస్థాన్‌కు షాక్..

వేసిన మొదటి ఓవర్‌లో రెండో బంతిని ఎదుర్కొన్న బట్లర్ (0) జాన్సెన్‌కు క్యాచ్ ఇచ్చాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన సంజూ శాంసన్ (0) క్లీన్‌బౌల్డ్ అయి పెవిలియన్ చేరారు. కానీ ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన రియాన్ పరాగ్ (77), ఓపెనర్ జైస్వాల్(67)తో కలిసి విజృంభించాడు. పవర్ ప్లేలోపే వీళ్లిద్దరూ ఔటవ్వాల్సింది కానీ రెండు సందర్భాల్లోనూ క్యాచ్ మిస్సవ్వడం వీరికి కలిసొచ్చింది.

జాన్సెన్ వేసిన నాలుగో ఓవర్‌లో తొలి బంతిని జైస్వాల్ ఎదుర్కోగా.. కెప్టెన్ కమిన్స్ క్యాచ్ డ్రాప్ చేశాడు. నటరాజన్ వేసి ఆరో ఓవర్‌లో ఐదో బంతిని పరాగ్ ఎదుర్కోగా.. అభిషేక్ క్యాచ్ డ్రాప్ చేశాడు. దీంతో ఔట్ నుంచి త్రుటిలో తప్పించుకున్న పరాగ్, జైస్వాల్ ఇద్దరూ చెరో హాఫ్ సెంచరీతో చెలరేగి ఆడారు. కానీ నటరాజన్ బౌలింగ్‌లో 14వ ఓవర్‌లో మూడో బంతికి జైస్వాల్ బౌల్డ్ అయ్యాడు. కమిన్స్ వేసిన 16వ ఓవర్‌లో పరాగ్ పెవిలియన్‌కు చేరాడు. ఆ తర్వాత పరుగుల వేటలో రాజస్థాన్ వెనుకబడింది. పరాగ్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన హెట్‌మెయిర్ (13), ధ్రువ్ జురెల్ (1) ఎక్కువసేపు క్రీజులో నిలబడలేకపోయాడు. చివరలో పొవెల్ రాణించినప్పటికీ లాభం లేకుండా పోయింది. 2 బంతుల్లో 4 పరుగులు చేయాల్సి ఉండగా.. భువనేశ్వర్ వేసిన 19.5 ఓవర్‌లో రెండు పరుగుల కోసం ప్రయత్నించి రనౌట్ కావాల్సింది త్రుటిలో తప్పించుకున్నాడు. ఇక చివరి బంతికి రెండు పరుగులు చేయాల్సి ఉండగా.. పొవెల్ ఎల్బీడబ్ల్యూ అయ్యాడు. దీంతో ఒక్క పరుగు తేడాతో సన్‌రైజర్స్ విజయం సాధించింది. హైదరాబాద్ బౌలర్లలో భువనేశ్వర్ 3 వికెట్లు పడగొట్టాడు. నటరాజన్ , కమిన్స్ చెరో 2 వికెట్లు తీశారు.

## బీజేపీ కనుసన్నల్లో ఈసీ

హైదరాబాద్, : భారత ఎన్నికల సంఘం బీజేపీ కనుసన్నల్లో పనిచేస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షాలు మత వైషమ్యాలు రెచ్చగొట్టేవిధంగా మాట్లాడినా, సీఎం రేవంత్‌రెడ్డి ఇష్టారీతిన మాట్లాడినా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని దుయ్యబట్టారు. మోదీపై చర్యలు తీసుకునే దమ్ము, ధైర్యం ఎన్నికల సంఘానికి లేదని, కనీసం నోటీసులు ఇవ్వడానికి కూడా జంకుతున్నదని విమర్శించారు.

రేవంత్‌రెడ్డితోపాటు కాంగ్రెస్, బీజేపీ నాయకులపై తాము ఇప్పటివరకు 27 ఫిర్యాదులు చేశామని, ఒక్కదాన మీద కూడా చర్యలు తీసుకోలేదని ఆక్షేపించారు. కేసీఆర్ రోడ్‌షోలకు వస్తున్న ప్రజాదరణను చూసి కాంగ్రెస్, బీజేపీలకు దడ పుట్టిందని ఎద్దేవా చేశారు. ప్రజా స్పందనను చూసి ఓర్వలేక కేసీఆర్ ప్రచారంపై 48 గంటల నిషేధం విధించారని మండిపడ్డారు. గురువారం తెలంగాణభవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం తీరును తూర్పారబట్టారు.

మోదీ, అమిత్‌షా మత వైషమ్యాలు రెచ్చగొట్టేవిధంగా మాట్లాడినా, దారుణమైన వ్యాఖ్యలు చేసినా, ప్రత్యర్థి పార్టీలను బండబూతులు తిడుతున్నా, బీజేపీ ట్విట్టర్ ఖాతాలో ముస్లింలపై డైరెక్ట్‌గా విషం చిమ్ముతూ పోస్ట్‌లు చేస్తున్నా వారిపై చర్యలు తీసుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ముస్లింలే ఎకువమంది పిల్లలను కంటారని, ఇతర పార్టీలు అధికారంలోకి వస్తే ముస్లింలకు ఆస్తులను పంచేస్తారంటూ మోదీ చేసిన వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా దాదాపు 20 వేల ఫిర్యాదులు వచ్చాయని, వాటిపై కనీసం మోదీకి ఈసీ నోటీసులు కూడా ఇవ్వలేదని చెప్పారు. బీజేపీ అధికారిక ట్విట్టర్ ఖాతాలో రాముడి ఫొటో పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారంటూ ఆధారాలను చూపించారు.


బీజేపీ అభ్యర్థి అరుణ్‌గోగుల్ రాముడి ఫొటోతో ఎన్నికల ప్రచారం చేస్తున్నా, మోదీ విద్వేష వ్యాఖ్యలు చేసినా, అమిత్‌షా దేవుని ఫొటోలు పెట్టుకొని ఓట్లు అడిగినా ఎన్నికల కమిషన్‌లో ఉలుకు-పలుకు ఉండదని విమర్శించారు. కానీ, కేసీఆర్ విషయంలో మాత్రం ఆగమేఘాల మీద నోటీసులు ఇచ్చారని మండిపడ్డారు. సిరిసిల్లలో ఎండిన పంటలు, రైతుల ఆర్తనాదాలు విన్న తరువాత, సిరిసిల్ల నేతన్నల ఆత్మహత్యలను చూసి నిరోధ్‌లు, పాపడాలు అమ్ముకోవాలని ఒక దుర్మార్గుడు అంటే, దానిని ఖండిస్తూ కేసీఆర్ కొంచెం కఠిన పదాలు వాడారని వివరించారు.

కేసీఆర్ గొంతు నొక్కి..

కోట్ల ప్రజల తరఫున మాట్లాడుతున్న కేసీఆర్ గొంతు నొక్కి, 48 గంటలపాటు ఎన్నికల ప్రచారం చేయకుండా నిషేధంవిధించిన ఈసీకి రేవంత్‌రెడ్డి మాటలు నీతిసూక్తులు, ప్రవచనాలు, సుభాషితాల్లాగా కనిపిస్తున్నాయా? అని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ తలనరకండని అంటూ రేవంత్ మాట్లాడారని ఆక్షేపించారు. బీఆర్ఎస్ ఫిర్యాదులపై ఈసీ చర్యలు తీసుకోలేదని, మంత్రి సురేఖను మందలించి సరిపెట్టిందని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ కుట్రలకు ఓటు ద్వారానే జవాబు చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

స్వంతంత్ర సంఘమేనా..?

ఎన్నికల సంఘం స్వతంత్ర సంస్థ అయితే మోదీ, రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవడానికి ఎందుకు భయపడుతున్నదని కేటీఆర్ నిలదీశారు. కేసీఆర్ గొంతును 48 గంటలు నిషేధించవచ్చని, కానీ కేసీఆర్ తయారుచేసిన కార్యకర్తలను గ్రామ గ్రామాన అడ్డుకోలేరని స్పష్టంచేశారు. కాంగ్రెస్, బీజేపీలు వేరువేరు కాదని, ఆ రెండూ ఒక్కటిగానే భావిస్తున్నామని మీడియా అ డిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. సమావేశంలో కో రుట్ల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, మాజీ మంత్రి పొ న్నాల, మాజీ ఎంపీ రావుల, మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



# కేసీఆర్‌కు ఎందుకు నోటీసులివ్వరు?

**ట్యాపింగ్ కేసులో స్పష్టంగా ఆయన పాత్ర.. ఇది రాధాకిషన్ రావు స్టేట్‌మెంట్‌లో ఉంది**

**కేసీఆర్‌ను కాపాడేందుకు ఓ మంత్రి చీకటి ఒప్పందం**

**నేను, సీఎం రేవంత్, హరీశ్ రావు ట్యాపింగ్ బాధితులం: సంజయ్**

**హైదరాబాద్, మే 2 (అక్షరం న్యూస్):**
కరీంనగర్ జిల్లాకు చెందిన ఒక మంత్రి, బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌తో కుమ్మక్కయ్యారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్ కుటుంబాన్ని కాపాడేందుకు ఆయన చీకటి ఒప్పందం చేసుకున్నారని చెప్పారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పలువురు కాంగ్రెస్ అభ్యర్థులకు ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావే నిధులు సమకూర్చారని, ప్రస్తుతం క్యాబినెట్‌లో ఉన్న కరీంనగర్ జిల్లా మంత్రి ఇందులో మధ్యవర్తిగా వ్యవహరించారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి తెలియకుండా సదరు మంత్రి బీఆర్ఎస్ నాయకత్వంతో చీకటి ఒప్పందం చేసుకుని ఈ వ్యవహారం నడిపారని చెప్పారు. గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడారు. 'ఫోన్‌ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడైన ప్రభాకర్‌రావు మీ పార్టీ నాయకులకు నిధులు ఇచ్చిన విషయం మీకు తెలుసా? కేసీఆర్ ఆదేశాల మేరకే ట్యాపింగ్ చేసినట్లు ప్రధాన నిందితుల్లో ఒకరైన రాధాకిషన్‌రావు తన స్టేట్‌మెంట్‌లో స్పష్టం చేశారు. ఆ విషయాన్ని ఎందుకు బహిర్గతం చేయటం లేదు? ఎందుకు క్రిమినల్ చర్యలు చేపట్టడం లేదు? కేసీఆర్ కుటుంబంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? కనీసం 41ఏ నోటీసు ఎందుకు ఇవ్వడం లేదు?' అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బండి సంజయ్ నిలదీశారు. కుమ్మక్కు రాజకీయాల్లో భాగంగానే ఈ వాస్తవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వెల్లడించలేదని ఆరోపించారు. కేసును మూసివేయడంలో భాగంగానే కేసీఆర్, కేటీఆర్‌కు నోటీసులు ఇవ్వలేదని ఆరోపించారు. కేసీఆర్ అనే నాణేనికి కరీంనగర్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు బొమ్మా బొరుసులాంటి వాళ్లని విమర్శించారు. నాటి సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకే తాము ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు రాధాకిషన్‌రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో స్పష్టంగా ఉందని పేర్కొంటూ, ఇందుకు సంబంధించిన సర్టిఫైడ్ కాపీని మీడియా సమావేశంలో సంజయ్ ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, తక్షణం ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి, ఎన్ఐఏకు అప్పగించాలన్నారు. కీలక ఆరోపణలు వచ్చినప్పుడు ప్రజల దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు కలిసి డ్రామాలాడుతున్నారని, గతంలో కేసీఆర్ అనుసరించిన పంథానే కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని దుయ్యబట్టారు. 'ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరోపణలు... విచారణలు.. అరెస్టులు.. రిమాండ్‌లు జరిగాయి. అంత తీవ్రమైన కేసుపై ఇప్పుడు చర్చ కూడా లేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కై ఈ కేసును పక్కదారి పట్టించాయి. ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నాయి. కేసీఆర్ హయాంలో నయీం కేసు, డ్రగ్స్, మియాపూర్ భూ కుంభకోణం, ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యల కేసుల్లో సిట్‌లు వేసి మూసివేశారు. ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ కేసును కూడా అదే విధంగా మూసివేయబోతున్నారు' అని పేర్కొన్నారు. కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని, ప్రణీత్‌రావు అక్కడ వార్ రూం ఏర్పాటుచేసుకుని ట్యాపింగ్ చేశారని ఆరోపించారు.

రేవంత్, హరీశ్ కూడా బాధితులే
ఫోన్ ట్యాపింగ్‌కు తనతోపాటు సీఎం రేవంత్, మాజీ మంత్రి హరీశ్‌రావు కూడా బాధితులేనని బండి సంజయ్ తెలిపారు. కేసీఆర్ కుటుంబ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసింది తానే కాబట్టి తన ఫోన్‌ను ట్యాపింగ్ చేశారన్నారు. ఇటీవల ఒక పోలీసు అధికారి తనకు తెలిపిన వివరాల ప్రకారం తమ ఇంటి సమీపంలోని పెట్రోలు బంకులో రెండు వాహనాలు ఏర్పాటు చేశారని, మా కుటుంబ సభ్యులు, సిబ్బంది వాడే అన్ని ఫోన్లనూ ఇజ్రాయెల్ టెక్నాలజీతో ట్యాపింగ్ చేశారని తెలిపారు.

ప్రభాకర్‌రావు ప్లాన్ ప్రకారం..
అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోబోతోందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశం ఉందని నాటి ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు గుర్తించారని, కాంగ్రెస్ ముఖ్య నేతలతో సన్నిహిత సంబంధాలు లేకపోతే ఇబ్బందులొస్తాయని గుర్తించారని బండి సంజయ్ పేర్కొన్నారు. 'ప్రభాకర్‌రావుతోపాటు రాధాకిషన్‌రావు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కరీంనగర్ వచ్చారు. ప్రతిమ హోటల్‌లో రూం నెంబరు 314లో రాధాకిషన్‌రావు ఉన్నరు. హోటల్ బిల్లులు చెల్లించకుండా, రికార్డుల్లో పేరు నమోదు చేయించకుండా అక్కడే మకాం వేసి అవసరమైన వాళ్ల ఫోన్లను ట్యాప్ చేయించారు. ప్రభాకర్‌రావు వియ్యంకుడు అశోక్‌రావు కరీంనగర్ వాసి. ప్రస్తుతం, కాంగ్రెస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల



రాజేందర్‌రావు ఆర్థిక వ్యవహారాలను చూసేది ఈ అశోక్‌రావే. రాజేందర్‌రావు ఉంటున్నది కూడా అశోక్‌రావు ఇంట్లోనే. ఈ అశోక్‌రావును కరీంనగర్ జిల్లాకు చెందిన క్యాబినెట్ మంత్రి, సీఎం రేవంత్‌కు పరిచయం చేయించారు. మరికొంతమంది సహచర మంత్రులకు కలిపించారు. కాంగ్రెసలో కార్యకర్త కూడా కాని రాజేందర్‌రావుకు ఆ పార్టీ ఎంపీ టికెట్ రావడానికి ప్రధాన కారకుడు ప్రభాకర్‌రావే. ఈ సందర్భంగా పెద్దఎత్తున డబ్బులు చేతులు మారాయి. అంతేకాదు.. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పలువురు కాంగ్రెస్ అభ్యర్థులకు ప్రభాకర్‌రావే డబ్బులు పంపించారు. ఇందులో సదరు మంత్రికి కొంత ఎక్కువ ఇచ్చారు' అని సంజయ్ వివరించారు. డబ్బులు పంపించింది ప్రభాకర్‌రావు అన్న సంగతి కూడా చాలామంది కాంగ్రెస్ అభ్యర్థులకు అప్పట్లో తెలియదన్నారు. 'కాంగ్రెస్ నాయకులకు గల్లీ నుంచి ఢిల్లీ దాకా, జాతీయ స్థాయి నాయకులకు కూడా అమెరికా నుంచి డబ్బులు వచ్చే ఏర్పాట్లు చేశారు ప్రభాకర్‌రావు. అందుకే, సీఎం రేవంత్ ఎంత పోరాడినా తాను కరీంనగర్‌లో ప్రతిపాదించిన అభ్యర్థికి టికెట్ ఇప్పించుకోలేకపోయారు. సీఎం చెప్పిన అభ్యర్థికి టికెట్ రాలేదంటే ఎంత భారీఎత్తున డబ్బులు చేతులు మారాయో ఊహించుకోవచ్చు. ఈ విషయం రేవంత్‌కు తెలుసని అనుకోవడం లేదు' అని సంజయ్ పేర్కొన్నారు.

అశోక్‌రావు ఇంట్లో కాంగ్రెస్ అభ్యర్థి

కరీంనగర్‌లోని ప్రభాకర్‌రావు వియ్యంకుడు అశోక్‌రావు ఇంట్లో కాంగ్రెస్ అభ్యర్థి ఉంటున్నారని, అమెరికాలో అశోక్‌రావు కూతురి ఇంట్లో ప్రభాకర్‌రావు ఉంటున్నారని సంజయ్ తెలిపారు. ప్రభాకర్‌రావుకు ఇంకా పదేళ్ల వీసా గడువు ఉందని, ఆయన ఇప్పట్లో రారని చెప్పారు. ఆయన రావొద్దనే కాంగ్రెస్ నాయకులు కోరుకుంటున్నారని.. ఫోన్ ట్యాపింగ్ కేసు నేపథ్యంలో, ఎక్కడ నోటీసులు వస్తాయోనన్న భయంతో డబ్బులు తీసుకోవడానికి కరీంనగర్‌లో కాంగ్రెస్ స్థానిక నాయకులు భయపడుతున్నారన్నారు. ఫోన్‌ట్యాపింగ్, ఆరు గ్యారంటీల అమలు నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు రిజర్వేషన్ల అంశాన్ని ముందుకు తెచ్చారని ఆరోపించారు. కరీంనగర్‌లో కాంగ్రెస్ పెడుతున్న ఖర్చంతా అమెరికా నుంచి ప్రభాకర్‌రావు పంపించిందేనన్నారు. ట్యాపింగ్‌తో సంబంధం లేదని భావిస్తే.. సీబీఐ విచారణ కోరాలి అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎసతో కుమ్మక్కైనట్లు అంగీకరించినట్లేనన్నారు. ఇప్పటికీ

ఫోన్ ట్యాపింగ్!

ఫోన్‌ట్యాపింగ్ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్న పట్టుదల సీఎం రేవంత్‌కు ఉన్నా, కాంగ్రెస్ అధినాయకత్వం అంగీకరించకపోవచ్చని సంజయ్ వ్యాఖ్యానించారు. ఆ పార్టీ జాతీయ నేతలకు సైతం ఇక్కడి మంత్రి ద్వారా డబ్బులు అందడమే దానికి కారణమన్నారు. రాష్ట్రంలో ఇప్పటికీ ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందని.. చాలామంది అధికారులు ఫోన్లలో మాట్లాడుకోవడం లేదని తెలిపారు.

# సమస్యలపై అవగాహన ఉంది

**మోదీతో నేరుగా మాట్లాడే సత్తా ఉంది**

**విశ్వాసంతో గెలిపించండి: ఈటల**




**మల్కాజిగిరి, మే 2(అక్షరం న్యూస్):**
"నాకు సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉంది. అంతే కాదు.. ప్రధాని మోదీ దగ్గరికి వెళ్లి ఏదైనా మాట్లాడే సత్తా నాకు ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను ఇక్కడ ఎంతమంది గుర్తు పడతారు? వారికి సమస్యల పట్ల ఏ మాత్రం అవగాహన లేదు. అందుకే నాపై విశ్వాసంతో గెలిపించండి" అని మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కోరారు. ఆనంద్‌బాగ్‌లోని బృందావన్ గార్డెన్స్‌లో గురువారం నిర్వహించిన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బైక్ మెకానిక్స్ అసోసియేషన్ సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ పట్ల, ఇక్కడి ప్రజల పట్ల తనకున్నంత పట్టింపు ఇంకెవరికి లేదని చెప్పుకునే కేసీఆర్ ఇపుడు అధికారంలో లేరని, ఆ పార్టీ అభ్యర్థులు గెలిస్తే ఢిల్లీకి వెళ్లి ఏం చేస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచే అవకాశం లేదని, రాహుల్‌గాంధీ ప్ర?ధానమంత్రి అయ్యే అవకాశం అసలే లేదని చెప్పారు. తానేంటో, తన రాజకీయ జీవితం ఏంటో అందరికీ తెలుసని, తనపై విశ్వాసంతో గెలిపించాలని, బీజేపీకి ఓటేసేలా కష్టమర్లతో మాట్లాడి వివరించాలని ఈటల కోరారు. ఈ కార్యక్రమంలో బైక్‌మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్‌కుమార్, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాషరెడ్డి, కార్పొరేటర్లు ఉరపల్లి శ్రవణ్, సునీతచంద్రశేఖర్ యాదవ్, నాయకులు రాందాస్ ధన్‌రాజ్ పాల్గొన్నారు.

# రేవంత్‌ను అరెస్టు చేస్తే మోదీకి పుట్టగతులుండవ్

**దత్తపుత్రుడు కావడం వల్లే జగన్‌ను ముట్టుకోవట్లేదు**

**'ఇండియా' కూటమి విజయం ఖాయం: నారాయణ**



**ఖమ్మం, మే 2 (అక్షరం న్యూస్):**
తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని అరెస్టు చేస్తే ప్రధాని మోదీకి పుట్టగతులుండవని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ హెచ్చరించారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నారన్న కక్షతో ఇప్పటికే ఇద్దరు ముఖ్యమంత్రులను మోదీ జైలుకు పంపారని, తాజాగా ఇప్పుడు సీఎం రేవంత్‌కు నోటీసులు ఇచ్చారని మండిపడ్డారు. ఒకవేళ ఈ అరెస్టు జరిగితే రేవంత్ ప్రతిష్ఠ పెరుగుతుందని, మోదీ ప్రతిష్ఠ దిగజారుతుందని స్పష్టం చేశారు. ఖమ్మంలో గురువారం సీపీఐ లోక్‌సభ నియోజకవర్గస్థా?యి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ రూ.లక్ష కోట్లు దోచుకున్న ఏపీ సీఎం జగన్ పదేళ్లుగా బెయిల్‌పై ఉన్నా బీజేపీకి దత్తపుత్రుడు కావడం వల్లే పట్టించుకోవడంలేదని ఆరోపించారు. దేశంలోని 29 మంది కార్పొరేట్ శక్తుల కోసమే మోదీ పాలన సాగిస్తున్నారని, అంబానీ-అదానీలకు ఆయన దత్తపుత్రుడని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఇండియా కూటమి విజయం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

# మామ అల్లుడు పాపాల భైరవులు

**నలభై ఏళ్లుగా సిద్దిపేటను పట్టి పీడిస్తున్నారు**

**ఆ బ్రహ్మరాక్షసుల నుంచి విముక్తి కలిగిస్తా**

**కొమురెల్లి మల్లన్న సాక్షిగా రుణమాఫీ అమలు**

**హరీశ్‌రావుతో రాజీనామా చేయించి**

**సిద్దిపేటలో కొత్త ఎమ్మెల్యేను గెలిపిస్తా**

**దుబ్బాకకు రఘునందన్ తెచ్చింది గాడిద గుడ్డే**

**మొన్న కేసీఆర్‌కు బై చెప్పాం.. ఇక మోదీకి..!**

**సిద్దిపేట, ఆసిఫాబాద్, కుత్బుల్లాపూర్ సభలు, రోడ్‌షోలలో సీఎం రేవంత్‌రెడ్డి**

సిద్దిపేట, మే 2 (అక్షరం న్యూస్):
నలభై ఏళ్ల నుంచి సిద్దిపేట నియోజకవర్గాన్ని మామ అల్లుడు పాపాల భైరవుల్లాగా పట్టి పీడిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీశ్‌రావుపై విమర్శలు గుప్పించారు. ఏనుగులు తినే మామ పోతాపోతా పీనుగులను తినే అల్లుడిని తెచ్చి పెట్టిండని ఎద్దేవా చేశారు. మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా గురువారం రాత్రి సిద్దిపేటలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.

అరుంధతి సినిమాలో బొమ్మాళిలాగా సిద్దిపేటను పట్టిపీడిస్తున్న బ్రహ్మరాక్షసుల నుంచి విముక్తి కలిగించడానికే ఈ గడ్డ మీద అడుగుపెట్టానని చెప్పారు. 1980లో మెదక్ నుంచి ఇందిరాగాం?ధీని గెలిపించిన ఘనత ఇక్కడి ప్రజలదేనని గుర్తు చేశారు. అందుకు కృతజ్ఞతగా ఇందిర హయాంలో ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా తీర్చిదిద్దారన్నారు. ఇప్పుడు ఇదే నియోజకవర్గం నుంచి బీసీ యువకుడికి అవకాశం కల్పించామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక బీసీలకు పెద్దపీట వేశామని, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖలకు మంత్రి పదవులు ఇచ్చామని, 16 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. దొరల గడీలను బద్దలు కొట్టాలంటే కాంగ్రెసకు ఓటు వేయాలని, లేదంటే బానిస బతుకులు తప్పవని పిలుపునిచ్చారు.

ఎక్కడి నుంచో వచ్చిన వెంకట్రామారెడ్డి (బీఆర్ఎస్ అభ్యర్థి) చరిత్ర మీకు తెలియదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ డిపాజిట్ గల్లంతు చేయాలని సూచించారు. వాడుపోతే వీడు, వీడుపోతే వాడు అన్నట్లుగా ఒకరుపోతే ఒకరు ఈ ప్రాంతంలో ఆధిపత్యం చెలాయిస్తున్నారని.. చంద్రశేఖర్‌రావు, రఘునందన్‌రావు, హరీశ్‌రావు, తారకరామారావు అందరూ ఒక్కటేనని రేవంత్ విమర్శించారు. 'ఆ రావు అయినా.. ఈ రావు అయినా ఏ రాయి అయితే ఏమిటి తల పగలగొట్టుకోవడానికి? ఈ 'రావు'లు మనకు అవసరమా? అందుకే బీసీ బిడ్డకు ఓట్లు వేసి గెలిపించాలి. గెలిపిస్తే ముదిరాజ్‌కు మంత్రి పదవి ఇస్తా. బీసీ-డీ నుంచి బీసీ-ఏకు ముదిరాజుల సామాజికవర్గాన్ని మార్చుతా' అని హామీ ఇచ్చారు. యూపీఏ పదేళ్ల పాలనలో తెలంగాణకు అనేక ప్రాజెక్టులు, విద్యా సంస్థలు అందిస్తే.. మోదీ పదేళ్ల పాలనలో గాడిదగుడ్డు మాత్రమే ఇచ్చారని దుయ్యబట్టారు. దుబ్బాకలో కూడా రఘునందన్‌రావు (బీజేపీ అభ్యర్థి) వేల కోట్ల నిధులు తెస్తానని చెప్పి, గాడిదగుడ్డు ఇచ్చారని ఎద్దేవా చేశారు.

జనం వస్తారా అని సందేహించారు

హైదరాబాద్ నుంచి ఆసిఫాబాద్ వెళ్లేటప్పుడు ఓ మిత్రుడు సిద్దిపేట మీటింగ్‌కు జనం వస్తారా అని సందేహం వ్యక్తం చేశాడని రేవంత్ చెప్పారు. ఆ తర్వాత ఆసిఫాబాద్‌లో బయల్దేరినప్పుడు కూడా మంత్రి సీతక్క.. ఓసారి కనుక్కోమని సూచించారన్నారు. కానీ, వేలాది మంది వస్తారనే నమ్మకంతోనే సిద్దిపేటకు వచ్చానని, తన నమ్మకం వమ్ము కాలేదని సీఎం స్పష్టం చేశారు. నిర్బంధాలు దాటుకుని పెద్ద సంఖ్యలో ప్రవాహంలాగా జనం తరలివచ్చారని, సిద్దిపేట ప్రజల



పౌరుషాన్ని చూశాక.. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని తనకు సంపూర్ణమైన నమ్మకం కలిగిందన్నారు.

పంద్రాగస్టున సిద్దిపేటకు స్వాతంత్ర్యం

పంద్రాగస్టులోగా రైతుల రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విసిరిన సవాల్‌ను గుర్తు చేస్తూ.. కొమురవెల్లి మల్లన్న సాక్షిగా రైతులందరికీ పంద్రాగస్టులోగా రూ.2 లక్షల రుణమాఫీ చేసి హరీశ్‌రావుతో రాజీనామా చేయిస్తానని సీఎం ప్రకటించారు. రుణమాఫీ చేసి లక్ష మందితో ఇదే చౌరస్తాలో సభ పెడతానని చెప్పారు. హరీశ్‌రావు రాజీనామాతోపాటు లెక్కపత్రం సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. సిద్దిపేటకు కొత్త ఎమ్మెల్యేను గెలిపిస్తానని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్లుగానే పంద్రాగస్టు రోజున సిద్దిపేటకూ స్వాతంత్ర్యం వస్తుందన్నారు.

దయాకర్, నేనూ వేరు కాదు

పదవుల పరంగా పలువురికి మంచి అవకాశాలు కల్పించామని సీఎం చెబుతుండగా.. ఆయనతోపాటే ఉన్న అద్దంకి దయాకర్ గురించి కార్యకర్తలు నినదించారు. దీంతో రేవంత్ స్పందిస్తూ.. 'దయాకర్‌కు జర పెద్దది ఇద్దామనే అనుకున్న. దయాకర్‌దే ముఖ్యమంత్రి కుర్చీ.. నా పనంతా సగం ఆయననే చేస్తుంటడు. దయాకర్, నేను వేరు కాదు. ఆయనకు మంచి పదవి ఇస్తాం. కష్టపడ్డవాళ్లను గుర్తిస్తాం' అని ప్రకటించారు. కాగా, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ ఆర్.సత్యనారాయణకు సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బీజేపీకి ఓటేస్తే రిజర్వేషన్ పోయినట్లే..

కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్‌లో నిర్వహించిన జనజాతర సభలో, హైదరాబాద్‌లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జరిపిన కార్నర్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్లు రద్దు చేయాలని యోచిస్తోందని, దానికోసమే 400 సీట్లు పక్కాగా రావాలని పదేపదే ప్రచారం చేస్తోందన్నారు. బీజేపీకి ఓటేస్తే రిజర్వేషన్ కొల్పోయినట్టేనని అన్నారు. కుమ్రం భీం, రాంజీగోండ్‌లపోరాట స్ఫూర్తితో బీజేపీపై పోరాడుతానని చెప్పారు. డిసెంబరులో కేసీఆర్ బాయ్ బాయ్ చెప్పారని, ఇప్పుడు మేలో మోదీకి బాయ్‌బాయ్ చెప్పాలని ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులను రద్దు చేసి, గాడిద గుడ్డు ఇచ్చినవారికి కర్రు కాల్చి వాతపెట్టాలని, మోదీని ఓడగొట్టాలని పిలుపునిచ్చారు.

# దూళిమిట్టలో గరిష్ఠ ఉష్ణోగ్రత 45.9

**సంగారెడ్డి లో నిర్మానుష్యం**

**ఈ ఏడాది ఇదే అత్యధికం**

**సిద్దిపేట జిల్లాకు రెడ్ అలర్ట్ జారీ**

**ఉమ్మడి జిల్లాలో 43 నుంచి 45 డిగ్రీలు నమోదు**

**భానుడి భగభగలతో ఉక్కిరిబిక్కిరి**

**ఆరెంజ్ అలర్ట్‌లో సంగారెడ్డి, మెదక్ జిల్లాలు**

మెదక్: ఉమ్మడి మెదక్ జిల్లాలో భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. ఉదయం నుంచి ఎండలు మండుతుండడంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు రికార్డుస్థాయికి పెరుగుతున్నాయి. ఎండలకు తోడు వడగాలులు వీస్తుండడంతో ఇంటి నుంచి బయటకు వచ్చేందుకు ప్రజలు జంకుతున్నారు. ఉమ్మడి జిల్లాలో పలుచోట్ల 43 నుంచి 45 డిగ్రీలకుపైగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సిద్దిపేట జిల్లా దూళిమిట్టలో గరిష్ఠంగా 45.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఈ ఏడాది నమోదైన ఉష్ణోగ్రతల్లో ఇదే అత్యధికం. సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో 44.6 డిగ్రీలు, మెదక్ జిల్లా చేగుంటలో 43.5 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వాతావరణశాఖ సిద్దిపేట జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు రెడ్ అలర్ట్ జారీ చేయగా, సంగారెడ్డి, మెదక్ జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మధ్యాహ్న సమయంలో ఉమ్మడి జిల్లాలోని ముఖ్య కూడళ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. నిత్యం ప్రయాణికులతో కిటకిటలాడే బస్టాండ్లు, ప్రధాన కూడళ్లు బోసిపోతున్నాయి. రాత్రి 10 దాటినా వేడి తగ్గడం లేదు. రాత్రిపూట వేడి వాతావరణం నెలకొని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
గడప దాటలేక.. ఉక్కపోత తట్టుకోలేక
ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాలు నిప్పులకుంపటిగా తయారయ్యాయి. ఇంట్లో ఉన్నా ఎండ వేడిమికి ఉక్కపోతను భరించలేకపోతున్నారు. ఫ్యాన్ కింద కూర్చున్నా ఉపశమనం లభించడం లేదు. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల వరకు అసలు బయటకు వెళ్లలేని పరిస్థితి. ఈ సమయంలో గాలిలో తేమ శాతం తగ్గి ఉక్కపోత పెరుగుతోంది. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.
జాగ్రత్తలు పాటించాలి
తప్పని పరిస్థితుల్లో బయటకు వెళ్లే వారు రక్షణ చర్యల్ని తీసుకోవాలి. ముఖ్యంగా పిల్లల విషయంలో జాగ్రత్త. వృద్ధులు, చిన్నారులు, క్రీడాకారులు, గర్భిణులు, బాలింతలపై ఎండ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. దీర్ఘకాలిక వ్యాధులు, స్థూలకాయం ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి.



# సింగరేణి ప్రాంతంలో మరిన్ని పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం

### రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



పెద్దపల్లి : కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సింగరేణి కార్మికుల ఇన్ కమ్ ట్యాక్స్ స్లాబ్ సవరిస్తామని హామీ ఇచ్చారు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు%ొ% సింగరేణి పారిశ్రామిక ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బొగ్గు ఉపరితల గని గేట్ మీటింగ్ లో మంత్రి మాట్లాడుతూ, సింగరేణి కార్మికుల సొంతింటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.. అలాగే , గడ్డం వంశీ కృష్ణకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

అనంతరం రామఖిల్లా సమీపంలో ఉపాధిహామీ కూలీలతో సమావేశం అయ్యారు మంత్రి శ్రీధర్ బాబు. ఎన్నికల కోడ్ రాకముందే ఉపాధి హామీ వేతనం పెంచాలనే ప్రతిపాదనలు పంపామని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉపాధి హామీ పని దినాలతో పాటు వేతనాలను కూడా పెంచుతామని హామీ ఇచ్చారు. వాస్తవానికి ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు

# 50 కోట్ల మందిని.. గమ్యస్థానాలకు చేర్చి..

### హైదరాబాద్ మెట్రో.. మరో మైలురాయి



హైదరాబాద్: అనతికాలంలోనే అనూహ్యమైన ఆదరణ పొందిన హైదరాబాద్ మెట్రో.. మరో మైలురాయిని చేరుకున్నది. ఏకంగా ఇప్పటివరకు 50 కోట్ల మందిని గమ్యస్థానాలకు చేర్చి..చరిత్రను లిఖించుకున్నది. దేశంలోనే మూడో అతి పొడవైన మెట్రో వ్యవస్థగా గుర్తింపు పొందిన హెచ్ఎంఆర్ఎల్.. నగరవాసుల మనస్సును చూరగొంటున్నది. అన్ని మార్గాలు అందుబాటులోకి వచ్చిన అనతి కాలంలోనే మెట్రోకు అనూహ్యమైన స్పందన లభించింది.

మియాపూర్–అమీర్‌పేట మార్గంలో 11 కిలోమీటర్ల మెట్రో రైలు సేవలను 2017లో తీసుకురాగా, అప్పటి నుంచి దశల వారీగా సర్వీసులను పెంచుతున్నారు. ఎల్బీనగర్–మియాపూర్, జేబీఎస్–ఎంజీబీఎస్, నాగోల్–రాయదుర్గ్ మార్గాల్లో దాదాపు 68 కిలోమీటర్ల పొడవైన లైన్లు అందుబాటులోకి తెచ్చారు. ప్రస్తుతం నగరంలో నిత్యం 4–5 లక్షల మంది ప్రయాణికులు మెట్రో సేవలను పొందుతుండగా, 2017 నుంచి ఇప్పటివరకు (2024 మే 1 నాటికి) 50 కోట్ల మంది మెట్రోలో ప్రయాణించడంతో హెచ్ఎంఆర్ఎల్ మరో మైలురాయిని అధిగమించినైట్లెంది. గతేడాది జూలైలో ఒక్క రోజులో 5.1 లక్షల మందిని గమ్యస్థానాలకు చేర్చి..హైదరాబాద్ మెట్రో రికార్డును సృష్టించిన విషయం తెలిసిందే.

# రాహుల్‌ను ప్రధాని చేయాలని పాక్ తహతహ!

**భారత్‌లో బలహీన ప్రభుత్వం ఉండాలన్నది శత్రుదేశం యోచన**
**పాకిస్థాన్ మద్దతుదారు కాంగ్రెస్**
**ఆ నేతల నోట ఓట్ల జిహాద్ మాట ప్రధాని మోదీ ఆరోపణలు**
**భారత్‌లో బలహీన, అవినీతి ప్రభుత్వం ఉండాలన్నది శత్రుదేశం ఆలోచన: మోదీ**



ఆనంద్, సురేందర్‌నగర్, మే 2: రాహుల్‌గాంధీని భారతదేశ ప్రధానమంత్రిగా చేయాలని పాకిస్థాన్ తహతహలాడుతోందని ప్రధాని మోదీ చెప్పారు. భారత్‌లో బలహీన ప్రభుత్వం ఉండాలని శత్రుదేశం భావిస్తోందన్నారు. గురువారం గుజరాత్‌లోని ఆనంద్, సురేందర్‌నగర్, జునాగఢ్‌లలో జరిగిన బీజేపీ ఎన్నిక ల సభల్లో మోదీ ప్రసంగించారు. 'భారత్‌లో కాంగ్రెస్ పార్టీ మరణిస్తోందని పాకిస్థాన్ ఏడుస్తోంది. ఆ పార్టీ కోసం పాక్ నేతలు ప్రార్థనలు జరుపుతున్నారు. ఇది మనకేమీ ఆశ్చర్యం కలిగించాల్సిన అవసరం లేదు.
ఎందుకంటే, కాంగ్రెస్ పాకిస్థాన్ మద్దతుదారు అని తెలిసిందే' అని తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీపై రాహుల్‌గాంధీ విమర్శలు చేస్తున్న ఓ వీడియోను బుధవారం పాక్ మాజీ మంత్రి చౌదరి ఫవాద్ హుస్సేన్ 'ఎక్స్'లో షేర్ చేశారు. ఈ నేపథ్యంలో.. కాంగ్రెస్‌పై, రాహుల్‌పై మోదీ ఆరోపణలు గుప్పించారు. ముంబై ఉగ్రవాద దాడుల సమయంలో ఉన్నట్లుగా భారత్‌లో బలహీన ప్రభుత్వం ఉండాలని, 2014కు ముందులాగా అవినీతి ప్రభుత్వం ఉండాలని పాకిస్థాన్ కోరుకుంటోందన్నారు. తాను ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పాక్ ఉగ్రవాదం టైర్లు పంచర్ అయ్యాయన్నారు. గతంలో ఉగ్రవాదాన్ని ఎగుమతి చేసిన పాకిస్థాన్ ఇప్పుడు గోధుమపిండి దిగుమతుల కోసం తంటాలు పడుతోందని, బాంబులను పట్టుకున్న చేతులు ఇప్పుడు భిక్షపాత్రను పట్టుకున్నాయని ఎద్దేవా చేశారు.

ఖితపూర్వకంగా చెప్పాలి!

ఓబీసీల రిజర్వేషన్లను తగ్గించి ఆ కోటాను ముస్లింలకు ఇవ్వాలనేది కాంగ్రెస్ ఆలోచన అని మోదీ పునరుద్ఘాటించారు. ఒకవేళ ఆ పార్టీకి ఆ ఆలోచన లేకపోతే, లిఖితపూర్వకంగా ఆ విషయం చెప్పాలని సవాల్ చేశారు. యూపీలో సమాజ్‌వాదీపార్టీ తరఫున పోటీ చేస్తున్న కాంగ్రెస్ నేత సల్మాన్ ఖుర్షీద్ మేనకోడలు మరియా ఆలం ఇటీవల.. ఇండియా కూటమికి మద్దతుగా ఓట్ల జిహాద్ జరపాలని పిలుపు ఇచ్చారని మోదీ పేర్కొన్నారు. ఇంతవరకు లవ్‌జిహాద్, ల్యాండ్ జిహాద్ గురించే విన్నామని, ఇప్పుడు ఓట్ల జిహాద్ అని అంటున్నారని విమర్శించారు.

# రేవంత్.. చిల్లర రాజకీయాలు మానుకో.. ఎంపీ అరవింద్



నిజామాబాద్ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుందాగా వ్యవహరించు.. చిల్లర రాజకీయాలు మానుకోవాలని ఎంపీ ధర్మపురి అరవింద్ హితవు పలికారు. ప్రధాని మోడీపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. బుధవారం నిజాంబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ%ొ% ఒకవైపు ప్రపంచ దేశాలు సైతం ప్రధాని మోదీ చేస్తున్న అభివృద్ధిని చూసి.. ప్రపంచానికే ఆదర్శ నాయకుడిగా అన్ని దేశాలు మరోసారి మోడీ ప్రధాని కావాలని ఎదురు చూస్తుంటే..

కాంగ్రెస్ నాయకులు ప్రధాని మోదీపై మాట్లాడడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు పదవులపై ఆశ లేదు.. ప్రజలకు సేవచేసే మంచి నాయకుడు కోసం వచ్చామన్నారు. రేవంత్ భాష, కేసీఆర్ భాష రెండు ఒకేలా ఉన్నాయన్నారు. రేవంత్ రెడ్డి తీరు మార్చుకోవాలని ధ్వజమెత్తారు.

తీరు మారకుంటే రేవంత్ రెడ్డి చరిత్రలో 420లా మిగిలిపోతావని విమర్శించారు. దేశంలోనే అత్యంత ఎజెండాతో ఈ ఎన్నికలు కొనసాగుతున్నాయన్నారు. అమలు కానీ హామీలు ఇచ్చి ఆరుగ్యారెంటీలపై ప్రజల దృష్టి మళ్లించేందుకే కాంగ్రెస్ నాయకులు డ్రామాలు ఆడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డిసెంబర్ లో షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామన్న రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు కాలయాపన చేస్తున్నాడు తప్ప చేసిందేమీ లేదన్నారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీ విషయంలో రేవంత్ రెడ్డి రోజుకో ప్రకటన చేస్తున్నారన్నారు. షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని వేసిన కమిటీ.. టైం పాస్ చేయడం తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభి వృద్ధి శూన్యమని మండిపడ్డారు.

పసుపు బోర్డుపై పదేపదే రాలేదని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడు%ొ% ఇందూరు గడ్డపైనే పసుపు బోర్డు అని ధర్మపురి అరవింద్ నొక్కి చెప్పారు. అవగాహన రాహిత్యంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని అన్నారు. అధికార యావ కోసం కాంగ్రెస్ నాయకులు రాజకీయాల్లోకి వచ్చారన్నారు. జీవన్ రెడ్డి 17సార్లు ఎన్నికల్లో పోటీ చేస్తున్నావ్ వయసుకు తగ్గట్టు మాట్లాడు.. రోజుకో అబద్ధం చెప్పి ప్రజలను మోసం చేయకని అన్నారు. భారీ మెజార్టీతో బీజేపీ ఘన విజయం సాధిస్తుం దని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పోతనకర్ లక్ష్మీనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె గంగారెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డికి హైకోర్టు నోటీసులు



భారత్ రాష్ట్ర సమితి పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలకు నోటీసులు వచ్చాయి. ఎన్నికను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారించిన న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిలకు నోటీసులు ఇచ్చింది. వేర్వేరు పిటిషన్లను విచారించిన న్యాయస్థానం ఈ మేరకు నోటీసులు జారీ చేసింది.

గత అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ సందర్భంగా తప్పుడు వివరాలతో అఫిడవిట్ సమర్పించిన మల్లారెడ్డి ఎన్నికను రద్దు చేయాలని కోరుతూ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన తోటకూర వజ్రేష్ యాదవ్ ఇటీవల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ జె.శ్రీనివాస్ రావులతో కూడిన సింగల్ బెంచ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది సిద్ధార్థ్ పోగుల వాదనలు వినిపిస్తూ.. రిటర్నింగ్ అధికారికి చామకూర మల్లారెడ్డి తప్పుడు అఫిడవిట్ సమర్పించారన్నారు. సూరారం గ్రామంలో కొంత భూమి ఉందని అఫిడవిట్‌లో పేర్కొన్నారని.. రికార్డుల ప్రకారం అది ప్రభుత్వ భూమి, నాలాగా ఉందని వాదనలు వినిపించారు.

# 15జిల్లాలకు రెడ్18 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్



తెలంగాణలో ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నాయి. 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. తెలంగాణలోని పదిహేను జిల్లాలకు రెడ్ అలర్ట్ వాతావరణ శాఖ ప్రకటించింది. పద్దెనిమిది జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.
అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండటంతో ప్రజలు పగటి వేళలో బయటకు వచ్చేందుకు కూడా భయపడిపోతున్నారు. దీంతో రోడ్లన్నీ హైదరాబాద్ నగరంలో నిర్మానుష్యంగా మారుతున్నాయి. కర్ఫ్యూ విధించినట్లు కనపడుతుంది.

భారీ ఉష్ణోగ్రతలతో పాటు తీవ్రస్థాయిలో వడగాలులు వీయడం కూడా ప్రజలను ఇబ్బంది పెడుతుంది. ఇంట్లో ఉన్నప్పటికీ ఉక్కపోతను ప్రజలు తట్టుకోలేకపోతున్నారు. గతంలో ఏ సీజన్ లో లేని విధంగా ఈ ఏడాది అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. తెలంగాణలో 46.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయినట్లు వాతావరణ శాఖ తెలిపింది. అత్యధికంగా నల్లగొండ జిల్లా గూడాపూర్ లో 46.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయిందని వాతావరణ శాఖ తెలిపింది.

అయితే భారీగా పెరిగిన ఉష్ణోగ్రతల నేపథ్యంలో పదిహేను జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ములుగు, భద్రాద్రి–కొత్తగూ డెం, నల్లగొండ, ఖమ్మం, సూర్యాపేట, హనుమకొండ, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లోని పలుచోట్ల ఈనెల 6వ తేదీ వరకు తీవ్ర వడగాల్పులు ఉండే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరికలు కూడా జారీ చేసింది.

# కొవాగ్జిన్ పూర్తి సురక్షితం

### భారత్ బయోటెక్ వివరణ




హైదరాబాద్: కొవిడ్ వ్యాక్సిన్లపై పరిశోధనలు, సామర్థ్యంపై అనుమానాలు తలెత్తుతున్న నేపథ్యంలో భారత్ బయోటెక్ గురువారం స్పందించింది. 'సేఫ్టీ ఫస్ట్' (రక్షణకే తొలి ప్రాధాన్యం) అనే నినాదంతో తాము కొవాగ్జిన్‌ను తయారు చేశామని తెలిపింది. సామర్థ్యాన్ని రెండో ప్రాధాన్య అంశంగా ఎంచుకున్నామని వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన 'ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం' కింద తయారై, దేశంలో అన్ని రకాల పరీక్షలు పూర్తి చేసుకున్న ఏకైక వ్యాక్సిన్ కొవాగ్జిన్ అని పేర్కొన్నది. లైసెన్స్ పొందే క్రమంలో 27 వేల పరీక్షలను ఎదుర్కొన్నట్టు చెప్పింది. వేలాది మందిపై క్లినికల్ ట్రయల్స్‌ను అత్యంత పకడ్బందీగా నిర్వహించామని, కేంద్ర వైద్యారోగ్య శాఖ నిరంతరం పర్యవేక్షించిందని తెలిపింది. అందుకే ఇప్పటివరకు కొవాగ్జిన్‌కు సంబంధించి ఎలాంటి దుష్ప్రభావాలు కనిపించలేదని, రక్తం గడ్డ కట్టడం, థ్రాంబోసైటోపెనియా, టీటీఎస్, వీఐటీటీ, పెరికార్డియాటిక్స్ వంటివి నమోదు కాలేదని చెప్పింది.

# దిశ నిందితుల ఎన్ కౌంటర్

# పోలీసులపై చర్యలకు హైకోర్టు నో..

శంషాబాద్ లో 2019 నవంబర్ 27లో జరిగిన దిశ హత్యాచారం ఘటన దేశ వ్యాప్తంగా కలకలం రేపింది. . ఈ కేసులోని నలుగురు నిందితులను పోలీసులు అప్పుడే ఎన్ కౌంటర్ చేశారు.. ఈ ఎన్ కౌంటర్ పై కోర్టులో కేసు నడుస్తోంది. ఎన్ కౌంటర్ పై సిర్పూర్ కమిషన్ కూడా ఏర్పాటయింది. ఈ కమిషన్ ను సుప్రీంకోర్టు నియమించింది. ఈ కమిషన్ నివేదిక కూడా ఇచ్చింది. దిశ నిందితులను ఎన్ కౌంటర్ చేసిన పోలీసు అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కమిషన్ సూచించింది. అయితే సిర్పూర్ కమిషన్ నివేదిక ఆధారంగా సదరు పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవద్దని తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. కమిషన్ నివేదికపై ఏడుగురు పోలీసు అధికారులు, షాద్ నగర్ తహశీల్దార్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు%ొ% సదరు పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవద్దని స్టే విధించింది.



## కాంగ్రెస్ శ్రేణులు జోరుగా ఇంటింటా ప్రచారం..



హుస్నాబాద్ /సిద్దిపేట మే 02(అక్షరం న్యూస్ )

అక్కన్నపేట మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య ఆదేశానుసారం గురువారం మండల కేంద్రంతో పాటు కుందన్వానిపల్లి, గౌరవెల్లి, గండిపల్లి, మల్చేర్ తండా, నందారం, పోతారం(జె )గ్రామాలలో కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటులో వెలిచాల రాజేందర్ రావు భారీ మెజారిటీతో గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జంగపెల్లి ఐలయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాము, సొసైటీ డైరెక్టర్ బండి కుమార్, మాజీ ఎంపీటీసీ భాస్కర్, బైరగోని శ్రీనివాస్, సుగుర్తి బాలరాజు, బొమ్మ కనకయ్య, బంధారపు శ్రీనివాస్, చొక్కం గణేష్, లింగంపల్లి సారయ్య, మల్లారెడ్డి, పీరెల్లా లింగమూర్తి, మునిరాజు, సాగర్, ఓగులవేణి రవి, రాజ వీరు, సమ్మయ్య, వంగపల్లి రాజు, లింగాల సురేందర్, పెరుక హర్షవర్ధన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరేపల్లి గ్రామంలో పోచమ్మ బోనాలు...



హుస్నాబాద్ /సిద్దిపేట మే 02(అక్షరం న్యూస్ )

హుస్నాబాద్ పట్టణంలోని ఆరేపల్లి గ్రామంలో గురువారం రోజున గ్రామ దేవత పోచమ్మతల్లి బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో ప్రతీ ఇంటి నుంచి బోనాన్ని ఎత్తుకొని మహిళలు ఆలయానికి బయల్దేరారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, యువకుల కేరింతల మధ్య బోనాలు ఊరేగింపు నిర్వహించారు. గ్రామస్తులంతా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. పోచమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని, రైతులు మరియు వ్యాపారస్తులు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా జరిగి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని భక్తులు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలోగ్రామస్తులు పాల్గొన్నారు

## నీ హొదా తగ్గట్టు మాట్లాడు.. చిల్లర రాజకీయాలు చేయకు

- పొన్నం ప్రభాకర్ అనుచిత వాక్యాలను ఖండించిన బిజెపి
- సిరిసిల్ల జిల్లా ఉంటుందా పోతుందా ముఖ్యమంత్రి బహిరంగ సభలో ప్రకటించాలి
- సిరిసిల్ల జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ మే 2 (అక్షరం న్యూస్): బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి విలేకరుల సమావేశంలో ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, మైనార్టీ, వెనుకబడిన ఓబీసీ లకు కూడా బిజెపి పార్టీ రిజర్వేషన్లు కల్పించిందని అన్నారు. అధికారంలో ఉన్నామని ఏది పడితే అది మాట్లాడితే చెల్లుబాటు కాదని నీ హొదా తగ్గట్టు మాట్లాడలని చిల్లర రాజకీయాలు చేయొద్దని సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి బండి సంజయ్ బంపర్ మెజార్టీతో గెలుస్తున్నాడని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో జిల్లాలను కుదింపు చేస్తారని ప్రచారం జరుగుతుందని సిరిసిల్ల జిల్లా ఉంటుందా పోతుందా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల ఎన్నికల బహిరంగ సభలో ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి తో పాటు ధూమల శ్రీకాంత్, వడ్నాల శేఖర్, పల్లికొండ నర్సయ్య, దేవుళ్లపల్లి శ్రీనివాస్, పిల్లి రాజు, చోక్కి శ్రీనివాస్, వెలిచాల అభి, లింగంపల్లి రాము, వేముల ప్రవీణ్, బూర సందీప్, చక్కని మహేష్, వేముల నితిన్, గాజుల అనిల్, సామల సాయి, బిట్ల జాఫర్, బూట్ల సాగర్, నాగం కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫారం - 12 సమర్పించిన వారికి నేటి నుంచి బ్యాలెట్ పోలింగ్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 02/ అక్షరం న్యూస్ : చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఫారం - 12 సమర్పించిన వారికి శుక్రవారం నుంచి బ్యాలెట్ పోలింగ్‌ను నిర్వహించనున్నట్లు ఏఈఆర్వో, రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకటరెడ్డి వెల్లడించారు. గురువారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. ఈ పోలింగ్ ప్రక్రియ ఈ నెల 8 వ తేదీ వరకు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో పోలింగ్ ఉంటుందన్నారు. ఈ మేరకు ఫారం 12 సమర్పించిన వారు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

## గగన్‌పహాడ్‌లో ఓటు హక్కుపై అవగాహన





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 02/ అక్షరం న్యూస్ : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగించుకొని మంచి నాయకున్ని ఎన్నుకోవాలని సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ నోడల్ ఆఫీసర్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. గురువారం పార్లమెంట్ ఎన్నికలు స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఐ ఓట్ ఫర్ షూర్ అనే థీమ్‌తో గగన్ పహాడ్ లోని ప్రయాగ్ కన్స్యూమర్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ చాక్లెట్ కంపెనీలో ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటు హక్కుతో మనకు నచ్చిన నాయకున్ని ఎన్నుకునే గొప్ప అవకాశం మనకు ఉంటుందన్నారు. అనంతరం ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్, ప్లాంట్ ఇంచార్జి వెంకటేశ్వర్ రావు, డిప్యూటీ మేనేజర్ ఫైనల్ ప్యాకేజీ ఎం. యాదగిరి, మేనేజర్ ప్రొడక్షన్ ఎం.కిరణ్ కుమార్, డిప్యూటీ మేనేజర్ ప్రొడక్షన్ మనోజ్ కుమార్ సింగ్, హెచ్ ఆర్ మేనేజర్ కె.మునిబాబు, సేఫ్టీ ఇంచార్జి జె. కృష్ణ, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారు : జీ.ప్రవీణ్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 02/ అక్షరం న్యూస్ : ప్రజలు ఎక్కడకు వెళ్లినా కాంగ్రెస్ పార్టీ బ్రహ్మరథం పడుతున్నారని అత్తాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జీ.ప్రవీణ్‌రెడ్డి అన్నారు. గురువారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దతుగా హైదర్‌గూడ, ఓల్డ్ విలేజ్, పలు బస్తిల్లో ప్రభుత్వం చేపట్టిన పథకాల గురించి వివరిస్తూ రంజిత్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమారం రవీందర్, కోలన్ సుధాకర్ రెడ్డి, మహేందర్ , బీట్కూరి హరి, రమేష్, మిద్దెల సురేష్ రెడ్డి, కే శ్రీకాంత్ రెడ్డి, భాస్కర్ గౌడ్, నాగరాజ్, మధు రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఎర్ర రవి, పి.ఎం.రెడ్డి, శేఖర్, మహేందర్ రెడ్డి, సంతోష్, అర్జున్ రెడ్డి, సతీష్ గుప్తా, మహిళలు పార్టీ యువ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ ఎస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : రామకృష్ణారెడ్డి





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 02/ అక్షరం న్యూస్ : చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని మణికొండలో పలు కాలనీలలో ప్రజలను కలిసి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబిఆర్ఎస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని పేర్కొన్నారు. గడచిన పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ నేతృత్వంలో అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లారని గుర్తు చేశారు. అందరికి ఎల్లవేళలా అందుబాటులో ఉండే బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ కు ఓటు వేసి ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకుల్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం : అశోక్ యాదవ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 02/ అక్షరం న్యూస్ : చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు ఖాయమని గండిపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే అశోక్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు పని చేయాలని వ్యాఖ్యానించారు. గురువారం నార్సింగి ఆరో వార్డులో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రచారంలో విశేష స్పందన వస్తుందన్నారు. బీఆర్ ఎస్, బీజేపీలు చెప్పే కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మడం కష్టమన్నారు. రంజిత్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని సూచించారు. నేడు గండిపేట నుండి నార్సింగి సబ్ రిజిస్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నకు తెలిపారు. సాయంత్రం భారీ బహిరంగ సభకు రంజిత్ రెడ్డి పాల్గొనడం ఉన్నట్టు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో కైరం కొండ వినోద్ కుమార్, జల్లి వెంకటేష్, కైరం కొండ రాము, దుడ్డు కిరణ్, వేణు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి స్కాముల పార్టీ.. కాంగ్రెస్ స్కీముల పార్టీ

- బిఆర్ఎస్ గెలవడానికి ఎన్ని కోట్ల రూపాయలు తీసుకొని సిరిసిల్లలో పోటీచేసావు
- మంత్రి పొన్నం ప్రభాకర్ పై రాణి రుద్రమదేవి చేసిన వాక్యాలపై మండిపడ్డ మహిళా కాంగ్రెస్ నాయకులు



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ మే 2 (అక్షరం న్యూస్) రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి పై సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు కాముని వనిత, పట్టణ అధ్యక్షురాలు వెలుముల స్వరూప మండిపడ్డారు. ఈ సందర్భంగా సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వద్ద ఐదు కోట్ల రూపాయలు తీసుకొని హుస్నాబాద్ లో ఎమ్మెల్యేగా పోటీ చేశారని ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం పై రాణి రుద్రమదేవి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యాంకులో 16 కోట్ల రూపాయలు ఎగనామం పెట్టిన ఘనత నీదేనని అన్నారు. ఎక్కడినుండో వచ్చి సిరిసిల్ల నియోజకవర్గంలో రాణి రుద్రమదేవి అంటే ప్రజలకు తెలియని నీవు ఎమ్మెల్యేగా పోటీ చేశావు సిరిసిల్లలో బిఆర్ఎస్ గెలవడానికి మీరు ఎన్ని కోట్ల రూపాయలు తీసుకున్నారని ప్రశ్నించారు. తెలంగాణలో పార్టీ పెట్టి ఇతరుల ఆస్తులు రాయించుకున్న ఘనత నీదేనని ఎద్దేవా చేశారు. బిజెపి పార్టీ స్కాముల పార్టీ అని కాంగ్రెస్ పార్టీ స్కీముల పార్టీ అని అన్నారు. పొన్నం ప్రభాకర్ ఎంతో రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి అని గతంలో కరీంనగర్ ఎంపీగా గెలిచి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని అన్నారు. ఇలాంటి ఇంకోసారి అసత్యపు ఆరోపణలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు రోజా, ప్రధాన కార్యదర్శి అరుణ, జయలక్ష్మి పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ సర్కిల్లో నల్లమందు పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు

- రూ.1.73 కోట్ల విలువైన నల్లమందు స్వాధీన






రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 02/ అక్షరం న్యూస్ : భారీగా నల్లమందు పట్టుబడిన సంఘటన రాజేంద్రనగర్ సర్కిల్‌లో కలకలం రేపింది. ఎక్సైజ్ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి భారీగా నల్ల మందును పట్టుకున్నారు. రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దశరథ్ తెలిపిన వివరాల ప్రకారం.. శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మైలార్దేవ్ పల్లి డివిజన్ కాటేదాన్ బాబుల్ రెడ్డి నగర్ లోని గుట్కాలు తయారు చేసే ఓ కంపెనీపై విశ్వసనీయ సమాచారంతో బుధవారం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది, ఎక్సైజ్ పోలీసులు కలిసి దాడులు నిర్వహించారు. నల్ల మందును వివిధ బ్రాండ్స్ కు సంబంధించిన గుట్కా కవర్స్ లో ప్యాకింగ్ చేసి రాష్ట్రం అంతా కేటుగాళ్లు సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. ఒక్కో ప్యాకెట్ను రూ.3 వేల చొప్పున విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు కాటేదాన్ బాబూల్ రెడ్డి నగర్ లోని గోదాం పై దాడులు నిర్వహించిన ఎక్సైజ్, టాస్క్ ఫోర్స్ బృందం ఓ నిందితుడిని అరెస్టు చేయగా మరో వ్యక్తి పారారైనట్లు తెలిపారు. ఓ బోలెరో వాహనం, 10 మొబైల్ ఫోన్లు సీజ్ చేసినట్లు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దశరథ్ వెల్లడించారు. అజర్ అనే వ్యక్తి గోదాం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. 27 కేజీల ఓపిఎం పాపి పౌడర్, 11 కేజీల ఒపీఎం స్ట్రా హస్క్, 1000 కేజి ల టొబాకో ఓపిఎం మిక్చర్ స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు ఎన్డిపి ఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ సమావేశంలో శంషాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ హరిప్రియ, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఇన్స్పెక్టర్ దేవేందర్ రావు, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, పలువురు ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరిన చాకుంట మాజీ సర్పంచ్ పెద్ది శంకర్

- కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన పెద్ది శంకర్



చొప్పదండి/ కరీంనగర్, మే 02( అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లోని చాకుంట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పెద్ది శంకర్ కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరినారు. ఈ సందర్భంగా పెద్ది శంకర్ మాట్లాడుతూ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచన మేరకు రాజేందర్ రావ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరానని, తనకు రాజేందర్ రావ్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ లో చేరిన తను కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, అలాగే కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తానని పెద్ది శంకర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో చొప్పదండి పట్టణ అధ్యక్షుడు ముద్దంతిరుపతి గౌడ్, మండల ఉపాధ్యక్షుడు సంబోజి సునీల్ ,తదితరులు పాల్గొన్నారు

# సుల్తానాబాద్ ఎలక్ట్రాన్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మే 2, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ ఎలక్ట్రాన్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని గురువారం రోజు ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా టీ.కే రమేష్, ప్రధాన కార్యదర్శి గా తోట్ల తిరుపతి ఉపాధ్యక్షులు గా ముంజ శ్రీనివాస్ కత్తెర్ల చందర్ కార్యదర్శి గా కూర్మ అరుణ్ దీక్షిత్ కోశాధికారి గా ఏల్లె శివ కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా పట్టణం లోని ప్రముఖులు, పాత్రికేయులు, కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## సుల్తానాబాద్ లో ఇంటింటా ప్రచారం





సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మే 2, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ పట్టణం లోని 9వ వార్డు ఇంచార్జ్ బిరుదు కృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 5 గ్యారంటీ పథకాలను ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ ను గెలిపించాలని కోరారు. ఈ సంధర్భంగా బిరుదు కృష్ణ మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు చింతకుంట విజయరామనరావు ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్,శ్రీగిరి శ్రీనివాస్, చింతల రాజు, ముస్తఫా, వార్డు ఇంచార్జి, లు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జన్మదిన వేడుకలు..

- రమణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు




కరీంనగర్, తిమ్మాపూర్ మే 02 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.గొల్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పింగిలి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బొకేలు అందజేసి, శాల్వతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రమణారెడ్డి సుఖ సంతోషాలతో ఉండి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు.ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ తన జన్మదిన సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. త్వరలో రానున్న పార్లమెంట్ ఎన్నికల కోసం మండల పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. ఆయన ను కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ మామిడి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కర్ర మణికంఠ, గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నీలం ఆది రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లెత్తుల తిరుపతి, జంగా రవీందర్ రెడ్డి, వెన్నం సుధాకర్ రెడ్డి, కర్ర కొమురయ్య, గడ్డం మహేందర్, దేవరాజు,కాల్వ సందీప్, బండి సంతోష్, వేల్పుల రాజు, చిగుళ్ల రవీందర్, సాయిళ్ళ రజనీకాంత్, కొమ్మర సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసే వ్యక్తి కావాలో టూరిస్ట్ లాగా అచ్చిపోయే వ్యక్తి కావాలో మీరే ఆలోచించండి

**ఎన్నికల ప్రచారంలో దాసరి**



ఓదెల./ పెద్దపల్లి మే 02 (అక్షరం న్యూస్) గురువారం ఓదెల మండలంలోని కొలనూర్ వదల పొత్కపల్లి గ్రామాలలో పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు మద్దతుగా ప్రచార నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి. ఈ సందర్భంగా గ్రామీణ ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి కారు గుర్తుపై ఓటేసి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా దాసరి మనవరెడ్డి మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అదేవిధంగా నిత్యం

ప్రజలకు అందుబాటులో ఉండి, సేవ చేసే వ్యక్తి కావాలా టూరిస్ట్ లెక్క చచ్చిపోయే వ్యక్తి కావాలా మీరే ఆలోచన చేయాలని అన్నారు .కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను మోసం చేసి ఆరు గ్యారంటీ ల పేరు చెప్పి గద్దె నెక్కిన కాంగ్రెస్ పార్టీ కి పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు,బీఅర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ని గెలిపించాలని కోరారు...అనంతరం కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు...ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గంట రాములు, మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, మహిళా నాయకురాలు దాసరి ఉష ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి. , గుండేటి మధు, మహేందర్ రెడ్డి, నాయకులు బండారి ఐలయ్య,ఓదెల నరేందర్,సంపత్ రెడ్డి, మద్దెల శ్రీను, మద్దెల నర్సయ్య, పోతర్ల శ్రీనివాస్ ,పోలోజు రమేష్,కనికిరెడ్డి సతీష్,తీర్తాల కుమారస్వామి, బోడకుంట నరేష్, చింతం మోగిళి, చింతం వెంకటస్వామి, బుద్దె పోచెట్టి, బోడకుంట మహేందర్,రాచర్ల కుమార్, మార్క రవి,ఐలయ్య, శ్యామ్, పడాల మల్లయ్య, శ్రావణ్,బోయ సదానందం,అజార్, మీర్జా ఆలీ, మధుసూదన్ రెడ్డి, శివారెడ్డి, రాసాల అశోక్, యూసుఫ్, వినయ్, అజయ్, పవన్ ,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# మా మద్దతు కాంగ్రెస్ అభ్యర్థికే: మాస్ లైన్..





- ప్రకటించిన ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు,
- మాజీ ఎమ్మెల్యే గుమ్మడి కార్యాలయానికి వెళ్లి కృతజ్ఞతలు తెలిపిన రఘురాం రెడ్డి

ఖమ్మం/తల్లాడ మే 2 (అక్షరంన్యూస్)

ఖమ్మం: మతతత్వ బీ జేపీ, నిలకడ లేని బీ ఆర్ఎస్ లను అడ్డుకునేందుకు ఈ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డికి మద్దతు ప్రకటిస్తున్నా%శీ% అని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. గురువారం ఆ పార్టీ కార్యాలయానికి సీపీఎం, సీపీ ఐ బల్పర్చిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి మర్యాద పూర్వకంగా వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా చంద్ర కృష్ణ మూర్తి హాల్ లో జరిగిన సమావేశంలో మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, గుర్రం అచ్చయ్య తదితరులతో కలిసి పోటు రంగారావు మాట్లాడుతూ..విద్వేషాలను రెచ్చగొడుతున్న బీజేపీ ని నిలువరించడమే తమ లక్ష్యమ న్నారు. రఘురాం రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపిస్తా మని ప్రకటించారు. ఎంతో మంచి పరిణామం: రఘురాం రెడ్డి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం మాట్లాడుతూ.. వామపక్షాలు అన్నీ తనకు మద్దతు ప్రకటించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. మీ నమ్మకం నిలబెట్టుకునేలా పనిచేస్తానని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణ కుమారి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గా ప్రసాద్, నగర అధ్యక్షులు మహమ్మద్ జావేద్, మహిళా జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మాస్ లైన్ నాయకులు ఆవుల అశోక్, ఆవుల వెంకటేశ్వర్లు, పీ డీ ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆజాద్, పుదులూరి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ గూటికి కూసుమంచి ఎంపీపీ..

- వైస్ ఎంపీపీ సహా పలువురు సర్పంచ్ లు, పలువురు నాయకులు..
- బీఆర్ఎస్ కు భారీ షాక్

ఖమ్మం/ తల్లాడ మే 2 (అక్షరంన్యూస్)

కూసుమంచి: ఈ మండలంలో బీ ఆర్ ఎస్ కు పెద్ద షాక్ తగిలింది. ఆ పార్టీ నియంత పోకడలు నచ్చట్లేదు అని కీలక నేతలు కాంగ్రెస్ గూటికి చేరారు. ఎం పీ పీ బానోత్ శ్రీనివాస్ నాయక్ కు కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆహ్వానించారు. గురువారం ఖమ్మం రూరల్ మండలంలోని సాయి గణేష్ నగర్ పార్టీ కార్యాలయం లో ప్రసాద్ రెడ్డి సమక్షంలో వైస్ ఎంపీపీ కంచర్ల పద్మ తో పాటు పలువురు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు కాంగ్రెస్ లో చేరారు. బీ ఆర్ ఎస్ విధానాలు, పై నాయకుల పోకడలు నచ్చక తాము బయటకు వచ్చినట్లు వారు ప్రకటించారు. ఈ సందర్భంగా పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ..శ్రీనన్న ఆధ్వర్యంలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురా%శీ% రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించుకుంటాని కొత్తగా పార్టీ లో చేరిన నాయకులు అన్నారు.

**బీ ఆర్ ఎస్ నుంచి ఎవరెవరు చేరారంటే..:**

బీ ఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు చాట్ల పరుశురాం కాంగ్రెస్ గూటికి చేరారు. ఇంకా

రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బానోత్ రామ్ కుమార్, తాజా, మాజీ సర్పంచ్ లు ములకూరి శ్యామ్ సుందర్ రెడ్డి, బానోత్ నాగేశ్వరావు, బానోత్ మమత, బాధవత్ బీబ్లీ, ఎంపీటీసీ బాధవత్ మంగ్యా, జహంగీర్ షరీఫ్, మాజీ సర్పంచ్ కంచర్ల వీరారెడ్డి, నాయకులు బాధవత్ శంకర్, మంగీత్య, శ్రీను, కందిబండ శ్రీధర్, చిలకబత్తిన నాగరాజు, బానోత్ కిషన్ తదితరులు ఉన్నారు....


# ఇద్దరి వ్యక్తుల వద్ద రూ.2.38 లక్షలు స్వాధీనం

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), మే 2: ఎలాంటి ఆధారాలు లేకుండా ఇద్దరు వ్యక్తులు 2లక్షల38వేల500 రూపాయలను తమ వాహనాలలో తీసుకెళ్తుండగా పోలీసులు గురువారం స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. మండలంలోని దాసన్నగూడెం క్రాస్ రోడ్డు వద్ద, అలాగే రఘునాథపల్లి టోల్ ప్లాజా వద్ద పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా మండలంలోని సోమయ్యకుంటతండాకు చెందిన కేతావత్ బాబురావు తన ద్విచక్ర వాహనంలో రూ.1.80 లక్షలు, టోల్ ప్లాజా వద్ద ధర్మసాగర్ మండలం ఎల్కతుర్తి గ్రామానికి చెందిన కేతిరి ఉప్పలయ్య తన అశోక్ ల్యాండ్ వాహనంలో 58 వేల 500 రూపాయలు దొరికాయి. ఇద్దరి వ్యక్తుల వద్ద దొరికిన మొత్తం 2 లక్షల 38 వేల 500 రూపాయల నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు, ధ్రువపత్రాలు చూపకపోవడంతో నగదును సీజ్ చేసి ఎన్నికల త్రీమెన్ కమిటీకి పంపనున్నట్లు రఘునాథపల్లి ఎస్ఐ దూదిమెట్ల నరేష్ తెలిపారు.



# చెన్నై జట్టును వీడిన స్టార్ ప్లేయర్లు

మే 2 (అక్షరంన్యూస్)



గతేడాది ఛాంపియన్ గా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఇప్పటివరకు 10 మ్యాచ్‌లు ఆడింది. ఈ పది మ్యాచ్‌ల్లో 5 మ్యాచ్‌లు మాత్రమే గెలిచింది. మొత్తం 10 పాయింట్లతో పాయింట్ల పట్టికలో చెన్నై జట్టు 4వ స్థానంలో ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్ , సన్ రైజర్స్ హైదరాబాద్ కూడా 10 పాయింట్లతో ప్లేఆఫ్ రేసులో ఉన్నాయి. ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ 17 లీగ్ మ్యాచ్‌లు కీలక దశకు చేరుకున్నాంది. అన్ని జట్లు ఇప్పటికే 10 మ్యాచ్‌లు ఆడగా 4 మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ మ్యాచ్‌లే ప్లేఆఫ్‌కు వెళ్లే 4 జట్లను నిర్ణయిస్తారు. గతేడాది ఛాంపియన్ గా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఇప్పటివరకు 10 మ్యాచ్‌లు ఆడింది. ఈ పది మ్యాచ్‌ల్లో 5 మ్యాచ్‌లు మాత్రమే గెలిచింది. మొత్తం 10 పాయింట్లతో పాయింట్ల పట్టికలో చెన్నై జట్టు 4వ స్థానంలో ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్ , సన్ రైజర్స్ హైదరాబాద్ కూడా 10 పాయింట్లతో ప్లేఆఫ్ రేసులో ఉన్నాయి. కాబట్టి చెన్నై జట్టు తదుపరి 4 మ్యాచ్‌లలో గెలిస్తేనే నేరుగా ప్లే ఆఫ్‌లోకి ప్రవేశిస్తుంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో చెన్నై జట్టుకు వరుసగా షాక్ లు తగులుతున్నాయి. అదేంటంటే.. చెన్నై జట్టు ఆడే తదుపరి మ్యాచ్‌లకు కొంతమంది స్టార్ ఆటగాళ్లు అందుబాటులో ఉండడం లేదు. వీరిలో ప్రముఖ పేసర్లు ముస్తాఫిజుర్ రెహమాన్, మతీష్ పతిరానా కూడా ఉన్నారు. జింబాబ్వేతో టీ20 సిరీస్ కోసం ముస్తాఫిజుర్ రెహ్మాన్ స్వదేశానికి తిరిగి వచ్చాడు. మే 3 నుంచి బంగ్లాదేశ్-జింబాబ్వే మొత్తం 5 టీ20 మ్యాచ్‌లు ఆడనున్నాయి. ఈ సిరీస్ కారణంగా ముస్తాఫిజుర్ రెహ్మాన్ చెన్నై జట్టు తదుపరి మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడు. మరోవైపు మతీష్ పతిరనా, మహీష్ తీక్షణ శ్రీలంకకు తిరిగి వచ్చారు. త్వరలో జరగనున్న టీ20 ప్రపంచకప్ జట్టులో ఇద్దరు సీఎస్‌కే ఆటగాళ్లు చోటు దక్కించుకున్నారు. ఇప్పుడు లంక ఆటగాళ్లు చెన్నై సూపర్ కింగ్స్ జట్టును వదిలి వీసా సంబంధిత పనుల కోసం కొలంబో వెళ్లారు. కాబట్టి ఈ ఇద్దరు ఆటగాళ్లు కూడా తదుపరి మ్యాచ్‌కు అందుబాటులో ఉండకపోవచ్చు. అలాగే గత మ్యాచ్‌లో దీపక్ చాహర్ గాయపడటంతో మైదానం వీడాడు. ఆ తర్వాత మళ్లీ మైదానంలోకి రాలేదు. ఫిట్‌నెస్ సమస్యతో బాధపడుతున్న దీపక్ చాహర్ తదుపరి మ్యాచ్‌లో కూడా ఆడడం అనుమానమే. మరో పేసర్ తుషార్ దేశ్‌పాండే జ్వరంతో బాధపడుతున్నాడు. దీంతో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆడలేదు. ఒకవేళ పూర్తిగా కోలుకోకపోతే తుషార్ కూడా తదుపరి మ్యాచ్‌కు దూరం కానున్నాడు. అంటే మే 5న పంజాబ్ కింగ్స్‌తో జరిగే మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోని ఐదుగురు బౌలర్లు ఔట్ అయ్యే అవకాశం ఉంది.

# టీ 20 ప్రపంచకప్ జట్టులో మార్పులు!

మే 2 (అక్షరంన్యూస్)

ప్రతిష్ఠాత్మక టీ 20 ప్రపంచ కప్ కోసం 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును ప్రకటించారు. రోహిత్ శర్మ నాయకత్వంలో భారత జట్టు అమెరికా ఫ్లైట్ ఎక్కనుంది. వీరితో పాటు నలుగురు ప్లేయర్లను రిజర్వ్ గా ఉంచారు. అయితే ఇదే తుది జట్టు కాదు. ఎందుకంటే మే 25 వరకు జట్టులో మార్పులు చేసుకునేందుకు అన్ని జట్లకు అవకాశం ఉంది. ప్రతిష్ఠాత్మక %ట%20 ప్రపంచ కప్ కోసం 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును ప్రకటించారు. రోహిత్ శర్మ నాయకత్వంలో భారత జట్టు అమెరికా ఫ్లైట్ ఎక్కనుంది. వీరితో పాటు నలుగురు ప్లేయర్లను రిజర్వ్ గా ఉంచారు. అయితే ఇదే తుది జట్టు కాదు. ఎందుకంటే మే 25 వరకు జట్టులో మార్పులు చేసుకునేందుకు అన్ని జట్లకు అవకాశం ఉంది. అంటే టీ20 ప్రపంచకప్ ప్రారంభానికి వారం రోజుల ముందు జట్టులో మార్పు రావచ్చు. దీని తర్వాత, గాయం సమస్య లేదా ఇతర కారణాల వల్ల భర్తీ చేసే ఆటగాళ్లను ఎంపిక చేయాల్సి ఉంటుంది. అయితే అలాంటి మార్పుకు ముందు ఐసీసీ టెక్నికల్ కమిటీ అనుమతి తీసుకోవాలి. ఈ కారణంగానే బీసీసీఐ సెలక్షన్ కమిటీ నలుగురు రిజర్వ్ ఆటగాళ్లను ఎంపిక చేసింది. అంటే ఐపీఎల్‌లో ఎవరైనా ఆటగాడు చాలా పేలవంగా రాణిస్తే జట్టు నుంచి తప్పుకుంటారు. గతంలో కూడా టీమ్ ఇండియా ఇలాంటి మార్పులు చేసింది. ఉదాహరణకు అక్షర్ పటేల్ 2021 టీ20 ప్రపంచకప్ జట్టుకు ఎంపికయ్యాడు. కానీ టీ20 ప్రపంచకప్ ప్రారంభానికి ఇంకా రోజులు మాత్రమే ఉన్న సమయంలో రిజర్వ్ ఆటగాళ్ల జాబితాలో ఉన్న శార్దూల్ ఠాకూర్‌కు అవకాశం కల్పించారు. అలాగే అక్షర్ పటేల్ రిజర్వ్ ఆటగాళ్ల జాబితాలో చోటు దక్కించుకున్నాడు. అందుకే టీ20 ప్రపంచకప్ ప్రారంభానికి ముందే భారత జట్టులో మరికొన్ని మార్పులు జరిగినా ఆశ్చర్యపోనవసరం లేదు. ఈసారి చివరి క్షణంలో ఎవరికి అవకాశం దక్కుతుందో వేచి చూడాలి. ముఖ్యంగా ప్రస్తుతం రిజర్వ్ కేటగిరలో ఉన్న టీమిండియా ప్రిన్స్ శుభ్ మన్ గిల్ అలాగే టీమిండియా నయా ఫినిషర్ రింకూసింగ్ లకు ఇది లక్కీ ఛాన్స్ అని చెప్పుకోవచ్చు. ఎందుకంటే వీరికి మెయిన్ జట్టులో చోటు దక్కాల్సిందని చాలామంది భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం జరుగుతోన్న ఐపీఎల్ వీరు ఓ మోస్తరుగా రాణించినా మెయిన్ జట్టులో చోటు దక్కించుకోవచ్చు. అలాగే టీమిండియా సొగసరి బ్యాటర్ కేఎల్ రాహుల్ కు కూడా అన్యాయం జరిగిందని భావిస్తారు. కాబట్టి అతనికి కూడా ఇది మంచి అవకాశం.

టీ20 ప్రపంచకప్‌కు భారత జట్టు:

రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్, సంజు శాంసన్, శివమ్ దూబే, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్ , అర్ష్‌దీప్ సింగ్, మహమ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా. రిజర్వ్‌లు: శుభమన్ గిల్, అవేష్ ఖాన్, రింకూ సింగ్, ఖలీల్ అహ్మద్.


# డై హార్డ్ ఫ్యాన్స్.. అందుకే అరుస్తున్నారు: ప్యాట్ కమిన్స్

మే 2 (అక్షరంన్యూస్)

ఐపీఎల్ 2024 సీజన్‌లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. ముందుగా బ్యాటింగ్ చేయడం తమకు కలిసొచ్చిందని, తమకు విజయాలు కూడా దక్కాయని సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తెలిపాడు. దాంతోనే ఈ మ్యాచ్‌లోనూ ముందుగా బ్యాటింగ్ చేయాలనుకుంటున్నామని చెప్పాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకోగానే అభిమానుల నుంచి పెద్ద ఎత్తున అరుపులు వినిపించడంతో కమిన్స్ సంతోషం వ్యక్తం చేశాడు. గత రెండు మ్యాచ్‌ల్లో తాము ముందుగా బౌలింగ్ చేసి ఓటమిపాలయ్యామని, దాంతోనే తాజా నిర్ణయంతో ఫ్యాన్స్ అంతా ఉత్సాహానికి లోనవుతున్నారని కమిన్స్ తెలిపాడు. ముందుగా బ్యాటింగ్ చేయడం తమ అతిపెద్ద బలమని, పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉందని చెప్పాడు. మరోవైపు టాస్ గెలిస్తే తాము కూడా బ్యాటింగ్ తీసుకునేవాళ్లమని రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ తెలిపాడు. 'మేం కూడా ముందుగా బ్యాటింగ్ చేయాలనుకున్నాం. ఈ పిచ్ కండిషన్స్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటాయి.

# బీఆర్ఎస్, బీజేపీని ఏడు కండేల లోతులో పాతేద్దాం..

- కుట్రలు ఒకరివి, మత విద్వేషాలు మరొకరివి
- దమ్మాయి గూడెం ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి రఘురాంరెడ్డితో కలిసి ప్రచారం





ఖమ్మం/ తల్లాడ మే 2 (అక్షరంన్యూస్)

తిరుమలాయపాలెం: ఈ లోక్ సభ ఎన్నికల్లో బీ ఆర్ఎస్, బీజే పీలను ఏడు క%శీ%డేల లోతులో పాతిపెడదామనీ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. దమ్మాయి గూడెం లో గురువారం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి తో కలిసి ప్రచారం లో మాట్లాడారు. మాయ మాటలు చెబుతూ.. బీ ఆర్ఎస్ఎస్ పదేళ్లు కాలం వెళ్లదీసింది అని అన్నారు. అప్పుడు దోచుకొని, అంతా దాచుకొని ఇప్పుడు తమ సర్కారు పై కే సీఆర్ విమర్శలు చేస్తున్నాడు అని న్నారు. ప్రాజెక్టుల పేరుతో ఖజానా అంతా తన ఇంట్లోకి పంపుకున్నాడు అని ఆరోపించారు.నాగార్జున సాగర్ నీటిని ప్రక్క రాష్ట్రానికి తరలించి రైతుల పంటలు ఎండేలా చేశాడని అన్నారు. బస్సు యాత్ర పేరిట కర్ర పట్టుకొని తిరుగుతూ.. కళ్లబొల్లి మాటలు చెబుతున్నాడు అని అన్నారు. మిషన్ భగీరథ పథకం లో భారీ అవినీతికి పాల్పడ్డాడు అని తెలిపారు. అప్పుడు యూనిట్ విద్యుత్ ను పక్క రాష్ట్రాల నుంచి రూ.20కు పైనే పెట్టీ కొని..సొమ్ము దోచుకున్నారు అని, తమ సర్కారు రూ.3.50 కే కొంటోంది అని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని, ఏ పల్లె లో కూడా మంచినీటి సమస్య రానియ్యమని మంత్రి పొంగులేటి అన్నారు.

### బీజేపీతో దోస్తీ కట్టిన బీఆర్ఎస్..

కేంద్ర ప్రభుత్వం బయ్యారం ఉక్కు పరిశ్రమను విస్మరించింది అని, అధికారంలో ఉన్నప్పుడు కేసిఆర్ ఒత్తిడి తేలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ప్రశ్నిస్తే జైలుకి పోతాడనే భయం ఆయనలో ఉంది అని అన్నరు. పగలేమో విమర్శలు, రాత్రి కేమో బీ జేపీ తో మంతనాలు చేస్తుంటారు అని ఆరోపించారు.

ఖమ్మం సభలో నామాను గెలిపిస్తే కేంద్రంలో మంత్రిని చేస్తానని కేసీఆర్ అన్నారని, తద్వారా వారి రహస్య స్నేహం బట్టబయలు అయిందని చెప్పారు. అధికారంలోకి వస్తే హిందువుల మంగళసూత్రాలు ముస్లింలకు ఇస్తారని బీ జేపీ చిల్లర రాజకీయాలు చేస్తోందని, మత విద్వేషాలు రెచ్చగొడుతోంది అని తెలిపారు. ప్రజా సేవ కోసం పోటీ చేసిన రఘురా%శీ% రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### అందరి సమన్వయంతో పనిచేస్తా: రఘురాం రెడ్డి

ఈ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని, జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు భట్టి, తుమ్మల, పొంగులేటి, రాజ్య సభ సభ్యురాలి సమన్వయంతో అభివృద్ధికి పాటు పడతా అని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయ%శీ% రఘు రాం రెడ్డి అన్నారు. దొంగ మాటలు చెప్పే బీ ఆర్ఎస్, బీజేపీ లను నమ్మొద్దు అని కోరారు.

# మోసపూరితంగా తప్పుడు డాక్యుమెంట్ తో భూమిని కబ్జా చేయాలని చూసిన వ్యక్తి అరెస్ట్

- రుక్మాపూర్ కి చెందిన ముద్దసాని కొమురయ్య, లంక శేఖర్ లపై కేసు నమోదు
- ముద్దసాని కొమురయ్య ను రిమాండ్ కి తరలింపు
- ఇప్పటికే వేరే కేసులో జైలులో వున్న లంక శేఖర్

చొప్పదండి /కరీంనగర్, మే 02 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లోని రుక్మాపూర్ గ్రామంలో సర్వేనెంబర్ 15/%ఖ% లో 35 గుంటల భూమిని రుక్మాపూర్ గ్రామానికి చెందిన ముద్దసాని రంగయ్య, వంగా నరేష్,చొప్పదండి కి చెందిన గుర్రం రాజేందర్రెడ్డి, గుర్రం ఇంద్రసేనారెడ్డి లు నలుగురు కలిసి 2017వ సంవత్సరంలో రిజిస్టర్ దస్తావేజు 24/2017 ద్వారా లంక రాజయ్య కుమారుల దగ్గర నుండి భూమిని కొనుగోలు చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అట్టి భూమిపై ముద్దసాని రాజయ్య అనే వ్యక్తి ఆ భూమి తనదేనని కోర్టులో కేసు వేయడంతో పై నలుగురు వారితో లోకాదలత్ లో రాజీపడినారు. తర్వాత వాళ్ళ ( నలుగురి ) అవసరాల నిమిత్తం భూమిని అమ్ము కోవడానికి న్యాయపరమైన చిక్కులు ఉండకుండా ఏవైనా అభ్యంతరాలు ఉంటే తమని సంప్రదించమని పేపర్ ప్రకటన ఇవ్వగా రుక్మాపూర్ గ్రామానికి చెందిన నిందితుడు (ఈ కేసులో నిందితుడు ) ముద్దసాని కొమురయ్య , అతని స్నేహితుడు లంక శేఖర్ అట్టి భూమిని కాజేయాలనే దురుద్దేశంతో 2013లో ముద్దసాని రాజయ్య దగ్గర నుండి కొనుగోలు చేసినట్టు ఒక తెల్ల కాగితంపై 34 లక్షలకు ఒప్పందం చేసుకొని 24 లక్షలు మొదట తరువాత మిగతా పది లక్షలు చెల్లించినట్లు సంబంధం లేని వ్యక్తుల సంతకాలు సాక్షులుగా పెట్టి ఒక సాదా బైనామా కాగితాన్ని సృష్టించినారు. తరువాత ముద్దసాని రంగయ్య, అతని అనుచరులు ఇచ్చిన పేపర్ ప్రకటనకు జవాబు ప్రకటనగా అట్టి భూమిపై హక్కులు తమకే ఉన్నాయని ఒక తప్పుడు ప్రకటన ఇచ్చి అట్టి స్థలాన్ని వివాదం చేసినారు. వాస్తవంగా పట్టాదారులైన ముద్దసాని రంగయ్య, మిగతా ముగ్గురు అనుచరులను మోకాపై డిస్టర్బ్ చేస్తూ, బూతులు తిడుతూ,భయభ్రాంతులకు గురి చేస్తూ,ఎస్సీ ఎస్టీ తప్పుడు కేసులు పెడదామని బెదిరిస్తున్నారన్న ముద్దసాని రంగయ్య ఫిర్యాదు పై ముద్దసాని కొమరయ్య, లంక శేఖర్ లపై చీటింగ్ ఫోర్జరీ ఫాల్సిఫికేషన్ తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేసి నిందితుడు ముద్దసాని కొమురయ్య ను గురువారం రోజు తన ఇంటి వద్ద అరెస్టు చేసి రిమాండ్ కి తరలించామని చొప్పదండి ఎస్సై ఉపేంద్రచారి తెలిపారు.మరో నిందితుడు ప్రస్తుతం కరీంనగర్ రూరల్ కు సంబంధించిన కేసులో జైలులో ఉన్నాడని పోలీసులు తెలిపారు.

# ముంబై జట్టునుండే అత్యధిక ఆటగాళ్ల ఎంపిక

మే 2 (అక్షరంన్యూస్)

10 జట్లలో 6 జట్ల ఆటగాళ్లు 15 మంది సభ్యుల జాబితాలోకి వచ్చారు. మిగిలిన 4 జట్లలో 2 జట్ల నుంచి ఇద్దరు ఆటగాళ్లను రిజర్వ్ ప్లేయర్‌లుగా ఎంపిక చేయగా, మిగిలిన రెండు జట్ల నుంచి ఒక్క ఆటగాడు కూడా భారత ప్రపంచ కప్ జట్టులో ఎంపిక కాలేదు. జూన్‌లో జరగనున్న ప్రపంచ కప్ 2024 కోసం అత్యధిక ఆటగాళ్లను ఎంపిక చేసిన జట్టు ముంబై ఇండియన్స్. ఈ భారీ టోర్నీకి ముంబై నుంచి ఇంత మంది ఆటగాళ్లు టీమ్ ఇండియాలో ఎంపిక కావడం ఇదే తొలిసారి కాదు. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న టీ20 ప్రపంచకప్ కోసం భారత జట్టును ప్రకటించారు. దీని ప్రకారం భారత జట్టులో 15 మంది ఆటగాళ్లను ఎంపిక చేయగా నలుగురిని రిజర్వ్ ప్లేయర్లుగా ఎంపిక చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ లో మొత్తం 19 మంది ఆటగాళ్లలో ఏ జట్టు నుంచి ఎంత మంది ఆటగాళ్లను ఎంపిక చేశారో చూస్తే.. 10 జట్లలో 6 జట్ల నుంచి 15 మంది ఆటగాళ్లు జాబితాలో చోటు దక్కించుకున్నారు. మిగిలిన 4 జట్లలో, 2 జట్ల నుంచి ఇద్దరు ఆటగాళ్లను రిజర్వ్ ప్లేయర్‌లుగా ఎంపిక చేయగా, మిగిలిన రెండు జట్ల నుంచి ఒక్క ఆటగాడు కూడా భారత ప్రపంచ కప్ జట్టులో ఎంపిక కాలేదు. జూన్‌లో జరగనున్న %ట%20 ప్రపంచ కప్ 2024 కోసం అత్యధిక ఆటగాళ్లను ఎంపిక చేసిన %ఖూా% జట్టు ముంబై ఇండియన్స్. ఈ భారీ టోర్నీకి ముంబై నుంచి ఇంత మంది ఆటగాళ్లు టీమ్ ఇండియాలో ఎంపిక కావడం ఇదే తొలిసారి కాదు. ప్రస్తుతం ముంబై ఇండియన్స్ తరఫున ఆడుతున్న రోహిత్ శర్మ భారత ప్రపంచకప్ జట్టుకు కెప్టెన్‌గా ఉన్నాడు. ప్రస్తుతం ముంబై జట్టు కెప్టెన్‌గా ఉన్న హార్దిక్ పాండ్యా భారత జట్టుకు వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. వీరితో పాటు ప్రస్తుతం ఐపీఎల్‌లో ముంబై తరఫున ఆడుతున్న సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా కూడా ప్రపంచకప్ జట్టులోకి ఎంపికయ్యారు. ముంబైతో పాటు, రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్ నుంచి ముగ్గురు ఆటగాళ్లు భారత జట్టులో ఎంపికయ్యారు. రాజస్థాన్ కెప్టెన్ సంజూ శాంసన్ భారత జట్టులో వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్‌గా ఎంపికయ్యాడు. యశస్వి జైస్వాల్ ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్‌గా, యుజ్వేంద్ర చాహల్ స్పిన్ విభాగంలో ఉన్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్ నుంచి కెప్టెన్ రిషబ్ పంత్‌తో పాటు అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్ కూడా టీమ్ ఇండియాలోకి ఎంట్రీ ఇచ్చారు. చెన్నై సూపర్ కింగ్స్ నుంచి శివమ్ దూబే, రవీంద్ర జడేజా భారత జట్టులోకి ఎంపికయ్యారు. అయితే ఈ జట్టు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ భారత జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు. ఆర్‌సీబీ నుంచి ఇద్దరు ఆటగాళ్లు మాత్రమే ఎంపికయ్యారు. ఇందులో విరాట్ కోహ్లీ, మహ్మద్ సిరాజ్ పేర్లు కూడా ఉన్నాయి. అదే సమయంలో, పంజాబ్ కింగ్స్ నుంచి ఒక ఆటగాడు మాత్రమే భారత జట్టులోకి ప్రవేశించగలిగాడు. పేసర్ అర్ష్‌దీప్ సింగ్ ఈ జాబితాలో ఉన్నాడు. ఇక టీమ్ ఇండియాలో ఒక్క ఆటగాడు కూడా ఎంపిక చేయని ఐపీఎల్ జట్ల గురించి మాట్లాడుకుంటే, కేకేఆర్ అంటే కోల్‌కతా నైట్ రైడర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్ల నుంచి ఎవ్వరూ ఎంపిక కాలేదు. కానీ, రింకూ సింగ్, కేకేఆర్, గుజరాత్ టైటాన్స్ జట్టు నుంచి శుభ్‌మన్ గిల్‌లు భారత ప్రపంచ కప్ జట్టులో రిజర్వ్ ప్లేయర్‌లుగా చేరారు. కానీ, వీరికి ప్లేయింగ్ ఎలెవన్‌లో అవకాశం వచ్చే అవకాశాలు చాలా తక్కువ.



# టిల్లూ క్యూబ్‌లో పూజా హెగ్డే

హైదరాబాద్ మే 02 (అక్షరం న్యూస్ )



అగ్ర కథానాయిక పూజాహెగ్డేకు గత కొంతకాలంగా అదృష్టం కలిసి రావడం లేదు. వరుస పరాజయాలతో ఈ భామ కెరీర్ సాగుతున్నది. ప్రస్తుతం సినిమాలకు కాస్త బ్రేక్‌నిచ్చి కుటుంబ సభ్యులతో విరామ సమయాల్ని గడుపుతున్నది. తాజా సమాచారం ప్రకారం తెలుగు ఇండస్ట్రీ నుంచి ఈ అమ్మడు ఓ గుడ్‌న్యూస్‌ను అందుకున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే..టిల్లు, టిల్లు స్వేర్ చిత్రాలు యువతరంలో మంచి ఆదరణ దక్కించుకున్నాయి. టిల్లు పాత్రలో హీరో సిద్ధు జొన్నలగడ్డ తనదైన మేనరిజమ్స్, హైదరాబాదీ కామెడీతో ఆకట్టుకున్నారు. ఈ రెండు చిత్రాలకు కొనసాగింపుగా 'టిల్లు క్యూబ్' తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా స్క్రిప్ట్‌ను సిద్ధం చేసే పనిలో ఉన్నారు హీరో సిద్ధు జొన్నలగడ్డ. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో కథానాయికగా పూజాహెగ్డేను ఎంపిక చేసినట్లు తెలిసింది. డీజే టిల్లు, టిల్లు స్వేర్ చిత్రాల్లో కథానాయిక పాత్రలకు చాలా ప్రాధాన్యత ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మూడో భాగంలో పూజహెగ్డేను కథానాయికగా తీసుకోబోతున్నారని వార్తలొస్తున్నాయి. అయితే ఈ వార్తలో నిజమెంతో తెలియాలంటే చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే.

## తలైవా జీవితం ఆధారంగా చిత్రం



హైదరాబాద్ మే 02 (అక్షరం న్యూస్ )

అభిమాన హీరోను తెరపై చూస్తే ఫ్యాన్స్ ఆ కిక్కే వేరుగా ఉంటుంది. ఇక వారు చేసే యాక్షన్ వెండితెరపై ఆవిష్కరించ చేస్తే ఆనందంలో మునిగి తేలుతుంటారు ప్రేక్షకులు. తాము అభిమానించే హీరో జీవితం తెరపైకి వస్తే సినీ ప్రియులకు పండగే. బాలీవుడ్‌లో ఎన్నో విజయవంతమైన చిత్రాలతో దర్శకనిర్మాతగా గుర్తింపు తెచ్చుకున్న సాజిద్ నదియావాలా అలాంటి ప్రయత్నంలోనే ఉన్నారు. ప్రస్తుతం ఆయన తమిళ అగ్ర నటుడు అగ్ర కథానాయకుడు రజనీకాంత్ బయోపిక్‌ను రూపొందించడానికి సన్నాహాలు చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. 'సాజిద్ కేవలం రజనీకాంత్ నటనకు మాత్రమే కాదు. ఆయన వ్యక్తిత్వానికి కూడా వీరాభిమానులుంటారు. ఆయన చేసే సేవలు ఎంతో స్ఫూర్తిదాయకం. అయితే ఆయన గురించి పూర్తి విషయాలు ఎవరికీ తెలియదు. అందుకే ఆయన జీవితాన్ని తెరపై చూపించాలని సాజిద్ నిర్ణయించు కున్నారని సన్నిహిత వర్గాలు తెలిపాయి. బస్ కండక్టర్ నుంచి సూపర్ స్టార్ వరకూ ఆయన ఎలా ఎదిగారు, ఎక్కే ఒక్కో మెట్టులో ఎలాంటి సవాళ్లను ఎదుర్కొన్నారు అన్నది సినిమాగా తీర్చిదిద్దడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఆయన ఈ కథపై చర్చలు చేస్తునట్లు, ఆయన కుటుంబంతో చర్చలు జరుపుతున్నారని' అని సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఈ సినిమా స్క్రిప్ట్ పనులు కూడా మొదలయ్యాయట.గతేడాది 'జైలర్'తో భారీ విజయం అందుకున్నా తలైవా ఈ ఏడాది తన కూతురు దర్శకత్వంలో వచ్చిన లాల్ సలామ్ చిత్రంతో పరాజయాన్ని చవిచూశారు. ప్రస్తుతం ఆయన వేట్టయాన్' చిత్రంతో బిజీగా ఉన్నారు. టి.జె జ్ఞానవేల్ ఈ చిత్రానికి దర్శకుడు. తదుపరి లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో 'తలైవర్171' చిత్రం చేయనున్నారు.

# హరిహరవీరమల్లు టీజర్ విడుదల

### క్రిష్ స్థానంలో జ్యోతికృష్ణ డైరెక్షన్

హైదరాబాద్ మే 02 (అక్షరం న్యూస్ )

పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రం 'హరిహర వీరమల్లు' తొలిసారి నటిస్తున్న పాన్ ఇండియా పీరియాడిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఈ చిత్రం మొదలైంది. మెగా సూర్య ప్రొడక్షన్స్‌పై ఏఎమ్ రత్నం నిర్మాతగా ఈ చిత్రం ఇప్పటికే 50 శాతం చిత్రీకరణ పూర్తి చేసుకుంది. సినిమా ప్రారంభమై దాదాపు మూడేళ్లు కావొస్తున్నా... ఇంకా ఓ కొలిక్కి రాలేదు. కారణం పవన్ జనసేన పార్టీ పనుల్లో నిమగ్నం కావడం, ప్రచారంలో బిజీ కావడం. దర్శకుడు క్రిష్ మాత్రం మూడేళ్ల ఇదే ప్రాజెక్ట్ మీద ఉన్నారు. ఇంకా లేట్ అవుతున్న నేపథ్యంలో ఆ గ్యాప్‌లో క్రిష్ అనుష్కాశెట్టితో ఓ సినిమా మొదలుపెట్టారు. తాజాగా గురవారం 'ధర్మం కోసం యుద్ధం - 2024' అనే ట్యాగ్‌లైన్‌తో 'హరిహర వీరమల్లు' చిత్రం అప్‌డేట్ ఇస్తూ పవర్‌ఫుల్ టీజర్‌ను విడుదల చేశారు. తాజా పోస్టర్‌లో చిన్న మార్పు కనిపించింది. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి పక్కన మరో దర్శకుడి పేరు వచ్చి చేరింది. ఎ.ఎం రత్నం తనయుడు జ్యోతి కృష్ణ పేరు దర్శకత్వ విభాగంలో చేరింది. దీనిపై నిర్మాణ సంస్థ క్లారిటీ కూడా ఇచ్చింది. 'ఎనక్కు 20 ఉనక్కు 18', 'నీ మనసు నాకు తెలుసు',




'ఆక్సిజన్' వంటి చిత్రాలను తెరకెక్కించిన జ్యోతికృష్ణ పలు చిత్రాలకు రచయితగా కూడా పనిచేశారు. 'ఆ అనుభవంతో ఆయన 'హరిహర వీరమల్లు' చిత్రం మిగతా షూటింగ్‌ను, నిర్మాణానంతర కార్యక్రమాలను క్రిష్ పర్యవేక్షణలో పూర్తి చేస్తారని పేర్కొన్నారు. అంతే కాదు ఈ ఏడాది చివర్లో సినిమాను విడుదల చేస్తామని కూడా ప్రకటించారు. క్రిష్ మరో సినిమాతో బిజీగా ఉండటం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. క్రిష్ పర్యవేక్షణలో జ్యోతికృష్ణ మిగతా భాగాన్ని ఏ విధంగా తెరకెక్కిస్తాడనే చర్చ మొదలైంది ఇప్పుడు. నిధీ అగర్వాల్ కథానాయికగా, బాబీ దేవోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

# రాజమౌళి- మహేశ్ బాబు కాంబినేషన్

## సినిమాను 15 ఏళ్ల క్రితమే ఫిక్స్ చేశాం

హైదరాబాద్ మే 02 (అక్షరం న్యూస్ )

నిర్మాత కె.ఎల్ నారాయణ రాజమౌళిదర్శకత్వంలో మహేష్‌బాబు హీరోగా 'ఎస్ఎస్ఎంబీ 29 చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'హలో బ్రదర్', 'ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు', 'సంతోషం' వంటి హిట్ చిత్రాలను నిర్మించిన ఆయన సుదీర్ఘ విరామం తర్వాత ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గతంలో ఓ సందర్భంలో మహేష్, రాజమౌళి కలయికలో భారీ బ్జడెట్ చిత్రం చేయబోతున్నాం అని వెల్లడించారు కానీ అంతకుమించి ఆ సినిమా గురించి ఎక్కడా నోరు మెదపలేదు. తాజాగా ఆయన ఓ వేదికపై రాజమౌళికి కృతజ్ఞతలు తెలిపారు. తనకిచ్చిన మాట నిలబెట్టుకున్నారని నిర్మాత కె.ఎల్. నారాయణ అన్నారు. ఎస్ఎస్ఎంబీ 29 చిత్రాన్ని వాళ్లే స్వయంగా ప్రకటించి, పనిపై ఉన్న నిబద్ధతను చాటారని కొనియాడారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన ఉద్దేశపూర్వకంగా నిర్మాతగా విరామం తీసుకోలేదన్నారు. రాజమౌళి- మహేశ్ బాబు కాంబినేషన్ సినిమాను 15 ఏళ్ల క్రితమే ఫిక్స్ చేశాం. ఇప్పుడు వాళ్లిద్దరి క్రేజ్ మరో స్థాయిలో ఉంది. అయినా ఇచ్చిన మాటకు కట్టుబడి నాకు సినిమా

చేస్తున్నారు. నేను చెప్పకపోయినా 'దుర్గా ఆర్ట్స్ బ్యానర్'లో మూవీ తీయనున్నట్లు వాళ్లే ప్రకటించారు. అందుకు వాళ్లకి కృతజ్ఞుడిని. రాజమౌళికి హాలీవుడ్




నుంచీ ఆఫర్లు వచ్చాయి. వాటిని కాదనుకుని నా కోసం సినిమా చేస్తున్నారు. రెండు నెలల నుంచి ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. నిర్మాతలు కథా చర్చల్లో పాల్గొనరు అనే మాట ఇండస్ట్రీలో ఎక్కువ వినిపిస్తుంటుంది. అది అందరి విషయంలో నిజం కాదు. రాజమౌళి ప్రతి విషయాన్ని నిర్మాతలతో పంచుకుంటారు. పేపర్ వర్క్ చేస్తున్నప్పుడే క్లారిటీ ఉండడం మంచిదనే ఉద్దేశంతో ఏమైనా సందేహం ఉంటే చెప్పమని అడుగుతారు. చిన్న పాయింట్‌నీ కూడా ఆయన ఎంత క్షుణ్ణంగా పరిశీలిస్తారో దగ్గర ఉండి గమనించా. పాత్రకు తగ్గట్టు మహేశ్ తనని తాను మలుచు కుంటున్నారు. ఆగస్టు లేదా సెప్టెంబరులో చిత్రీకరణ ప్రారంభమవుతుంది. ఆస్కార్ విన్నింగ్ చిత్రం 'ఆర్ఆర్ఆర్' తర్వాత వస్తున్న చిత్రం కాబట్టి ఆ అంచనాలను దృష్టిలో పెట్టుకునే ప్రణాళిక చేసుకున్నాం. స్టోరీ బాగుంది. బ్జడెట్‌ని ఇంకా డిసైడ్ చేయలేదు. ప్రొడక్టుకు ఎంత అవసరమో అంత ఖర్చు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాం అని అన్నారు.


# ఈ యేడు బడా సినిమాల సందడి

### లైన్‌లో కల్కి, పుష్ప, దేవర,గేమ్ ఛేంజర్‌లు

హైదరాబాద్ మే 02 (అక్షరం న్యూస్ )

ఈ సంవత్సరం నాలుగు పెద్ద సినిమాలు విడుదల కానున్నాయి. అవి ఒక్క తెలుగులోనే కాకుండా మిగతా భాషల్లో కూడా విడుదలవుతున్నాయి. ఈ నాలుగు సినిమాల్లో రెండు సినిమాలు విడుదల తేదీలు, ప్రచారాలు అప్పుడే మొదలు పెట్టేసారు. ఇంకో రెండు సినిమాలు ఇంకా చిత్రీకరణ దశలోనే వున్నాయి, కానీ ఆ రెండు సినిమాలు కూడా ఈ సంవత్సరమే విడుదలవుతున్నాయి. ఈ నాలుగు సినిమాలకి పెట్టిన బ్జడెట్ వీటిపై వచ్చే వ్యాపారాలు సుమారు రూ. రెండువేల కోట్లకి పైగా ఉంటుందని ట్రేడ్ విశ్లేషకుల అభిప్రాయం. ఇంతకీ ఈ నాలుగు సినిమాలు ఏవంటే, ముందుగా జూన్ 27 న విడుదలవుతున్న 'కల్కి 2898 ఏడి'. ఇందులో ప్రభాస్ కథానాయకుడు కాగా, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొణె, దిశా పటాని, ఇంకా చాలామంది నటీనటులు వున్నారు. ఇది ఒక సైన్స్ ఫిక్షన్ కథ అని చెపుతున్నారు. నాగ్ అశ్విన్ దర్శకుడు కాగా, అశ్విని దత్ నిర్మాత. ఈ సినిమాకి సుమారు రూ. 600 కోట్లు బడ్జెట్ అయిందని వార్తలు వస్తున్నాయి. ఇక రెండో సినిమా 'పుష్ప 2: ది రూల్'. ఇది ఆగస్టు 15న విడుదలవుతోంది. అల్లు అర్జున్, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న ఈ సినిమాకి సుకుమార్ దర్శకుడు. ఇది 'పుష్ప: ది రైజ్' అనే సినిమాకి సీక్వెల్ గా అంటే రెండో భాగంగా వస్తోంది. ఈ సినిమాపై భారీ అంచనాలు వున్నాయి. ఈ సినిమా ఓటిటి హక్కులు నెట్ ఫ్లిక్స్ ఇప్పటికే రూ.275 కోట్లకి తీసుకుందని వార్తలు వచ్చాయి. అలాగే ఈ సినిమా హిందీ హక్కులు అనిల్ తడాని రూ. 200 కోట్లకు తీసుకున్నారని ఇంకో వార్త కూడా



వచ్చింది. ఈ సినిమా మొదటి భాగం హిందీలో సుమారు రూ.125 కోట్ల వ్యాపారం చేసింది కాబట్టి, ఇప్పుడు రెండో భాగం అంతకన్నా ఎక్కువ చేస్తుందని నమ్ముతున్నారు. మూడో సినిమా జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న 'దేవర' సినిమా. బాలీవుడ్ నటి, శ్రీదేవి బోనీ కపూర్ ల కుమార్తె జాన్వీ కపూర్ ఇందులో కథానాయిక. కొరటాల శివ దర్శకుడు. ఈ సినిమా రెండు భాగాలుగా వస్తోంది, ఇందులో మొదటి భాగం ముందుగా అనుకున్న తేదీ ప్రకారం అయితే ఈపాటికి విడుదలైపోవాలి, కానీ కొన్ని అనివార్య కారణాల వలన ఈ సినిమా విడుదల దసరా పండగ సందర్భంగా అక్టోబర్ 10 కి వాయిదా వేశారు. ఆర్ఆర్ఆర్' సినిమా తరువాత ఎన్టీఆర్ చేస్తున్న పాన్ ఇండియా సినిమా ఇదే. బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్ ఇందులో ప్రతినాయకుడి పాత్ర పోహిస్తున్నారు. ఈ సినిమా విడుదలకి ఇంకా చాలా సమయం వున్నా, ఇది ఎన్టీఆర్ కి ఒక ప్రతిష్టాత్మక చిత్రంగా వుండబోతోంది. తెలుగులో కాకుండా పాన్ ఇండియా లెవెల్లో అతని స్టామినా ఏంటో ఈ సినిమా ద్వారా నిరూపితం అవుతుంది కాబట్టి, ఈ సినిమాపై

భారీ అంచనాలున్నాయి. ఇక నాలుగో సినిమా రామ్ చరణ్, దర్శకుడు శంకర్ ల కలయికలో వస్తున్న 'గేమ్ చేంజర్'. ఈ సినిమా విడుదల తేదీ ఇంకా ప్రకటించలేదు, కానీ ఈ సంవత్సరమే విడుదలవుతుందని మాత్రం అంటున్నారు. ఈ సినిమా చిత్రీకరణ మొదలుపెట్టి రెండు సంవత్సరాలకి పైగా అవుతున్నా ఇంకా జరుగుతూనే వుంది. ఈ సినిమాలో కియారా అద్వానీ కథానాయిక, కాగా ఈ సినిమాలో అంజలి, జయరాం, ఎస్.జె.సూర్య, శ్రీకాంత్, సముద్రఖని, నవీన్ చంద్ర, సునీల్ ఇలా చాలామంది నటీనటులు వున్నారు. శంకర్ ఈ సినిమాతోపాటుగా కమల్ హాసన్ ప్రధాన పాత్ర పోషిస్తున్న 'భారతీయుడు 2' సినిమాకూడా చిత్రీకరణ చెయ్యాల్సి రావటంవలన ఈ సినిమా చిత్రీకరణలో జాప్యం జరిగింది అని అంటున్నారు. ఈ సినిమాకి నిర్మాత దిల్ రాజు, అతని నిర్మాణంలో చిత్రీకరణ కోసం చాలా ఎక్కువ సమయం తీసుకున్న సినిమా ఈ 'గేమ్ చేంజర్' మాత్రమే అని అంటున్నారు. ఈ సినిమా బ్జడెట్ సుమారు రూ.300 కోట్లు ఉండొచ్చు అని అంచనా వేస్తున్నారు. ఈ సినిమా వ్యాపారం ఇంకా ముగియలేదని, ఈ సినిమా విడుదల తేదీ ఖరారైతే అప్పుడు వ్యాపారలావాదేవీలు పూర్తవచ్చు అని అంటున్నారు. ఈ నాలుగు పెద్ద సినిమాలు ఈ సంవత్సరమే విడుదలవుతున్నాయి, ఈ సినిమాలపై వేలకోట్ల రూపాయల వ్యాపారం జరగబోతోంది. అలాగే పరిశ్రమ మనుగడ కూడా ఈ నాలుగు సినిమాలపై వుంది.



## ఉపాధి హామీ కూలీలను ఓటు అడుగుతున్న బిజెపి నాయకులు



**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ మే 2 అక్షరం న్యూస్:** మండలంలోని అశోక్ నగర్ అయోధ్య నగర్ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా 91వ బూత్ అధ్యక్షులు గోలి అరవింద్ రెడ్డి కో ఆర్డినేటర్ శ్రీరామోజు సతీష్ ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ ఇంచార్జ్ గుడిపూడి రాధాకృష్ణ, ఖానాపూర్ మండల ప్రధాన కార్యదర్శి బూడిద ముకేశ్, %బు% మోర్చా మండల అధ్యక్షులు ఈసం లక్ష్మినారాయణ

ఈ సందర్భంగా 91వ బూత్ లోని అయోధ్య నగర్ లో ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కర్ అతికించి, గౌడ కులస్థులు ఉపాధి హామీ కూలీలను కలిసి... ఉచిత రేషన్, ఉచిత కరోనా వ్యాక్సిన్ ఉపాధి హామీ కూలీలకు 300రూపాయలు అందిస్తున్న మోడీ ని మరోసారి ప్రధాని ని చేయాలనీ.. మోడీ ప్రతినిధి గా మహబూబాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న లిఆజ్మీరా సీతారామ్ నాయక్ కమలం పువ్వులి గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగినది.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),మే 2, అక్షరం న్యూస్:** విద్యార్థులు క్రీడల్లో రాణించాలని రేగడి మద్దికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయుడు రాధాస్వామి, టెన్నికాయిట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గండు కృష్ణమూర్తి అన్నారు.సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్ అథారిటీ ఆదేశాల మేరకు పి.ఈ.టి. దాసరి రమేష్ ఆధ్వర్యంలో వేసవికాల టెన్నికాయిట్ క్రీడా శిబిరమును పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధాస్వామి, టెన్నికాయిట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గండు కృష్ణమూర్తి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు, క్రీడల్లో పాల్గొని మంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలని, క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరిక ధారుఢ్యానికి దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండల ఎస్ జి ఎఫ్ కన్వీనర్ ప్రణయ్, టెన్నికాయిట్ జాతీయ క్రీడాకారుడు బలరాం,రేగడి మద్దికుంట గ్రామ పంచాయతీ సెక్రెటరీ, అల్లిపూర్ గ్రామపంచాయతీ సెక్రెటరీ లలిత, సతీష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ శ్రేణుల ఎన్నికల ప్రచారం



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మే 2, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ మున్సిపాలిటీ లోని 2వ వార్డు గుడి మిట్టపల్లిలో బి.ఆర్. ఎస్.పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల. ఈశ్వర్ కు మద్దతు గా స్థానిక బి.అర్.ఏస్.నాయకులు ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీ.ఆర్.ఎస్. ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రజలకు వివరించడం లో విఫలం కాగా కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారాల తో ప్రజలను నమ్మించారని అన్నారు. కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలను నమ్మి ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారని అన్నారు.కె.సి.ఆర్. పాలనలో ఎవరు ఊహించని విధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు అయ్యాయని, వ్యవసాయం , విద్యా, వైద్య రంగాలకు కే.సి ఆర్ పెద్ద పీట వేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక పోగా, తెలంగాణ లో కరెంట్ కోతలు మొదలయ్యాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో నాయకులు తిప్పారపు దయాకర్, కూకట్ల గోపి, సూర. శ్యామ్, అనుమాల బాబురావు, గొట్టం మహేష్, గంద మల్లికార్జున్, కనవేని సతీష్, తోట వెంకటేష్, సంజీవ్, శ్రీనివాస్, కృష్ణంరాజు,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏం గౌడ ఎలా ఉన్నారు..



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 02 అక్షరం న్యూస్:** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మార్గమధ్యలో కలిసిన కలిసిన గౌడ్ అన్నలతో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆప్యాయంగా పలకరించి గౌడ్ అన్న ఎలా ఉన్నారు అని అడిగి వాళ్ళ బాగోగులు తెచ్చుకున్నారు.. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు ఓటు వేసి భారీ మెజారిటీ గెలిపించాలని కోరారు..

## నేడు హుజూర్నగర్‌లో జరిగే సిపిఐ సమావేశాన్ని జయప్రదం చేయండి...

**- సిపిఐ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



**సూర్యాపేట/ నేరేడుచర్ల/మే 02/ (అక్షరం న్యూస్):** నేడు హుజూర్నగర్ లోని కౌండిన్య ఫంక్షన్ హాల్ లో జరిగే హుజూర్నగర్ కోదాడ మిర్యాలగూడ నియోజకవర్గస్థాయిలోని అన్ని మండలాల కౌన్సిల్ సభ్యులకు గురువారం సమావేశం జరగనున్నదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు. ఈ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి పార్లమెంటు అభ్యర్థి రఘువీర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, సూర్యాపేట జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు హాజరవుతున్నారని ఆయన తెలిపారు...

# కేంద్ర బలగాల అధికారులతో బ్రీఫింగ్ సెషన్ నిర్వహణ




**పెద్దపల్లి ప్రతినిధి మే 2 అక్షరం న్యూస్:** రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ , రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) బ్రీఫింగ్ సెషన్ సమావేశాన్ని నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన అన్ని విధుల్లో కేంద్ర బలగాలు రామగుండం కమిషనరేట్ పోలీసులతో కలిసి ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఎన్నికల తరువాత, స్ట్రాంగ్ రూమ్ ల వద్ద, కౌంటింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగా, ఓటర్ల కు భయాందోళనలకు అవకాశం లేకుండా తమ ఓటు హక్కు ను స్వేచ్ఛ గా వేయడం లో భరోసా కల్పించడం లో భాగంగా ఫ్లాగా మార్చ్, రూట్ మార్చ్, బందోబస్త్ లు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఎన్నికల రోజు, ఎన్నికల తరువాత బందోబస్త్ విధులు నిర్వర్తించాలని, ఎన్నికల రోజు పోలింగ్ స్టేషన్‌లు, క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో స్టాటిక్ బందోబస్త్ మరియు మిగతా ఫోర్స్ రూట్ బందోబస్త్ మరియు అత్యవసర పరిస్థితి సమయం లో విధులు నిర్వహించడం జరుగుతుంది అన్నారు., ఎస్ ఎస్ టి టీమ్స్ డ్యూటీ లు, ఏరియాలో ఏరియా డామినేషన్, కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్స్, విధుల గురించి వారికి వివరించారు మరియు కీలకమైన పాయింట్‌ల వద్ద సెంట్రల్ ఫోర్స్ సిబ్బందిని ఉంచడం జరుగుతుంది అన్నారు. కేంద్ర బలగల ఉండడానికి సరైన వసతి ఏర్పాట్లు చేయాలని, వారితో కలిసి పనిచేయాలని ఏసీపీలను ఆదేశించారు. చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వర్తించే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలి అని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల భద్రతలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ కు ఐదు అందులో రెండు సిఆర్పిఎఫ్ మూడు బి ఎస్ పికంపెనీ బలగాలు రాగా అందులో మొత్తం అధికారులు, సిబ్బంది 443 రావడం జరిగింది. ఈ సమావేశం లో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., మంచిర్యాల డీసీపీ అశోక్ కుమార్ ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు,%జ్రాఖీ% అడిషనల్ కమాండెంట్ %ూ. ఖ% పాండే,పరమానంద్ యాదవ్, %దీూఖీ% అసిస్టెంట్ కమాండెంట్లు డేవిడ్ లాల్ తనసిమ్మ, భరత్ సింగ్, స్వరూప్ సమంత, డిప్యూటీ కమాండెంట్లు రతన్ లాల్,, నరేష్ %ఖతీ% షేరన్, ఏసీపీ లు పెద్దపల్లి జి. కృష్ణ,గోదావరిఖని ఏసీపీ రమేష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సురేంద్ర, మంచిర్యాల ఇన్స్పెక్టర్ బన్సీలాల్, బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలొద్దీన్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కష్టపడండి



**- మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు**



**నల్గొండ/ అడవిదేవులపల్లి/ మే 2 / అక్షరం టౌన్ న్యూస్ :** అడవిదేవులపల్లి మండల కేంద్రం నందు గురువారం నాడుముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశంలో మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ మరియు మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పాల్గొన్నారు

ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు, కాంగ్రెస్ పార్టీ అమలుకాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసింది, క్వింటాలుకు అదనంగా 500 రూపాయల బోనస్ ఊసే లేధు అని, రైతు బంధు ఏం అయ్యింది అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నీళ్ళు లేక పంట పొలాలు ఏ%శీ%డిపోతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుంది అని ధ్వజమెత్తారు, 'కొంతమంది నాయకులు వారి స్వార్థం కోసమే పార్టీ మారారు అని, కార్యకర్తలు ఎవరు అధైర్య పడొద్దు, నల్లగొండ జిల్లా పార్లమెంటు అభ్యర్థి కంచర్ల క్రిష్ణా రెడ్డి గారి గెలుపు కొరకు ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలి అని, పార్టీ కోసం కష్టపడేవారికితగిన ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు

అనంతరం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి కృష్ణా రెడ్డి గారిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు

ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కుర్ర సేవ్య నాయక్, ఎంపీపీ ధనవత్ బాలాజీ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను నాయక్, కొ ఆప్షన్ బాబ్జాని, ఎంపిటిసి పేర్ల లింగయ్య, మాజీ సర్పంచ్ కొత్త మర్రెడ్డి, మెగావత్ చందు నాయక్, కుర్ర భీమా నాయక్, పకీర, రామ్ కోటి, సింగన్న, కొండల్, లాల్ సింగ్, రమేష్, వెంకట చారీ, అన్నీ గ్రామాల అద్యక్ష %ు% కార్యదర్శులు పాల్గొన్నారు

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు, సత్కారం



**సూర్యాపేట/ నేరేడుచర్ల/మే 02 (అక్షరం న్యూస్):** నేరేడుచర్ల మండల పరిధి జడ్పీ హైస్కూల్ల నందు ఎస్ ఎస్ సి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండల స్థాయి ప్రథమ , ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులు పాఠశాల స్థాయి ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు నేరేడుచర్ల లయన్స్ క్లబ్ క్లబ్ సభ్యులు దాతల సహకారంతో నగదు ప్రోత్సాహకాలు అందించి ఘనంగా సత్కరించింది మెరుగైన ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలకు శు భాకాంక్షలు అందించి విద్యార్థిని విద్యార్థులు 9.7 జి పి ఎ ఉదయశ్రీ (పెంచికల్ దిన్న) స్వప్న (దిర్శించర్ల) 9.2 కావ్య (దిర్శించర్ల) జస్వంత్ (పెంచికల్ దిన) హారిక హిందూ సోమవరం) 9.0 అనిత (నేరేడుచర్ల) వర్ష (దాచారం) 8.7 ఎస్.కె సైదాబీ (నేరేడుచర్ల) భరత్ (మేడారం) 8.3 శివ కుమార్ వైష్ణవి చింతకుంట్ల) త్రివేణి (మేడారం) మహేశ్వరి (దాచారం) ఆనంద్ (చింతకుంట్ల) లను ఘనంగా సత్కరించారు కార్యక్రమానికి దాతలుగా కొణతం సత్యనారాయణ రెడ్డి 3000 క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు 3000 ఉపాధ్యక్షుడు రాచకొండ శ్రీనివాసరావు 3000 గుండా సత్యనారాయణ శాలువాలు బండవత్ సైదులు నాయక్ కుక్కడప్పు సైదులు తోట శ్రీనివాస్ 2000 చొప్పున రాచకొండ అంజయ్య ఎడవల్లి కృష్ణయ్య జానయ్య ఒక వెయ్యి చొప్పున మిగతా క్లబ్ ద్వారా సమీకరించి మొత్తం 30,000 వెచ్చించి ఇట్టి కార్యక్రమం నిర్వహించారు క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ నేరేడుచర్ల హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు బట్టు మధు ముఖ్య వక్తగా మాట్లాడుతూ ఉత్తమ ఫలితాల సాధనలో ప్రభుత్వ పాఠశాలలు ముందంజలో ఉన్నాయని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు సాధిస్తున్నాయని ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులు ముందు భవిష్యత్తులో చదువుల్లో రాణిస్తూ ఉన్నత స్థానాల్లో నిలవాలని కోరారు క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ క్లబ్ సభ్యులు దాతల సహకారంతో చదువుల్లో రాణించే విద్యార్థులకు మరిన్ని ప్రోత్సాహకాలు క్లబ్ ద్వారా అందిస్తామని పేద విద్యార్థుల చదువులకు దాతల సహకారం తప్పనిసరిగా ఉంటుందన్నారు సీనియర్ క్లబ్ సభ్యులు దాత కొణతం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మెరుగైన ఫలితాల సాధనలో ప్రభుత్వ పాఠశాలలు ముందంజలోఉండడం అభినందనీయమన్నారు చదువులకు పేదరికం అడ్డుకాకూడదు అని లయన్స్ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహిస్తుందని వారి సేవలు వెలకట్టలేనివని, దాతల సహకారం సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ప్రతిభతో భవిష్యత్తు లక్ష్యాలు చేరుకొని వారి కుటుంబాలకు బాసటగా నిలవాలని కోరారు కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాసరావు కర్రీ సూర్యనారాయణ రెడ్డి గుండా సత్యనారాయణ కార్యదర్శి జిలకర రామస్వామి పూర్వ అధ్యక్షులు సుంకరి క్రాంతి కుమార్ కందిబండ శ్రీనివాస రావు సభ్యులు ఎం సైదులు ఎస్.కె యూసఫ్ చిత్రం విశ్వనాథ్ ఉపాధ్యాయులు రాఘవరెడ్డి రషీద్ ఖాన్ వి శ్రీనివాసరావు బాలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ న్యాయవాదికి ఆత్మీయ సన్మానం.....



**జ్యోతి నగర్ మే 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ..ప్రముఖ న్యాయవాది మహిళా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్పర్సన్ గడమల్ల వరలక్ష్మి బార్ అసోసియేషన్ ఎన్నికల్లో జూనియర్ ఎగ్జిక్యూటివ్ గా విజయంసాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని ఎం డి హెచ్ డబ్ల్యు ఎస్ ఆశ్రమంలోని నిర్వాహకులు పోచంపల్లి రాజన్న ఆధ్వర్యంలో దళితరత్న డాక్టర్ దేవి లక్ష్మీ నరసయ్య అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాల మహానాడు ఆఫ్ ఇండియా పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ పేద బలహీన వర్గాల ప్రజలకు ముఖ్యంగా మహిళలకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని మీ వంతుగా అతి తక్కువ ఫీజులతో పేదవారికి సహకరిస్తున్నారని సేవా దృక్పథంతో న్యాయవాద వృత్తిలో రాణించి ఇంకా మంచి పేరు రావాలని అన్నారు. గోదావరిఖని బార్ అసోసియేషన్ జూనియర్ ఎగ్జిక్యూటివ్ గా ఎన్నికైన గడమల్ల వరలక్ష్మి మాట్లాడుతూ నాకు సన్మానం చేసి అభినందనలు తెలిపిన ఆశ్రమ నిర్వాహకులు పోచంపల్లి రాజన్న .సామాజిక స్వచ్ఛంద సేవకులు డాక్టర్ దేవి లక్ష్మీ నరసయ్యకు నా వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందని పేదవారికి సహాయం చేస్తానని ఈ సందర్భంగా మాట ఇస్తూ వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు.

## రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ని ఘనంగా సన్మానించిన రామగుండం ఎల్ఐసి ఆఫీస్ బృందం



**జ్యోతి నగర్ మే 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డ వంశీని గెలిపించాలని కోరుతూ రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గురువారం రామగుండం ఎల్ఐసి కార్యాలయంలో ప్రచారం చేశారు. ఆఫీసు సిబ్బందిని కలిసి ఓట్లు అడిగారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎల్ఐసి ని ప్రైవేట్ కాకుండా చూస్తామని అన్నారు. ఎల్ఐసి సిబ్బంది ఏజెంట్లు మద్దతు ఇవ్వాలని కోరారు. రామగుండం ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ నందిగాం శ్రీనివాస్ రావు, ఏబీఎం నాగేంద్ర కుమార్, ఏవో శ్రీనివాస్ వారి ఆధ్వర్యంలో ఎల్ఐసి ఏజెంట్లు అందరూ కలిసి మక్కాన్ సింగ్ను సన్మానించారు.

## బీఆర్ఎస్ నాయకులపై దాడులు చేస్తే సాహించేది లేదు

**-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**
**-బీఆర్ఎస్ నేత శంకర్ గౌడ్ ను పరామర్శ**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 02 అక్షరం న్యూస్:** బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై దాడులకు పూనుకుంటే సహించేది లేదని మాజీ మంత్రి పెద్దపల్లి బీ ఆర్ ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ హెచ్చరించారు. గురువారం మండలం లోని బేగంపేట తాజా మాజీ సర్పంచ్ బుర్ర పద్మ భర్త బీఆర్ఎస్ నాయకుడు బుర్ర శంకర్ గౌడ్ పై కొందరు దాడి చేయగా ఆయన నివాసనికి వెళ్లి వారు పరామర్శించారు. దాడి వివరాలు తో పాటు ఆరోగ్య పరిస్థితి పై అడిగి తెల్సుకున్నారు. మంథని లో మళ్ళీ అరాచకాలు మొదలైనవని ఇక్కడ ఉన్న మంత్రి శ్రీధర్ బాబు 70ఎం ఎం సినిమా చూపిస్తానని రెచ్చగొట్టే వాక్యాలు చేస్తుండడం మూలంగా నే తమ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పై నాయకులు పై దాడులకు ఆజ్యం పోయడం తోనే బేగంపేట సర్పంచ్ భర్త బుర్ర శంకర్ గౌడ్ పై ఇక్కడ ఆ పార్టీ కి చెందిన అరాచక వ్యాధులా దాడి కి కారణమన్నారు. దాడి జరిగిందని పోలీస్ లకు ఫిర్యాదు చేసిన పట్టింపు కరువైందాన్నారు. పోలీసులు పరదర్శకంగా వ్యవరించి భాదితులకు చట్ట పరంగా న్యాయం చేయాలన్నారు.ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శెంకసి రవీందర్, ఏఎంసీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్,నాయకులు కుమార్ యాదవ్, కాపురబోయిన భాస్కర్, అసం తిరుపతి, దామేరా శ్రీనివాస్, రాచకొండ లక్ష్మణ్, మారగోని కుమారస్వామి ఉన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా అధికార ప్రతినిధి: తక్కల్లపల్లి



**వరంగల్ జిల్లా /ఖానాపురం మండలం/ మే 2 అక్షరంన్యూస్:** మండలంలోని బుధరావు పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ కమిటీ యూత్ ఉపాధ్యక్షుడు సులేమన్ ఇటీవల ఆక్సిడెంట్ లో మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులని పరామర్శించిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కలపెల్లి రవీందర్ రావులి ఈ కార్యక్రమంలో లికాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ మండల్ ప్రధాన కార్యదర్శి పొడుపుగంటిమధు సుధన్ రావు యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్ బుధరావు పేట ఎంపీటీసీ 1 బిక్కి లింగమ్మ మురళి గ్రామ పార్టీ అధ్యక్షుడు %ంఎ% లాల్ సాహెబ్ బుధరావుపేట కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ అధ్యక్షుడు పల్స రమేష్ సీనియర్ నాయకులు ఖాదర్ పాషా, లింగిడి వెంకటేశ్వర్లు,యాకూబ్,నర్సయ్య, నాగేశ్వరరావు, రామారావు, షరీఫ్, కమురుద్దీన్, సులేమన్, వెంకటేష్, అనుబంధ సంఘాల నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చలో చలో పేరు ఉన్న నాయకులు..

**- ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి, రాజ్ ఠాకూర్ కు సింగరేణి చరిత్ర ఏం తెలుసు.**
**- సింగరేణి కార్మికుల కోసం ఏం పోరాటాలు చేశారో చర్చకు సిద్ధమా.**
**- ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ మాట్లాడితే ప్రజలు నవ్వుకుంటున్నారు.**
**- మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్**



**గోదావరిఖని పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస:** చలో చలో పేరు ఉన్న నాయకులు వివేక్ వెంకటస్వామి అని కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్రకు వస్తున్న విశేష ఆదరణ చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ కుట్రపూరితంగా ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేసిందని బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా గోదావరిఖని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తో కలసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్రను మాత్రమే ఆపగలుగుతారు కానీ ప్రజల్లో మీపై ఉన్న వ్యతిరేకతను ఎలా ఆపుతారని ప్రశ్నించారు. కేసీఆర్ బస్సు యాత్రను అడ్డుకోవడానికి చేసిన చర్యను ఆయన తీవ్రంగా ఖండించారు. చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నారని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు వివేక్ వెంకటస్వామి చేసింది ఏమీ లేదన్నారు.మీకు ఉన్నది చలో చలో పేరు మాత్రమే అని మక్కాన్ సింగ్ లాంటి వారు మాట్లాడితే ప్రజలు నవ్వుకుంటున్నారని విమర్శించారు. అసలు వివేక్ కు రాజ్ ఠాగూర్ కు సింగరేణి చరిత్ర తెలుసా అని ప్రశ్నించారు. సినిమా మాదిరిగా డైలాగ్స్ కొడుతున్నారని పేర్కొన్నారు. గాలి మాటలు మాట్లాడి కార్మికులను ప్రజలను తప్పుదోవ పట్టిస్తే నమ్మే పరిస్థితిలో ఎవరూ లేరని తెలిపారు. కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదే అని అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే కార్పొరేట్ నాయకులకు ప్రజా సమస్యలు ఎలా తెలుస్తాయని అన్నారు. సింగరేణి కార్మికుల కోసం ప్రజా సమస్యలపై కొట్లాడి జైలుకు వెళ్లిన చరిత్ర నాది అని, పార్టీలు మారే చరిత్ర మీది అని ఎద్దేవ చేశారు. ఒకే ఇంట్లో మూడు రిజర్వేషన్లు ఎలా వాడుకుంటారని ప్రశ్నించారు. సింగరేణి కార్మికుల కోసం ఎన్నో పోరాటాలు చేసి నిరాహార దీక్షలు చేసి జైలుకు వెళ్లానని కార్మికుల కోసం మీరు ఏం పోరాటాలు చేశారో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో చర్చకు సిద్ధమ అని ప్రశ్నించారు. నాపై ఆరోపణలు చేస్తే సూర్యుడిపై ఉమ్మివేసినట్లే అన్నారు. అసలు కరోనా సమయంలో వివేక్ వెంకటస్వామి ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. సింగరేణి కార్మికుల కోసం ఉద్యమం చేసి ఇన్కమ్ టాక్స్ వేజ్ బోర్డు తదితర వాటిని అమలు చేశామన్నారు.

గత ప్రభుత్వాలయంలో పోగొట్టిన సింగరేణి డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించి ఎంతోమంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత కేసిఆర్ గారి పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల కోసం మీరు ఏం పోరాటాలు చేశారో.. నేను ఏం పోరాటాలు చేశాను గోదావరిఖని చౌరస్తాలో చర్చకు సిద్ధమ అని సవాల్ విసిరారు. మీ తండ్రి కేంద్ర మంత్రిగా పనిచేసినప్పుడు అంతర్గం సిమ్మింగ్ మిల్లును ఎందుకు ప్రారంభించ లేక పోయారన్నారు. కష్టంతో కూడుకున్నవాళ్లే సింగరేణి ఉద్యోగం చేస్తారన్నారు. అసలు కష్టమంటే ఏంటో వివేక్, రాజ్ ఠాకూర్ కు తెలుసా అని ప్రశ్నించారు. సింగరేణి కార్మికులకు 5వ వేజ్ బోర్డును అమలు చేయాలని 6 రోజులు సింగరేణి జిఎం ఆఫీస్ ముందు నిరాహారదీక్ష చేపట్టానన్నారు. తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికుల పాత్ర ఎంతో కీలకమని వారికి ఉద్యమ సమయంలో వేతనాలు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ దే అని అన్నారు. గతంలో లాభాల వాట 18 శాతం ఉంటే దానిని 30% పెంచామన్నారు.

సింగరేణి కార్మికుల కోసం ఉచిత కరెంటుతో పాటు మహిళలకు ఉద్యోగ అవకాశాలను సింగరేణిలో కల్పించామన్నారు. దీంతోపాటు కాంట్రాక్ట్ కార్మికుల ఉద్యోగ భద్రత, జీత భత్యాలు తదితర సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. ప్రజలకు నువ్వు చేసింది ఏంటో చెప్తావా అని వివేక్ ను ప్రశ్నించారు. పెద్దపల్లి నుండి కేంద్ర మంత్రిగా ఎదిగిన మీ తండ్రి ఇక్కడ ఎందుకు ఫ్యాక్టరీలు పెట్టి నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదన్నారు. చివరకు మీ తండ్రికి ఇష్టం లేని పార్టీలో కూడా చేరి తప్పులకు పాల్పడుతున్నావని విమర్శించారు. ఈ నెల 3వ రాత్రి 8 గంటలకు గోదావరిఖని చౌరస్తాలో జరిగే కేసీఆర్ రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# మోడీతోనే దేశ అభివృద్ధి...



**- కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీ లు మంథని ప్రాంతనికి చేసిన అభివృద్ధి శూన్యం....**
**- బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్**
**-కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర స్థాయిలో వ్యతిరేకత ఎదురవుతోంది...**
**-పెద్దపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు.చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 02 అక్షరం న్యూస్:** మోడీ తోనే దేశ అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీ లను ప్రజలు నమ్మి మోసపోవద్దని పెద్దపల్లి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా గురువారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో బిజెపి టౌన్ ప్రెసిడెంట్ తీగల శ్రీధర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే బీజేపీ ఓటు వేసి గెలిపించాలన్నారు. నేను ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన అనుభవంతో ఈ ప్రాంత సమస్యలపై అవగాహన ఉంది కాబట్టి ఈ నియోజకవర్గ అభివృద్ధికి తోటి పడతానని అన్నారు..ఈ రోజు తెలంగాణ రాష్ట్రములో అధికార పార్టీ నాయకులు చెప్పుకున్నటువంటి రేషన్ బియ్యం మోడీ బీజేపీ పార్టీ ఇచ్చినయే... భారతదేశంలో నరేంద్ర మోడీ నేతృత్వంలో సస్యాశ్యామలంగా, బార్డర్ దగ్గర ప్రశాంతమైన, శాంతియుతమైన వాతావరణాన్ని కల్పించిన మోడీ ని మళ్ళీ గెలిపించుకునే బాధ్యత మన అందరికి అన్నారు.500 సంవత్సరాల కల శ్రీ అయోధ్య శ్రీ రాములవారి అయోధ్య ఆలయ నిర్మాణం చేసింది బీజేపీ పార్టీ నరేంద్ర మోడీ నే కరోన కష్ట కాలంలో ప్రపంచమే తలకిందులు అవుతున్న సమయంలో నరేంద్ర మోడీ దేశాన్నే ఆదర్శంగా కరోనా టీకాలు ఇప్పించి భారతదేశ ప్రజలనే కాకుండా ప్రపంచ దేశాలకు ఉచితంగా టీకాలు పంపిణి చేసిన ఘనత ఇయ్యాల నరేంద్ర మోడీ దక్కుతుంది అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అంతటా రింగ్ రోడ్డుకు, నేషనల్ హైవే లు, వేలాది కోట్ల రూపాయలలో రైల్వే స్టేషన్ లో పునరుద్ధరీకరణ ఇలా చెప్పుకుంటే పోతే వందలాది పనులు చేసిన మోడీ ని మరొక్క సారి గెలిపించాలి.కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర స్థాయిలో వ్యతిరేకత ఎదురవుతోంది అని పెద్దపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు.చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు..పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ పార్టీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ని మంథని నియోజకవర్గం నుండి భారీ మెజారిటీ ఇచ్చి గెలిపించాలని కోరారు. బీజేపీ పార్టీ కార్యకర్తను కొనే దమ్ము, దైర్యం ఇయ్యాల భారతదేశంలో ఏ రాజకీయ పార్టీకి లేదన్న చల్ల నారాయణరెడ్డి అన్నారు ఇవ్వాళా భారతదేశం ప్రపంచంలో అగ్రగామిగా మోడీ నిలుపుతారు.

రానున్న రోజుల్లో మంథని నియోజకవర్గంలో, తెలంగాణ రాష్ట్రములో బీజేపీ జెండా పాతడం ఖాయం. మంథని నియోజకవర్గంలో 30సంవత్సరాల నుండి ఏలుతున్న దుద్ధిల్లా శ్రీధర్ బాబు కుటుంబం మన ప్రజలకు చేసింది ఎం లేదు.ప్రజలను మభ్యపెట్టి రాజకీయం చేస్తుందిఅన్నారు..ఈ కార్యక్రమంలో రామగిరి మండల బిజెపి నాయకులు గోవర్ధనగిరి ధీర కృష్ణ , తొట్ల రాజు, కొండు లక్ష్మణ్, రాజేష్ బిఎంఎస్ నాయకులు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి



**- ముల్కనూర్ పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్**
**- ఓటు హక్కు ప్రాముఖ్యత పై స్వీప్ అవగాహన కార్యక్రమం**

**హనుమకొండ/భీమదేవరపల్లి/మే 02 (అక్షరం న్యూస్):** ప్రతి ఒక్కరూ ఓటు హక్కును తప్పని సరిగా వినియోగించుకోవాలని ముల్కనూర్ పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణ చందర్ అన్నారు. మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం ఓటు పై అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పౌరులు, ఓటర్లకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించడంతో పాటు ఎన్నికల ప్రక్రియలలో భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి స్వీప్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును తప్పని సరిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఎలాంటి సమస్యలు లేకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా ఎన్నికల ప్రక్రియ జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రాజశేఖర్, ఆరోగ్య విస్తారణాధికారి రాజేశ్వర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళా సంఘాల సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బిజెపిలకు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తాం

**- అన్ని వర్గాలను సమానంగా చూసే కొప్పుల ఈశ్వర్ కే మద్దతు**
**-రాష్ట్ర ప్లానింగ్ కమిటీ చైర్మన్ దళిత సంఘాల ఐక్యవేదిక కంసాల శ్రీనివాస్**



**పెద్దపల్లి టౌన్ మార్చి 02 అక్షరం న్యూస్ :** తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముల్కల గంగారం అధ్యక్షతన దళిత సంఘాల ఐక్యవేదిక సమావేశం నిర్వహించడం జరిగింది ఈసమావేశంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మాల మహానాడు మాదిగ దండోరా నేతకాని సంఘాల ప్రతినిధులు హాజరై పలు అంశాల పట్ల చర్చించి కీలకమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్లానింగ్ కమిటీ చైర్మన్ తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ హాజరై అందర్నీ ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణలో అత్యధికంగా ఉన్న మాదిగ జాతికి ఎంపి టికెట్ సీఎం రేవంత్ రెడ్డి ఇవ్వకుండా మాదిగ జాతిని అవమానపరిచి ఆనగదొక్కే ప్రయత్నం చేశారని ప్రస్తుతం ఈ ఎన్నికలు మాదిగ జాతి ఆత్మగౌరవానికి మరియు కాంగ్రెస్ పార్టీకి యుద్ధంగా అలాగే భారత రాజ్యాంగానికి బిజెపి పార్టీకి మధ్య యుద్ధంగా సమస్త దళితులు భావిస్తున్నారని తెలిపారు చట్టసభలల్లో మాదిగలను అడుగు పెట్టకుండా చేసి మాదిగలకు నామినేటెడ్ పదవులు ఇస్తాను అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం ఆ పార్టీలో ఉన్న మాదిగలకు నచ్చుతుందేమో కానీ ఏ మాదిగ బిడ్డకు అది సంతృప్తిని ఇవ్వదని కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పేందుకు మాదిగలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి కావాలని రేవంత్ రెడ్డిని అడగగా మీ సామాజిక వర్గానికి చెందిన బట్టి విక్రమార్క ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారని మంత్రి పదవి ఇవ్వడం వీలు కాదనీ అంటే 500 కోట్ల రూపాయల పార్టీ ఫండ్ ఇచ్చి కొడుకుకు ఎంపీ టికెట్ కొన్నాడని ఆరోపించారు వివేక్ కుమారుడు వంశీకి ఇప్పుడే ఏం వయసు అయిపోలేదని అయినా కూడా కొడుకును రాజకీయ నాయకుడిని చేయాలన్న తాపత్రయం ఉంది కానీ పెద్దపల్లి నియోజకవర్గంలో ఉన్న దళితులకు ఏమైనా చేయాలని ఆలోచన మాత్రం లేదని అన్నారు తరతరాలుగా పెద్దపల్లి దళిత జాతి ఓట్లతో గెలుస్తున్న వివేక్ వెంకటస్వామి కుటుంబం ఇప్పటికీ కూడా ఈ జాతికి చేసింది శూన్యం అని అన్నారు వారి ఆస్తులు కాపాడుకోవడానికి మాత్రమే పార్టీలు మారుకుంటూ కేవలం డబ్బులతో రాజకీయం నడిపే కుటుంబం వివేక్ వెంకటస్వామి కుటుంబం అని తెలిపారు బిజెపి వస్తే రిజర్వేషన్లు ఎత్తివేయాలని బిజెపి కుట్ర చేస్తున్నదని 370 పార్లమెంటు సీట్లు బిజెపి సాధిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని రిజర్వేషన్లను తొలగిస్తామని బిజెపి పార్టీ మోడీ అమిత్ షా చెప్తున్నారని ప్రభుత్వ సెక్టార్లను బలహీనం చేస్తూ ప్రైవేటీకరణ చేస్తు మెల్లమెల్లగా రిజర్వేషన్ల స్ఫూర్తికి విరుద్ధంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తాన్నది అని అన్నారు భారత రాజ్యాంగాన్ని దళితుడైన అంబేద్కర్ రాయడాన్ని జీర్ణించుకోలేని బీజేపీ నాయకత్వం ఆ రాజ్యాంగాన్ని సమూలంగా మార్చాలని చూస్తున్నదని తెలిపారు మోదీ మందకృష్ణ మాదిగలు ఇద్దరు కలిసి మాదిగ జాతిని మోసం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు మందకృష్ణ మాదిగ పెట్టిన మీటింగ్ కు స్వయాన భారత ప్రధాని మోడీ హాజరై వర్గీకరణ పట్ల సానుకూలంగా మాట్లాడడంతో మాదిగ జాతి అంతా కూడా వర్గీకరణ అవుతుందని భావించారు కానీ వీరిద్దరూ కలిసి ఈ ఎన్నికలలో మాదిగల ఓట్లు రాబట్టుకోవాలని ఒక కుట్రతోనే ఆ మీటింగ్ ఆ డ్రామా నడిపారని అర్థమవుతున్నది అని అన్నారు మందకృష్ణ మాదిగ మీటింగ్ తదుపరి కూడా పార్లమెంటు సమావేశం జరిగాయని మోదీకి మాదిగల వర్గీకరణ పట్ల చిత్తశుద్ధి ఉంటే ఆ పార్లమెంటు సమావేశాలలో వర్గీకరణ బిల్లును పెట్టేవాడని కానీ కాలయాపన చేయడానికి మాత్రమే ఒక కమీషన్ వేశారని ఈ డ్రామాలను మాదిగ జాతి తిప్పి కొడుతుందని ఎలక్షన్లలో తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు సిఏఏ లాంటి వివాదాస్పద బిల్లులను మాత్రం వెంటనే పార్లమెంట్లో ఆమోదించిన మోది ఈ వర్గీకరణను మాత్రం పక్కన పెట్టేసారని ఆరోపించారు ఈ రెండు పార్టీలకు తగిన గుణపాఠం చెప్పే విధంగా జాతి ప్రజలందరూ కూడా పనిచేయాలని కోరారు అన్ని వర్గాలను సమానంగా చూస్తూ పక్షపాత వైఖరి చూపని సామాన్య నాయకుడు కొప్పుల ఈశ్వర్ కి సంపూర్ణ మద్దతు ఈ దళిత సంఘాల ఐక్యవేదిక ద్వారా ప్రకటిస్తున్నామని తెలిపారు నేతకాని సంఘం అధికార ప్రతినిధి గోల్ల రాజమల్లు మాట్లాడుతూ ఈ పెద్దపల్లి పార్లమెంటు స్థానాన్ని వివేక్ వెంకటస్వామి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాసి ఇచ్చిందా అని ప్రశ్నించినారు కనీసం కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం లేని వంశీకి టికెట్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు ఇక్కడి ఓట్లతో గెలిచి మరెక్కడో పరిశ్రమలు వ్యాపారాలు చేస్తూ అక్కడి ప్రజలకు ఉద్యోగాలు కల్పిస్తున్న వివేక్ వెంకటస్వామి కుమారుడు తన వ్యాపారం ఎక్కడ చేస్తున్నాడో అక్కడ పోటీ చేయాలని పెద్దపల్లిలో పోటీ చేసే అర్హత వారికి లేదని అన్నారు తమ నేతకాని సంఘం మద్దతును కొప్పుల ఈశ్వర్ కే సంపూర్ణంగా అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో అక్కపాక సంపత్ కుమార్ మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు మంథని లక్ష్మణ్ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల లింగయ్య సీనియర్ దళిత నాయకులు వేల్పుల గట్టయ్య సీనియర్ దళిత నాయకులు ఆవునూరు శ్రీకాంత్ మాదిగ జేఏసీ నాయకులు కొప్పుల సురేష్ మాల మహానాడు నాయకులు దుర్గం రవీందర్ సుద్దాల అరవింద్ బుచ్చి లింగం మాజీ సర్పంచ్ లతోపాటు అధిక సంఖ్యలో దళిత ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థికి ఎంఐఎం మద్దతు



**.పెద్దపల్లి టౌన్ మే 02 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఎంఐఎం పార్టీ మద్దతు తెలిపింది. గురువారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎంఐఎం పార్టీ నాయకులతో కలిసి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని కలిశారు తమ అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో ఎంఐఎం పార్టీ క్యాడర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తుందన్నారు చెన్నూరు మంచిర్యాల బెల్లంపల్లి రామగుండం పెద్దపల్లి నియోజకవర్గాల్లోని ఎంఐఎం పార్టీ క్యాడర్ ను కలుపుకొని పనిచేయాలని నిర్ణయం జరిగినట్లు చెప్పారు అనంతరం రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుతో సైతం ఈ అంశంపై ఫోన్లో మాట్లాడినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు ఇమ్రాన్ అడ్వకేట్ ముఖీమ్ ఇమ్రాన్ కలీం నసీర్ ఖాలీద్ జాకీర్ నాయబ్ షాకిర్ అఫ్ఘాన్ శబర్ అలీ అఫ్జల్ తదితరులు ఉన్నారు

## ఆర్.ఆర్.ఆర్‌కు ఓటేస్తే రాహుల్ గాంధీకి ఓటేసినట్టే



**- సుజాతనగర్ మండలంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ఎన్నికల ప్రచారం**

**భద్రాద్రి జిల్లా / సుజాతనగర్/ మే.02/ అక్షరం న్యూస్:** ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి గెలుపు కోసం టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం ప్రాజెక్టు, జామ్లా తండా, బేతంపుడి, కోయగూడెం ప్రాంతాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో ఆయన మాట్లాడుతు ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణకు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ కలిసి కాంగ్రెస్ ని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గత పది సంవత్సరాలుగా బీజేపీ పాలనలో అసమానతలు తీవ్రంగా పెరిగిపోయాయని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వ్యవసాయ బడ్జెట్ ను 30 శాతం, వ్యవసాయ సబ్సిడీలను 43 శాతం తగ్గించిందని అన్నారు. ప్రజల నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు కూడా విపరీతంగా పెంచడంతో సామాన్య మానవులు జీవనం సాగించలేని పరిస్థితికి తీసుకుని వచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం మాత్రం జీఎస్టీ ద్వారా 38 లక్షల కోట్లు అదనపు ఆదాయాన్ని



ఖజానాలో నింపుకున్నట్లు వివరించారు. పెట్రోల్, డీజిల్ ధరల పన్నుల రూపంలో 16 లక్షల కోట్లు అదనంగా వసూలు చేశారని అన్నారు. కాంగ్రెస్ న్యాయం చేసేందుకు కట్టుబడి ఉందని, అందుకోసం ఖమ్మం పార్లమెంట్ బరిలో ఉన్న రఘురాంరెడ్డి కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుజాత నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపుడి రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోనేరు. చిన్ని,భాగం.మోహన్ రావు,తోటదేవి ప్రసన్న,డాక్టర్ శంకర్ నాయక్, నాగేంద్ర త్రివేది, మండే వీర హనుమంతరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ అభిద్, తేజావత్ శ్రీనివాస్,ఐ. ఎన్. టియుసి నాయకులు త్యాగరాజన్, ఆల్బర్ట్, స్థానిక నాయకులు, కార్యకర్తలు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రామగిరి కిల్లాని పెద్ద పర్యట కేంద్రంగా తీర్చిదిద్దుతా



**- ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**
**అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ సమస్య తీరుస్తా**
**- ఉపాధి కూలీ పని దినాలు కూలి రెట్టింపు చేస్తాం**
**- పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ**

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మే 02 అక్షరం న్యూస్:** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామం రామగిరి ఖిల్లాను పెద్ద పర్యాటక కేంద్రంగా చేస్తామని ఎన్నికల కోడ్ రాకముందే ప్రతిపాదనలు పంపామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో రామగిరిఖిల్లా సమీపంలో ఉపాధిహామీ కూలీలతో ముఖాముఖి కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి వంశీకృష్ణతో కలసి ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఉపాధి హామీ పనిదినాల పెంపుతో పాటు వేతనాల పెంపుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని వారికి మొదటి దఫాలో ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఏమైనా సమస్యల ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. మళ్లీ తిరిగి సంతోషవంతమైన ఇంద్రమ్మ రాజ్యం రావాలంటే మే 13వ తేదీన హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

-పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకం కింద నిధులు తగ్గించాడు తప్ప కనీసం పని దినాలు కూడా పెంచలేదని అన్నారు .కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వంద రోజులు ఉన్న ఉపాధి కూలీ పని దినాలను 200 రోజులు చేస్తాం. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400 రూపాయలకు పెంపు చేస్తామని మాట ఇచ్చారు. మంత్రి శ్రీధర్ బాబు ఆశీర్వాదంతోని ఇక్కడ నిరుద్యోగ సమస్యను మంథని నియోజవర్గంలో ఉద్యోగాలు వచ్చేటట్లు పని చేస్తానని మాట ఇచ్చారు. మీ కుటుంబ సభ్యుల్లో చిన్న కొడుకు లాగా ఆశీర్వాదంతో నన్ను గెలిపించాలని ప్రజలని కోరారు. ఈ పార్లమెంటు ఎన్నికలలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మన కోసం 5 న్యాయ గ్యారంటీలు అయినా రైతులందరికీ కనీస మద్దతు ధర, ఉపాది హామీ కూలీలకు రోజుకు రూ. 400 పెంపు, ప్రతి పేద కుటుంబ మహిళకు ఏటా లక్ష రూపాయలు, రూ. 25 లక్షల వరకు క్యాష్ లెస్ వైద్య సాయం అందేలా హెల్త్ స్కీం, నిరుద్యోగులకు 30 లక్షల ఉద్యగాల కల్పన అనే పథకాలను ప్రవేశపెట్టారని వాటిని కూడా కేంద్రంలో మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తప్పకుండా అమలు చేస్తుంది అని అన్నారు. పదేళ్ల కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గాని, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతితో, అధిక ధరలతో నిరుద్యోగంతో ప్రజలను మోసం చేశాయని విమర్శించారు. స్వర్గీయ శ్రీపాద రావు, కాక వెంకటస్వామి చాలా మంచి స్నేహితులన్నారు. మీ అందరి ఆశీర్వాదంతో నన్ను గెలిపించాలని ప్రజలని కోరారు. ఈ కార్యక్రమంలో రత్నాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ ఎన్టియుసి నాయకులు ఎంపీపీ ,ఎంపిటీసీ లు మాజీ సర్పంచులు సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళా కాంగ్రెస్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, మైనార్టీ సెల్, బీసీ సెల్ , ఐ ఎన్ టి యు సి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 4న కొత్తగూడెంకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**స్టేడియం గ్రౌండ్ లో సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి : పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.02 /అక్షరం న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మే.04న కొత్తగూడెం లో జరుగు బహిరంగ సభ కు కొత్తగూడెం రానున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ....ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ సందర్భంగా స్టేడియం గ్రౌండ్లో జరుగు ఏర్పాట్లు ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పొందేం వీరయ్య ,తుళ్లూరు బ్రహ్మయ్య ,పిడమర్తి రవి, ఆళ్ల మురళి ,చీకటి కార్తిక్ తదితరులు ఉన్నారు.

# కేసీఆర్ బస్సు యాత్రను విజయవంతం చేసిన నర్సంపేట నియోజకవర్గ ప్రజలు ధన్యవాదాలు

- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారు.

**వరంగల్ జిల్లా /ఖానాపురం మండలం/ మే 2 అక్షరంన్యూస్:** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖానాపూర్ మండలం బుధరావుపేట గ్రామంలోని ఈదుల చెరువు వద్ద బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి "మాలోత్ కవిత" నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది. బిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.

- గ్యారెంటీ లేని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీ హామీల మీద ప్రజలు పూర్తి విశ్వాసం కోల్పోయారు. - ఎవరు కూడా కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరు అని అన్నారు.
- గతంలో జరిగిన పొరపాటును ఎట్టి పరిస్థితుల్లోనూ మళ్లీ జరగనీయమని స్వచ్ఛందంగా ప్రజలు తెలియజేస్తున్నారన్నారు...
- గతంలో మేము మోసపోయామని, కేసిఆర్ ఉంటేనే బాగుండు అని .. బుధరావుపేట చెరువు ఎప్పుడు ఎండిపోలేదు అని.. గ్యారెంటీ లేని కాంగ్రెస్ పార్టీ వల్ల ఎండిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు.
- మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అయిన ఆడబిడ్డను మంచి మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలు దీమా వ్యక్తం చేశారు.
- కేవలం ఓట్ల కోసమే మోసపూరిత హామీలను ఇచ్చి.. ఈ రోజు అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో కేసీఆర్ ఇచ్చిన సంక్షేమ పథకాలను కూడా కనీసం ప్రజలకు ఇవ్వలేని పరిస్థితుల్లో ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఉండటం సిగ్గుచేటు అని తెలిపారు.
- ఈరోజు రైతు బంధునే ఇవ్వని కాంగ్రెస్ పార్టీ రైతు రుణమాఫీ ఎలా చేస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు..
- ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో కలిసి కాసేపు పని చేసిన అనంతరం కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించడం జరిగింది..
- పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ వచ్చినట్లయితే పార్లమెంటులో మాలోత్ కవిత ప్రశ్నించే గొంతుక అవుతారు...
- కాబట్టి కారు గుర్తుకు ఓటేయండి.. అభివృద్ధికి మళ్లీ అవకాశం ఇవ్వండి..

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిపి, జెడ్పిటిసి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, ఎంపిటిసిలు, తాజా మాజీ సర్పంచ్ లు, క్లస్టర్ భాధ్యులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.







## అక్రమ కబ్జా దారుల నుండి అమ్మ వారి ఆలయం నేటితో విడుదల

**-పరిష్కారం చేసిన ప్రభుత్వ అధికారులకు పచ్చర్ల గ్రామస్తుల అభినందనలు**

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/అయిజ మండలం/మే02/అక్షరం న్యూస్:** మండల పరిధిలో జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం, రాజోలి మండల పరిధిలోని పచ్చర్ల గ్రామంలో గత నాలుగు సంవత్సరాల నుంచి పచ్చర్ల లస్మమ్మ అమ్మవారి ఆలయ స్థలం ఆక్రమనకు గురై అనేక వివాదాలు చోటు చేసుకున్నవి. అయితే గత కొంత కాలంగా ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను గమనించి అక్రమాదారులని స్థలంలో నుంచి తొలగించి కంచె వేయడంతొ గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఎందుకంటే ఎన్నో ఏళ్లుగా వివాద కారణంతొ అమ్మవారికీ మొక్కులు చెల్లించుకోలేక, పూజలకీ నోచుకోక బాధపడిన పచ్చర్ల గ్రామ ప్రజలు, ప్రభుత్వ అధికారుల పరిస్కారంతొ స్థల వివధాన్ని రద్దు చేసి మళ్ళీ అమ్మవారి సేవలకు అవకాశం కల్పించిన ప్రభుత్వ అధికారులు. లోకాయుక్త కోర్టు ,రెవెన్యూ, మరియు మండల పరిషత్, పంచాయితీ సెక్రెటరీ. రాజోలి పోలీస్ సిబ్బంది అందరికి అభినందనలు తెలుపుతూ గ్రామస్థులు, సొసైటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.



## కోటి 51 లక్షలకు పైగా నగదు జప్తు

**కోటి 48 లక్షలకు పైగా విడుదల**

**పెద్దపల్లి ప్రతినిధి, మే -02 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు కోటి 51 లక్షల 38 వేల 82 రూపాయలను జప్తు చేసి, సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ కోటి 48 లక్షల 58 వేల 702 రూపాయలను విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.లిమంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 6 లక్షల 81 వేల 830 రూపాయలు, లిపెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 17 లక్షల 5 వేల 500, లిచెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 8 లక్షల 59వేల 200 రూపాయలు, లిబెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 49 లక్షల 41 వేల 922 , లిమంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 15 లక్షల 76 వేల 330 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు. లిరామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 22 లక్షల 90 వేల 90 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి 20 లక్షల 61 వేల 710 రూపాయలను, లిధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 30 లక్షల 83 వేల 210 రూపాయలు నగదు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి 30 లక్షల 32 వేల 210 రూపాయలను విడుదల చేశామని అన్నారు.సరైన ఆధారాలు సమర్పించని కారణంగా 2 లక్షల 79 వేల 380 రూపాయలు విడుదల చేయలేదని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన తనిఖీలలో జప్తు చేసిన సొమ్ము , అభరణాలపై ప్రతి రోజు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా సహకార అధికారి కార్యాలయంలో గ్రీవెన్స్ కమిటీ ప్రతిరోజు సమావేశం నిర్వహించి, ఆధారాలను పరిశీలించి జప్తు చేసిన నగదు, ఆభరణాలను విడుదల చేయడం జరుగుతుందని, తనిఖీల సమయంలో నగదు, ఆభరణాలు జప్తుకు గురైతే ఆందోళన చెందకుండా వాటికి సంబంధించిన ఆధారాలను జిల్లా గ్రీవెన్స్ కమిటీకి సమర్పిస్తే వెంటనే విడుదల చేయడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఎండ తీవ్రత దృశ్యా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రెడ్ అలర్ట్

**- ప్రజలు వీలైనంత వరకు ఇండ్లకె పరిమితమవ్వాలి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జేవీఎల్ : శిరీష**



**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం మే.02 అక్షరం న్యూస్ :** ప్రజలు వీలైనంత వరకు ఇండ్లకె పరిమితమవ్వాలని ,ఎండ తీవ్రత దృశ్యా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రెడ్ అలర్ట్ జారీ చేయడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జేవీఎల్ శిరీష ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఎం.హెచ్. ఓ శిరీష మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎండ తీవ్రత 46డిగ్రీ సెల్సియస్ కంటే ఎక్కువగా పెరగవచ్చని, వడదెబ్బకు అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉంటుంది ,ఈ క్రమంలో తెలంగాణ ప్రజారోగ్య శాఖ వారు సూచనల ఇవ్వడం జరిగినదని, ప్రజలు ఉదయం 11గం నుంచి సాయంత్రం 4గం వరకు బయటకు రాకుండా ఉండడమే మంచిదని, అత్యవసరమైతేనె బయటకు రావద్దని సూచించారు. బాగా గాలి వెలుతురు మరియు చల్లని ప్రదేశాలలో ఉండాలని,ప్రత్యక్ష సూర్యకాంతి మరియు వేడి గాలులు బారిన పడకుండా తమను తాము రక్షించుకోవాలని , పగటిపూట కిటికీలు కర్టన్లు మూసి ఉంచాలని, చల్లటి గాలి లోపలికి రావడానికి రాత్రి వాటిని తెరవాలని, బయట మీ కార్యకలాపాలు ఉదయం కాని సాయంత్రం కానీ పరిమితం చెయ్యాలి. రోజులో చల్లగా ఉండే సమయం లో బహిరంగ కార్యకలాపాలు చేసుకునేలా చూసుకోవాలని, శిశువులు మరియు చిన్న పిల్లలు., గర్భిణీ స్త్రీలు ,ఆరుబయట పని చేసే వారు, మానసిక వ్యాధి ఉన్న వారు, శారీరకంగా అనారోగ్యం ఉన్నవారు , ముఖ్యంగా గుండె జబ్బులు అధిక రక్త పోటు ఉన్నవారు, జాగ్రత్తలు పాటించాలి,చల్లటి వాతావరణం నుండి వేడి వాతావరణానికి వచ్చే వారు పుష్కలంగా నీరు త్రాగాలని సూచించారు.

## విద్యార్థిని అభినందించిన రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 03 అక్షరం న్యూస్:** రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య ప్రస్తుత ఎంపీటీసీ తీగల స్వప్న ద్వితీయ పుత్రిక తీగల శ్రీ తన్వి ముదిరాజ్ ని నిన్న వెలువడినటువంటి పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి9.7 సాధించి పట్టణ టాపర్ గా నిలిచి నందుకు గురువారం తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అభినందించారు. ఇంకా ఎన్నో ఉన్నతమైన శిఖరాలు అధిరోహించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు ఎల్ల శశిరేఖ రామ్మూర్తి, వనం రామచంద్ర రావు, వివి స్వామి గౌడ్, ఎంపీపీ ఆ రెల్లి దేవక్క కొమురయ్య, ఎరుకల బాబురావు, ఎండి చాంద్ పాషా, ఎంపీటీసీలు కొప్పుల గణపతి, కొట్టే సందీప్, జనగామ బుచ్చి బాబు, చిందం మహేష్ పటేల్, మాజీ సర్పంచులు దేవులూరి రజిత శ్రీనివాస్, గంట వెంకట రమణారెడ్డి, తోట చంద్రయ్య, కాటం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐలో చేరిన కొత్తగూడెం మున్సిపల్ 25వ వార్డు కౌన్సిలర్ సాహెరా బేగం, యూసుఫ్ దంపతులు

**- నారాయణ, కూనంనేని సమక్షంలో 50 కుటుంబాలు సిపిఐలో చేరిక**
**- కమ్యూనిస్టు పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారు డాక్టర్ :కే.నారాయణ**



**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం మే.02 అక్షరం న్యూస్:** కొత్తగూడెం మున్సిపాలిటీ 25వ వార్డు కౌన్సిలర్ సాహెరాబేగం, మాజి కౌన్సిలర్ యూసుఫ్ దంపతులతో పాటు కొత్తగూడెం పట్టణానికి పట్టణానికి చెందిన నేరెళ్ల రమేష్, మాదాసు మాధవ్, పద్మప్రియ, పైడిపల్లి లక్ష్మి, పాల్వంచకు చెందిన ఎస్ కె గౌస్, ఎస్ ఏ రహమాన్, మహమ్మద్ అహ్మద్ జానీ, ఎస్ కె కరీం, మహమ్మద్ యాకూబ్, ఇట్టి వెంకట్ రావు తదితరులు సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ, కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సమక్షంలో గురువారం సీపీఐలో చేరారు. ఖమ్మంలోని ఎస్ ఆర్ గార్డెన్స్లో జరిగిన ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని మండలాలు, పట్టణాల సిపిఐ సమితి సభ్యుల సమావేశం సందర్భంగా వారు సిపిఐలో చేరారు. వీరికి నారాయణ, కూనంనేని పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన స్థానిక ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రజా సంఘాల భాధ్యతలు స్వీకరించి ప్రజా సమస్యల పరిష్కారంకోసం పనిచేయాలని, తద్వారా పార్టీని కొత్తగూడెం నియోజకవర్గంలో విస్తరించాలని సూచించారు. కొత్తగూడెం నియోజకవర్గంతోపాటు, రాష్ట్రంలో సిపిఐకి జనాదరణ పెరుగుతోందని ప్రజలకోసం పనిచేసే పార్టీలను ప్రజలు ఎన్నటికీ ఆదరిస్తారని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, భద్రాద్రి, ఖమ్మం జిల్లా కార్యదర్శులు ఎస్ కె సాబీర్ పాషా, పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, చంద్రగిరి శ్రీనివాసరావు, దుర్గరాసి వెంకన్న, సలిగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత...



**మహబూబాబాద్/కేసముద్రం/మే2/అక్షరం న్యూస్:** కేసముద్రం మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మికుడు ఎండి అజ్జు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు.ఈ సందర్భంగా బాధిత కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని తెలుసుకున్న మారుతి ఐరన్ సిమెంట్ యజమాని బోనగిరి శ్రీధర్ బాధితుడుని గురువారం నాడు పరామర్శించారు. అనంతరం ఎండి అజ్జుకు వైద్య ఖర్చుల నిమిత్తం బోనగిరి శ్రీధర్ 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కాటబోయిన శ్రీశైలం, మురళి,మహేందర్,పాషా,రవి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల అభివృద్ధి పథకాలు ఎక్కడ?

**- గొర్రెల పథక నగదు బదిలీకి తేదీని ప్రకటించాలి**



**పెద్దపల్లి టౌన్ మే 2 అక్షరం న్యూస్:** స్థానిక పెద్దపల్లి సిరి ఫంక్షన్ హాల్ నందు మారం తిరుపతి యాదవ్ యాదవ ఆత్మీయులతో సమావేశాన్ని నిర్వహించారు. మొన్న పత్రికా ప్రకటనలో మేకల మల్లేశం యాదవ్ సందనవేని రాజేందర్ యాదవ్ పేర్లతో విడుదలైన పత్రిక ప్రకటనను ఖండిస్తూ వారికి అఖిల భారత యాదవ మహాసభ సంబంధించిన పదవులు జిల్లా స్థాయివి అనీ, నేను రాష్ట్రస్థాయి పదవి బాధ్యతలను నిర్వహిస్తున్నానని అఖిల భారత యాదవ మహాసభకు మారం తిరుపతి యాదవ్ కు సంబంధం లేదు అన్నట్టుగా ప్రకటన చేశారని వారి అజ్ఞానపు బుద్ధిని క్షమిస్తూ ఖండిస్తున్నానన్నారు. దీనికి కారకులు గౌరవ స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు,గౌరవ మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారి ఒత్తిడి మేరకు అలాంటి చర్యలకు వారు పాల్పడ్డారని గ్రహిస్తున్నానని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఓదెల మల్లికార్జున స్వామి టెంపుల్ చైర్మన్ గా మేకల మల్లేశం యాదవ్ గారు నియమితులయ్యారని గత ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులు ఇంకా పూర్తి కాకుండా ఉన్నాయని వాటికి ఎక్కడ ఇబ్బంది, ఆటంకాలు కలుగుతాయో అనే ఉద్దేశంతో మేకల మల్లేశం యాదవ్ గారు ఒత్తిడికి లోనై సంతకం చేసి ఉంటారని నేను భావిస్తున్నానని అన్నారు స్వార్థ రాజకీయాలతో అధికారం ఎటువైపు ఉంటే అటు ఉండే వ్యక్తుల గురించి నేను పెద్దగా పట్టించుకోనని, నిస్వార్థంతో యాదవులకు సేవ చేస్తున్నానని దానిని పెద్దపల్లి జిల్లాలో ఉన్న యాదవులందరూ గుర్తిస్తున్నారని నా పోరాటాలు, ఉద్యమాలే దానికి సాక్ష్యం అని అన్నారు. %దీ=ూ% ప్రభుత్వ సహాయ సహకారాలతో ఆరు మార్కెట్లను పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేసుకోగలిగినామని అట్టి మార్కెట్లకు అంత అయితే నిధులు కేటాయించాలని. గతంలో కుందనపల్లి మార్కెట్ కు గత ప్రభుత్వం 25 లక్షలు కేటాయించి షెడ్డును, చుట్టూ ఫెన్సింగ్ ను బోరుబావిని ఏర్పాటు చేసి గొర్రెల కాపరులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా అభివృద్ధిలో భాగస్వామ్యం అయిందని ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు గారు యాదవులకు ఎలాంటి అభివృద్ధి ఫలాలు అందిస్తారో తెలియపరచాలని పెద్దపల్లి నియోజక వర్గంలో ఉన్న పెద్దపల్లి మండలంలో రాజీవ్ రహదారిని ఆనుకొని గొర్రెల మేకల మార్కెట్ కు ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించేలాగా కృషి చేయాలే , గాని యాదవ జాతిలో చిచ్చుపెట్టేలాగా ప్రవర్తించొద్దని వారిని హెచ్చరించారు.

మీరు పెద్దపల్లి ఎమ్మెల్యేగా ఉన్నంతవరకు ఓదెల మల్లన్న గుడి చైర్మన్ యాదవ్ కే పదవిని ఇస్తారా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల 50 వేల మంది గొర్రెల పథక లబ్ధిదారులకు రెండు లక్షల రూపాయల నగదు బదిలీని ఎప్పుడు చేస్తారని రుణమాఫీ రాగానే నగదు బదిలీకి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో తేదీని ప్రకటించే విధంగా కనీసం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ప్రయత్నం చేశారా అని ప్రశ్నించారు. ప్రశ్నిస్తే వ్యక్తిగత దాడులకు దిగుతూ కించపరుస్తూ అగౌరవపరిచే చర్యలకు పూనుకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పత్రికా ముఖంగా తెలియజేస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీని దైవంగా భావిస్తూ 45 సంవత్సరాలుగా గోదావరిఖని ప్రాంతానికి చెందిన కాల్వ లింగస్వామి యాదవ్ గారు నీతిగా నిజాయితీగా కాంగ్రెస్ పార్టీలో ఇలాంటి వారు ఎందరో యాదవులు ఉన్నారని అలాంటి వారిని గుర్తించి కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఏమైనా ఇచ్చారా,ఇస్తారా. లేక అవినీతిపరులకు అండగా ఉంటూ వ్యక్తిగత దాడులకు దిగుతారా నేను అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక నా మీదకు వ్యక్తిగత అవమాన అగౌరవ దాడులకు దిగుతారా పెద్దపల్లి జిల్లాలో ఉన్న యాదవులు చూస్తున్నారని ఆలోచించి తగిన సమయంలో తగిన బుద్ధి చెప్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్ లక్ష్మణ్ యాదవ్ గారికి రెండు సార్లు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి గుంజుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీది కాదా మొన్న కేటాయించిన చైర్మన్లలో కనీసం లక్ష్మణ్ గారికి కేటాయించి ఉంటే సంతోషించే వాళ్ళం, అఖిల భారత యాదవ మహాసభ ఎప్పుడు ఏ పార్టీకి మద్దతు ఇవ్వదని మొన్న ప్రకటించిన మద్దతు ఇద్దరి ముగ్గురికి సంబంధించిందని అఖిల భారత యాదవ మహాసభకు ఆ మద్దతుకు ఎలాంటి సంబంధం లేదు అనీ, రామగుండం నియోజకవర్గంలో గత ప్రభుత్వ సహాయ సహకారాలతో కుందనపల్లి గ్రామంలో గొర్రెల మార్కెట్ ను ఏర్పాటు చేసుకున్నామని ఆ మార్కెట్ను గుంజుకుంటామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ గారు అంటున్నారు మరి ఎలా గుంజుకుంటారో అభివృద్ధి చేయడానికి చేతకాక గొర్రెల కాపర్లు యాదవులు కురుమలు కష్టపడి సాధించుకున్న మార్కెట్ను గుంజుకుంటారా దానికి పూర్తి వివరణ రామగుండం ఎమ్మెల్యే ఇవ్వాలని లేని పక్షంలో రానున్న రోజుల్లో ఉద్యమ రూపం దాలుస్తదని అన్నారు. మారం తిరుపతి యాదవ్ వ్యక్తిగతంగా టిఆర్ఎస్ పార్టీకి పూర్తి మద్దతు ఇస్తున్నానని ఒక యాదవుడిగా నీతి, నిజాయితీ తప్పకూడదని మనకు మేలు చేసిన పార్టీకి మనం తోడుగా ఉండాలని ఉద్దేశంతో నాకు నేనుగా నా ఆత్మీయులతో కలిసి ఈరోజు బిఆర్ఎస్ పార్టీకి పూర్తి మద్దతును ప్రకటిస్తున్నానని తెలిపారు.

గౌరవ మంత్రివర్యులు ఎమ్మెల్యేలు యాదవులలో చిచ్చుపెట్టే చర్యలకు పాల్పడితే భవిష్యత్తులో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్, కాల్వ శ్రీరాంపూర్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజ కొమురయ్య, ధర్మారం మాజీ ఉపసర్పంచ్ ఆవుల లత, సలేంద్ర రాములు యాదవ్, గొడుగు మల్లేష్ యాదవ్, ఓదెల మండలం గొర్ల కాపర అధ్యక్షుడు బండ నిఖిల్ యాదవ్, దాడి చంద్రమౌళి యాదవ్, బత్తిని లక్ష్మణ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రావుపల్లి యాదవ సంఘం అధ్యక్షుడు మంద స్వామి యాదవ్, జూలపల్లి యాదవ సంఘం అధ్యక్షుడు కొమ్మ ఐలయ్య, మల్లెతుల నరసయ్య మల్లెపూల మల్లేశం పోల గాని సతీష్, పెద్ద కాల్వల గ్రామ శాఖ అధ్యక్షుడు బాపు యాదవ్ పొలం మల్లయ్య వేల్పుల కుమార్, సదయ్య శంకరయ్య, కాలువ కొమురయ్య కత్తర్ల స్వామి వేంసాని కొమురయ్య యాదవ్ మారం ఐలయ్య యాదవ్ మల్లెత్తుల రమేష్ యాదవ్ , మారం వెంకట రమణ యాదవ్ మల్లెతుల రమేష్ యాదవ్ , మారం వెంకటేశం యాదవ్ యాదవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### అయిజ పెదవాగు బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోతే

# సామూహిక ఆమరణ నిరాహార దీక్షలకైనా సిద్ధం

**-అయిజ అఖిలపక్ష కమిటీ హెచ్చరిక.**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/మే02/అక్షరం న్యూస్:** మండల పరిధిలో గురువారం అయిజ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఉన్న సమీకృత కూరగాయల మార్కెట్ ఆవరణలో అయిజ పెదవాగుపై బ్రిడ్జిని వెంటనే ప్రారంభించాలని కోరుతూ అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘ నాయకులు, దళిత సంఘాలు, కుల సంఘాలు, రైతు సంఘాలు ఏకతాటిపై వచ్చి ఐజ పెదవాగుపై బ్రిడ్జి నిర్మించకపోతే తీవ్ర పోరాటానికి సిద్ధమని ప్రకటించారు. గతంలో ఐజలో జరిగిన అనేక అభివృద్ధి కార్యక్రమాలలో అందరం కలిసికట్టుగా పోరాడమని అనేక విజయాలు సాధించామని ఇప్పుడు కూడా బ్రిడ్జి నిర్మించే పోరాటంలో పనిచేయుటకు సిద్ధమని తీర్మానించారు. ఈ సమావేశానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై ఒకే మాట ఒకే బాటగా ఈ సమస్యపై ముక్తకంఠంతో ఖండించడం జరిగింది. ప్రజాప్రతినిధులు ఎవరైనా ఐజ ప్రజల బాధలు దృష్టిలో ఉంచుకొని పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. తాత్కాలిక పరిష్కారం చూప కుండా, బ్రిడ్జి పూర్తి నిర్మాణం బీటీ రోడ్డుతో సహా వేసి వెంటనే ప్రజలకు అందుబాటులోకి తేవాలని వక్తలు అధికారులకు సూచించారు. అన్ని పార్టీల నాయకులు దయచేసి బేషాజాలు వదిలి ప్రజల కోసము, బ్రిడ్జి సమస్య పరిష్కారం కొరకు ఎలాంటి పోరాటాల కైనా సిద్ధమని అఖిలపక్ష కమిటీ సమావేశంలో కమిటి పిలుపునిచ్చి%శీ%ది .ఈ సమస్య పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ఆమరణ నిరాహార దీక్షకు చేయడానికి కూడా వెనుకాడమని ఈ సందర్భంగా వక్తలు తీర్మానించారు. మొదటి దశలో సమస్య తీవ్రతను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడానికి వచ్చే సోమవారం రోజు కలెక్టర్ గారికి కమిటీ వినతి పత్రం ఇవ్వాలని కమిటి సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈనెల 20వ తేది వరకు ప్రభుత్వమునకు సమయం ఇచ్చి ఆ తర్వాత ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని అఖిలపక్ష కమిటీ సభ్యులుతెలియజేశారు. కనుక ఐజ మండల ప్రజలు బ్రిడ్జి ప్రారంభం అయ్యే వరకు పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# లయన్స్ క్లబ్ రఘునాథపల్లి స్టేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక







**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మే 2 :** లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ అధ్యక్షుడు పండి శంకర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ మర్కాల యాదిరెడ్డి పర్యవేక్షణలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రానున్న జూలై నుంచి ప్రారంభం కానున్న నూతన లయన్ సంవత్సరానికి ఈ కార్యవర్గం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు అని 320ఎఫ్ జిల్లా గవర్నర్ కె.వెంకట్ రెడ్డి సూచనమేరకు ఈ ఎన్నిక జరిగినట్లు శంకర్ రెడ్డి తెలిపారు. క్లబ్ నూతన అధ్యక్షుడిగా లయన్ కందుల అనిల్ కుమార్ , కార్యదర్శిగా కరిమికొండ ప్రదీప్ కుమార్, కోశాధికారి గా కోళ్ళ రాజు గౌడ్ మొదటి ఉపాధ్యక్షులు గా తాటి రవి కుమార్, రెండో ఉపాధ్యక్షులు గా మినుముల శ్రీనివాస్ రెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

రానున్న సంవత్సరం 320 ఎఫ్ జిల్లా పరిధిలో రఘునాథపల్లి క్లబ్ నుండి జిల్లా స్థాయిలో రీజియన్ చైర్మన్ గా మర్కాల యాదిరెడ్డి జోన్ చైర్మన్ గా కూరెళ్ళ ఉపేందర్ గుప్త ఏక కాలంలో ప్రాతినిధ్యం లభించటం గర్వకారణం అని క్లబ్ అడ్మిన్ పూర్వ జోన్ చైర్మన్ లయన్ గంద్ర శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సీనియర్ సభ్యులు శ్యాంశెట్టి శంకరయ్య, ఇతర సభ్యులు లక్ష్మణ్, రవికుమార్, రహీం,కడారి శ్రీనివాస్, మునిరాజ్, కరుణాకర్ త్రిసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా సంతాన సాఫల్య కేంద్రాలను నిర్వహిస్తే కఠిన చర్యలు

**- కొత్తగూడెం పట్టణంలోని పలు స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసిన డిఎం.హెచ్.ఓ డా.జేవీఎల్. శిరీష**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.02/ అక్షరం న్యూస్:** అనుమతి లేకుండా సంతాన సాఫల్య కేంద్రాలను నిర్వహిస్తే కఠిన చర్యలుతప్పవని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జేవీఎల్ శిరీష హెచ్చరించారు. గురువారం డిఎం.హెచ్. ఓ డా.శిరీష కొత్తగూడెం పట్టణంలోని పలు స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎం.హెచ్.ఓ స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఐయుఐ, ఐవీఎఫ్ లెవెల్ వన్ ,లెవల్ టు , జెనెటిక్ కౌన్సిలింగ్ సెంటర్లను నడిపిన ఎవరైనా అతిక్రమించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా పిసి.పి.ఎండిటి యాక్ట్ 1994 ప్రకారం , గర్భస్థలింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఓ మలేరియా డాక్టర్. స్పందన , డిప్యూటీ డెమో ఎండి. ఫయాజ్ మొహిద్దిన్, హెల్త్ ఎడ్యుకేటర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.